UNIVERSAL
LIBRARY
OU_206271
UNIVERSAL
LIBRARY

**OSMANIA UNIVERSITY LIBRARY**

Call No. T294.5 R16K Accession No. T5073

Author [illegible]

Title [illegible], 1952

This book should be returned on or before the date last marked below.

శ్రీ ర స్తు.

# న మ స్సు లు

ఎలమిం బువ్వుల దూపుజోదు దురమం దెద్దాని మాధుర్యమున్
దొలిఁ దాఁ గ్రోలి పయోధిపుత్రి దనకుం దోఁబుట్టువైనన్ సుధన్
దలఁపుం జెందదొ యెప్డు, నట్టి కమలా నాథోష్ఠ బింబమ్ము నేఁ
దలఁతున్ ధాతృతురంగ మాధ్వరవపోద్య న్మాధురీధుర్యమున్.

ఏ మహాంపు టురమ్మె యెల్ల వేళల నబ్ధి
గనినట్టి కన్నెకు నునికిపట్టు
ఏ మహాత్మునకును నేవేళఁ బార్శ్వమం
దది మొలనూలైన యతివ తనరు
ఏ మహాత్మున కంఘ్రి నెల్ల వేళల యుందుఁ
దత్ప్రేయసీమణి తవిలి యుండు
ఏ మహాత్ముఁ డుదార నెల్ల వేళల యందు
స్వాయముగా నద్దానఁ బవ్వళించు

ఎల్ల భద్రమ్ములకుఁ బుట్టినిల్లు, నీల
జలధర శ్యామలంబు, శేష నగ శిఖర
రత్నరాజమ్ము నయిన చిరత్న తేజ
మఘ విదూరమ్ము నా డెందమందుఁ దనరు.

# తొలిపలుకు

నలుమోములు గల వేల్పు మొ
దలుగా, నా యొజ్జ దనుక దనరు గురుపరం
పరఁ దవిలి, భక్తిఁ గొలిచెద.
విలస న్మహిమాంబురాశి వేత్తృత్వ నిధిన్.

అ య్యలంకార శాస్త్రాధ్వ మందెంతయు
వ్యాయామ మొప్పాదుఁ జేయుటయును
అతినిపుణత్వమ్ము నతికెక్క శబ్ద శా
స్త్రాపణ వ్యాపార మందుటయును.
తర్క కర్కశ వన స్థలి రాకపోకలఁ
జేసి కేవలము నాయాసపడుట,
తంత్రాంగణమున నర్తన మొనరించుట,
తొలిపల్కు మలకెక్కి యలయుటయును,
ఆంధ్రమ్మునందు స్వయమ్ముగాఁ గష్టించి
పాండితి నార్జింపఁ బాటుపడుట
దెప్పరపుఁ గారణములుగా డప్పివడిన
దగుట నీవాణి మిగుల భాగ్యమ్మకతన
కరిగిరీశ్వర చరిత గంగా ఝరమ్ము
నందు మునుకలువెట్టి యానంద మొందు.

వెలియయినన్ గుణాలకిది, వెన్నుని పూత కథామృతమ్ముతో
వెలయుటఁ జేకొనం బడును, విష్ణు గుణగ్రహణార్థికోటిచేఁ
జెలువుగ వేల్పులం దనుపఁజేయు మఖమ్మున నావుపాలకై
కలశము గైకొనం బడెడుఁగాదె, గుణమ్ము లవమ్ము లేకయున్

చెలువౌ పల్కులనేతయా వరదుపై జేయం గృతిం, జొక్కపుం
బలుకుల్ తోఁపక చింతనొందునొకో! తత్పాదైక భక్తుండెదన్
జలధీంద్ర ప్రమదా విహార సరసీ సాన్నిధ్య మందున్న పు
వ్వులతోఁటం దడిపెట్ట సేచకుఁడు నొవ్వుం జెందునే నీటికై.
వేదవ్యాసుఁడు విస్తృతమ్ముగను నీ వేతండ శైలేంద్రము స
ద్గాథల్ దా రచియించినన్, మరల నేఁ గల్పింప లజ్జింపనా
శ్రీదేవోత్సవమందు భాస్కరుఁడు భాసిల్లంగఁ దత్సేవకుల్
కాదంచుం గరదీపికల్ గొన నెదన్ లజ్జింతురే! నిచ్చలున్.
ధీరోత్తంసుల చిత్తముల్ తనిపి, కీర్తింగూర్చు నీ కబ్బ, మే
యూరుం బేరును లేని యయ్యలను దన్పొందింపదే న్లోపమే!
దూఱుం జెందునె! యెల్లదృష్టి బలమున్ దోరమ్ముగాఁగూర్చు నా
సారాంశు ప్రకరంబు మూషికదృశా సౌఖ్యంబుఁ జేకూర్పమిన్.

* * *

శ్రీ వశిష్ఠా స్రవంతికా పావనమ్ము,
నదియు ప్రాచీన విశ్వ విద్యాలయమ్ము,
సత్య దాన దయా భాగ్య శాంతి నిష్ఠ
లాటపట్టగు 'కారవల్ల్యా'ఖ్యపురిని.

ధారుణ్యాభరణాయమాన ఘన విద్యా సార కూలంకష
స్ఫారోదార బుధత్వ వేద విహితాచారైక సక్తాత్మ భ
వ్యారంభైక నిధానపూతగుణ ధన్యాగ్రేసర స్ఫీతమై
'భారద్వాజస' గోత్రమొప్పసఁగు. శుంభద్దీప్తి వర్ధిష్ణుల్.

ఆగోత్రమ్మున నుల్లసిల్లును దృతీయామ్నాయ నిష్ణాత స
ద్వాగుల్లాస విశేష భూషిత మహా'ద్రాహ్యాయ'నోపజ్ఞ సూ
త్రాగూ ప్రాప్తసమస్త విధ్యనుగత ప్రాంచత్పవిత్రత్వ భా
క్సౌగుణ్యమ్ము 'ద్వివేది' వంశమలరున్ శాఖోపశాఖోన్నతిన్.

అతినిష్ఠా విహితామృతిస్తుత 'వసిష్ఠా'ఖ్యాపగా ప్రత్యూషో
ద్యుతి నిత్యాభిషవ వ్రతోత్తమ సముద్భూతాతిపూతత్వశా
శ్వత వేదోక్తి నిరుక్త నిస్తుల సదాచార స్ఫురద్దీప్తి, య
చ్యుతరామాహ్వయశాస్త్రియందుఁ బొడమెన్, శోభిల్ల,
సర్వోన్నతిన్.

అధికనిష్ఠాగరిష్ఠాగమోక్తాచార
కృద్దీప్తి కలితుండు కృష్ణమూర్తి
అనుదినోపనిషత్పఠన పవిత్రిత మాన
సుండు సుబ్బారాయ సుగుణజలధి.
విద్యలెల్లను నేర్చి వినయ భూషితుఁ డౌచుఁ
బొలుచు నారాయణమూర్తి శాస్త్రి.
అనెడు ముప్వురు పుత్రు లచ్యుత రామశా
స్త్రికి జనించి రనల త్రితయ మట్లు.

ముప్వురును వంశకరులైరి. పుత్రపౌత్ర
భూరి సంపద లెసలార, వారిలోన
ననఘుఁడల్ల సుబ్బారాయుఁ డధికపుణ్యు
డైన శ్రోత్రియతోడవు 'లచ్చాంబ' యందు,

ఎవ్వాని పినతండ్రి యెల్లవిద్యల నసం
ఖ్యుల శిష్యులను బండితుల నొనర్చె
ఎవ్వాని మాతులుం డెనలేని వైదుష్య
మెల్లశిష్యులకు సంధిల్లఁజేసె
ఎవ్వాని తుదిగురుం డెన వేల్పుటొజ్జకుఁ
జర్ల నారాయణశాస్త్రి బుధుఁడు
పినతండ్రి మాతులుండును వాని సహపాఠి
పటుశేముషియును నెవ్వానిగురులు
ఎవ్వాని యనుజుండు నెల్లవిద్యలయందుఁ
బట్టభద్రుండునై ప్రథితికెక్కె

పల్వురను దనయంతటి వారిఁ జేసి,
నట్టి వేంకటశాస్త్ర్యాఖ్య నలరువాఁడు.
అట్టివానిని బుత్రపౌత్రాభివృద్ధి,
నలరువానిని రామశాస్త్ర్యాఖ్యుఁ గనిరొ,

అతఁడు, వేంకటాధ్వరి 'శ్లేష యమకచక్ర
వర్తి' బిరుదాభిధానుండు పటిమఁగూర్చి
నట్టి 'వరదాభ్యుదయ' సమాఖ్యాత చంపు
వలరఁ దెనుఁగించె గద్యమయంబు గాఁగ.

# విషయసూచిక

## 1 వ ఉల్లాసము


| | | |
|---|---|---|
| 1 | చతుర్ముఖుని వర్ణనము. | 2 |
| 2 | బ్రహ్మను నారదుడు స్థిరమనస్కత కుపాయము ప్రార్థించుట. | 4 |
| 3 | నారదుఁడు భృగువుతో బ్రహ్మకు మురారి సాక్షాత్కారగాధ చెప్పుట | 5 |
| 4 | అనంత సరోవర వర్ణనము. | 7 |
| 5 | కరిగిరి వర్ణనము. | 14 |
| 6 | కాంచీనగర నిర్మాణ వర్ణనములు. | 18 |
| 7 | బ్రహ్మ హయమేధమునకు గడఁగుట. | 23 |
| 8 | సరస్వతిని దెచ్చుటకు వశిష్ఠుఁడేఁగి యామెను ప్రార్థించుట. | 24 |
| 9 | సరస్వతి తనచిత్రగాధ చెప్పి తానటకు రాదగనని నిరాకరించుట | 34 |


## 2 వ ఉల్లాసము


| | | |
|---|---|---|
| 1 | యాగసన్నాహము. | 41 |
| 2 | యాగముపై రాక్షసులకు కినుకజనించుట. | 42 |
| 3 | యాగ విఘ్నమునకై రాక్షసుల పన్నాగము, | 44 |
| 4 | రాక్షసులు మాయావిప్రులై సరస్వతిని స్తుతించి యాగముపై కినుకకల్గించుట. | 45 |
| 5 | సరస్వతి వేగవతీనదియై యాగము ముంచెత్తఁబోవుట. | 47 |
| 6 | బ్రహ్మ విష్ణుని స్తుతించుట. | 54 |
| 7 | విష్ణువు సేతువై యాగము రక్షించుట. | 59 |


## 3 వ ఉల్లాసము


| | | |
|---|---|---|
| 1 | వాణిని యజ్ఞమున కాహ్వానించుట. | 65 |
| 2 | వాణితోఁగూడి బ్రహ్మ యాగముచేయుట. | 67 |
| 3 | హవిర్భోక్తల కాగ్రహమువచ్చుట. బ్రహ్మ సమాధానముచెప్పుట | 70 |

4 యాగ నిర్వహణము. 72
5 అగ్నికుండమునుండి విమానముతో వెన్నుడు సాక్షుత్కరించుట. 73
6 వెన్నుని సన్నుతి. 77

## 4 వ ఉల్లాసము

1 విష్ణువు బ్రహ్మకు వరమిడుట. 98
2 కాంచియందు లక్ష్మినారాయణులు విహరించుట. 102
3 బృహస్పతి శాప కారణాదికములు భృగువునకు నారదుడు చెప్పుట 108
4 ఒక సరమ వృత్తాంతము. 114
5 దరిద్రు జన్మనందిన బృహస్పతి పశ్చాత్తప్తుడగుట. 117
6 బృహస్పతి కరిగిరిపై తపస్సుచేయుట. 118
7 మహాశాంతు డను కరివల్లభుని గాథ. 120
8 మహాశాంతుని తపస్సు. 122
9 అప్సరసలు వచ్చుట. వారి విలాసములు. 123
10 మృకండుడు, ఆమహాశాంతుడను కరీంద్రునకు కరిగిరి ప్రశస్తి తెల్పుట. 134
11 కరిగిరిపై మహాశాంతుని తపస్సు. 135
12 పూజాపద్మములకు సరస్సులో దిగిన యాదంతిని మొసలి పట్టుకొనుట. 137
13 కరీంద్రుడు విష్ణుని స్తుతించుట. 137
14 కరీంద్రునకు ముక్తినిడుట. 140

## 5 వ ఉల్లాసము

1 బృహస్పతి శాపముక్తి వృత్తాంతము నారదుడు భృగునకు తెల్పుట 142
2 బృహస్పతి వెన్నుని నుతించి కరిగిరిపతిని సేవించుట. 144
3 కుశధ్వజుడను రాజు సంతానమునకై కరిగిరిపై తపస్సుచేసి విశ్వజిత్తును బడయుట. 147
4 కరిగిరి వరదరాజస్వామిని శేషుడు కలియుగమున నర్చించుట. 149

శ్రీ ర స్తు.

శుభమస్తు. అవిఘ్నమస్తు.

# కాశీపతి.

పూర్వకాల మందొకానొకప్పుడు సమస్త పుణ్య స్థలమ్ములయొక్కయు సర్వభవ్యతీర్థమ్ములయొక్కయు [1]జిజ్ఞాసచే నాక్రాంతచిత్తుండై యున్న భృగుమహర్షి త్రిలోక వృత్తాంత వేత్తయు, దివ్యమౌని ప్రవరుండునగు నారద యోగీంద్రుని సత్యవ్రతమహాక్షేత్ర మహిమయు, కరిగిరి యందాది విష్ణువావిర్భవించిన విధమ్మును; ముక్తి నిచ్చునవియై, మిగుల ప్రసిద్ధి వడసిన పట్టణమ్ములలోని కాంచీనగరియొక్క నిరుపమాన మహిమయు; విశదపఱుపుమని యతికుతూహలముతో నడుగఁగా, సుగుణాంబురాశియు భువనైక బంధువునగు నారద మహామునీంద్రుఁ డిట్టు చెప్పఁదొడంగె.

" ఓయీ ! తొల్లి నే నొకానొకప్పుడు మహావిభవమునకు, గారణమగు చక్రిధర సాక్షాత్కారమున కభిలషించితి. దానఁ దదనుగుణమగు మానసిక శుద్ధి నంద సంకల్పించి కొంటిని. దానం జేసి పద్మబంధు కాంతి బృందామంద



(1) జిజ్ఞాస = తెలుసుకొన వలయుననునట్టి నిచ్ఛ,

[2]మందాక్ష సంధాయకంబు బద్మరాగ కిరణవితతితో విరాజిల్లు సరస్వతీనదింగూడి యింద్రనీలశకలవిగళదవికల కిరణయామున తరంగ సంగమ రమ్య గంగమగు మేరుశృంగము నధివసించి ధ్యానానుష్ఠాన విశేషముల నెఱుంగం గోరి సమాగతులగు యాజ్ఞ్యవల్క్య [3]ప్రష్ఠులతోడను, నిర్మల ధర్మహర్షులగు మహర్షులతోడను, పరివృతుండయి దప్పికవడిన బాటసారి యుంబోలె [4]సరస్స్వత్యాసక్తచిత్తుండును, అన్నులమిన్న కన్నుగవ వలె శ్రుత్యంతాకలన నిపుణుండును, రామాయణ మహాకావ్యమ్ము కైవడి [6]బహుళ సర్గ సమార్జితవిఖ్యాతియు పావన వనంబులమాడ్కి నశ్రాంత [7]శాఖా మృగాక్రాంత

(2) మందాక్ష=సిగ్గు, (3) ప్రష్ఠుఁడు=అగ్రేసరుఁడు, (4) సరః=సరస్సులయందు, సు=యోగ్యముగా, అత్యాసక్త=మిక్కిలిఆసక్తినొందిన అని బాటసారి పరము, సరస్వతీదేవియందు అని చతుర్ముఖుని పరము. (5) శ్రుత్యంత=కర్ణాంతములను, ఆకలన=వ్యాపించుటయందు అని, కనుల పరము. శ్రుతి=వేదములయొక్క, అంత=పారమును, ఆకలన=పొందుటయందు-అని చతుర్ముఖ పరము, (6) బహుళ=అనేకార్థములుగల, సర్గ = గ్రంథభాగములు-అని-రామా॥ సర్గ=-సృష్టి-చతు (7)శాఖామృగ=.వానరములచేత, ఆక్రాంతమ్ములు=వ్యాపింపఁబడినవి.అని-వనపరము, శాఖా=శాఖలను, వేదభాగవిశేషములను, ఆమ్_పొఁదిన (అమ, గతౌ) ఋక్=ఋగ్వేదముచేత, ఆక్రాంతమ్ములు, అని-వదనపరము.

మ్మలును, నర్తకుల కై వడి [8]మంజుల యజుషములకు, పుణ్యగీతుల కాస్పదమ్ములును, స్వర్వన ప్రదేశముల చాడ్పున [9]సామరక్షణ స్థానంబులును, మానధనులరీతి [10]బహుమంత్రాశ్రితంబులును, యజ్ఞవాటంబుల చందంబున [11]బ్రాహ్మణాలంకృతంబులును, వివిక్తరాజ సదస్సులుం బోలె [12]నంతర్వాణ్యా కలితంబులును, నశేషవిద్యాసదనంబులు నగు వదనంబులచే నుపదేశింపం

---

(8) మంజు=మనోహరమగు, లయ-తాళగతిని, జుషములకు=పొందినవియగు, పుణ్యగీతులకు=పరిశుద్ధగానములకు, అని, నర్తకపరము, పుణ్యగీతులకు పవిత్రోచ్చారణముగలవియగు, మంజుల-మనోహరములగు; యజుషములకు-యజుర్వేదములకు, అని-వదనపక్షము. (9) అమర-దేవతలయొక్క, క్షణ=ఉత్సవమునకు, స్థాన=ఉనికిపట్టులగువానితో, స=కూడి యుండునవికనుక, సామరక్షణస్థానమ్ములు-అని, స్వర్వన ప్రదేశపక్షము, సామ-సామ వేదములయొక్క, రక్షణ=రక్షించుటకు, స్థానములు=ఆస్పదములైనవి-అని, వదనపక్షము. (10) బహుమంత్ర=బహూకరించువానిని, పూజించువానిని, ఆశ్రిత-పొందువారు, అని, మానధన పక్షము, బహు=అనేకములగు, మంత్ర-మంత్రములను. అని వదనపక్షము. (11) బ్రాహ్మణ-విప్రులచేత, అని, యజ్ఞవాటపరము, బ్రాహ్మణ=వేదభాగములచేత, అనివదనపక్షము.(12) అంతర్వాణి=విద్వాంసులచేత, అని, రాజసదఃపక్షము, అంతః=మధ్యభాగములందు, వాణీ=సరస్వతిచేత, అని-వదనపక్షము.

బడు నిస్సమాధిక సమాధివిరాజితుఁడును [13]నభిజాతుండయ్యు నాభిజాతుండును [14]నాకుం జనకుండయ్యు బితామహుండునగు జతుర్ముఖుని సందర్శించి భక్త్యుత్కర్షంబుతో నమస్కరించి వినయమ్ము వెల్లివిరియ నిట్లు విన్నవించితిని.

"ఓ తండ్రీ! నా మానసిక వృత్తి [15]పురుషోత్తమాంతిక సమానీతంబయ్యు నిత్తరి మిక్కిలి తమఃక్రాంతమ్మయి కామ చాపల్యమునొంది స్వైరిణివోలె నితరత్ర ధావించుచున్నది. కావున నా చపల మానస గజమ్ము గదాధర పదారవిందమ్మను నాలానమ్ము నాలంబించి యచాంచల్యమ్ము నొందుటకై

(13) అభిజాతుఁడైనను, నాభిజాతుఁడు = అభిజాతుఁడు కానివాఁడు-అని విరోధము, అభిజాతుఁడును=సత్కులప్రసూతుఁడును, నాభిజాతుఁడు = విష్ణునాభీపద్మజాతుఁడును-అని పరిహారము. (14) జనకుండయ్యును=తండ్రియైనను, పితామహుఁడు=తాత. అని-విరో. తండ్రియును, పితృదేవతలకును, బిత కావున, పితామహుఁడను పేరుగలవాఁడును అని-పరి- (15) పురుషోత్తమ=పురుషశ్రేష్ఠుఁడు-అని, స్వైరిణీపక్షము, పురుషోత్తమ=విష్ణువు-అని, మానసికవృత్తిపక్షము, తమః=అంధకారము, చీఁకటి, కామ=మన్మధునిచేత, జాత=పుట్టిన, చాపలం=చపలత్వము, ఇచ్ఛావిశేషము-అని, స్వైరిణీపక్షము, తమః-అజ్ఞానము, కామ=విషయములయందు, జాత=పుట్టిన, చాపల-స్పృహగలది, లేక విషయములయొక్క జాత=సమూహమందు స్పృహగలది అని-మతిపక్షము.

యుపాయమ్ముఁ బ్రసాదింపుము” అని ప్రార్థించితిని.

పదంపడి విశ్వస్రష్ట యగు నాతండ్రి “ఓయీ! నేనును తొల్లి పుండరీకాక్షాభివ్యక్తి క్షేత్రంబునందు స్వాశ్రమోచిత కర్మానుష్ఠానంబుచే మృదిత కషాయ విశేష విరాజితయగు మనీషచే పుండరీకాక్షసాక్షాత్కారం బొందితిని. కావునపుణ్య క్షేత్ర విశేషములయందు నిర్మలకర్మానుష్ఠానరూపంబగు పద్మాక్ష సమారాధనమ్ముకన్న నితరమ్ములగు వానివలన నంతఃకరణశుద్ధి” పొడమనేరదు. అనిపల్కి యానలువస్వయమ్ముగ సత్యవ్రతక్షేత్రమునొంది యశ్వమేధమ్ముచే మాధవు నారాధించి పుండరీకాక్ష సాక్షాత్కారము నెట్లుపొందెనో తెల్పెదనని యదియెల్ల వక్కాణించె.

అట్లు లోకస్రష్టచే వర్ణితమై నాచే నాకర్ణితమైన యాకథ తపోనిధివగు నీకుఁ జెప్పెదవినుము.

మున్ను చతురాననుఁడు మురారి సాక్షాత్కారమ్ముం గోరి మహాతపం బొనరించుచుండె. అయినను నా చతుర్ముఖుని డెందము నా మురారిం దగులక ముధా సుఖంబులయందే తగులువడసాగె. అదియెఱింగి యాచతుర్ముఖుండు నిరర్థక మనోరథుండయి కుందువడుచుండ నాతని కుందెల్ల బాపుచు నాకాశంబుననుండి యొకానొక యశరీరిణియగు వాణి యిట్లు పొడతెంచె “ఓయీ! ఆహరి దర్శనమ్మగువఱకు నీవశ్వమేధ సహస్రంబాహరింపుము. అట్లొనరింపకున్నచో భవతాపమ్ము

లెల్లనడంగించు చేతశ్శుద్ధి యెప్పటికిఁ బొడమనేరదు. అట్లు కాక హరిసాక్షాత్కార త్వరాతిశయమ్మునం దవిలియున్న నీ వశ్వమేధ సహస్ర విధాన కాలవిలంబము సహింపనేరవేని శీఘ్రోపాయంబు నొక్కటికలదు. తెల్పెద వినుము. "తుండీరమ్మను మండలమ్ము సర్వస్పృహణీయంబు కొండు పుడమిం గలదు. అందు సత్యవ్రతమ్మను క్షేత్రరాజమ్ము విరాజిల్లు. ఆ క్షేత్రరాజమ్మున కరిగి యశ్వమేధ మ్మొకండొనరింపుము. అయ్యది సహస్ర ముఖ ఫలప్రదం బగు."

అను నయ్యశరీరవాక్కువిని పరమానందతుందిల మానసుండగు పంకజాతభవుండు నమ్మేరుశృంగమ్ముం గదలి యా సత్యవ్రత క్షేత్ర మధిగమించి తత్రత్యమగు నత్యంతాశ్చర్య తపశ్చర్యాసక్త మునిమండలమ్మును కుండలి పరివృఢమండిత ప్రతీరంబగు ననంత సరోవరమ్ము నాలోకించుచు గుతూహల పరాయణుండై సూరెలంజూపట్టుచున్న పరమర్షులతో నిట్లుపల్కె.

"ఈ సరోవరమ్ము నాలోకింపుఁడు. ప్రకాశమాన [16]పద్మరాగదీప్తమును [17]రసాశ్రయత్వమ్మును మహితమ్మును

---

(16) పద్మరాగ పడగలయందలి మణులచేత, అని-ఆదిశేష పక్షము, పద్మ కమలములయొక్క రాగ=ఎఱ్ఱని కాంతిచేత-అని సరఃపక్షము, (17) రసా=భూమికి, ఆశ్రయత్వమ్మున=ఆధారమగుటచేతఅని శేషపక్షము, రస=ఉదకములకు, అని, సరఃపక్షము,

[18]సుఖసుప్తజనార్దనమ్మును [19]నచ్ఛరూపమ్మును, నై యా సరో
వరంబు [20]'సముచి తానంత సమాఖ్యచే నొప్పారుచుండె''
నన విని పరమబుధు లిట్లు ప్రత్యుత్తరమిచ్చిరి. [21]ఘనశోభ
నాభిజాత నీరజాభ్యుదయయు, సమాకలితహంసయు, సర్వతో
ముఖాఢ్యయు నై యీసరసి నీతనువు ననుకరించుచుండె.
మఱియు నీఫణీంద్రసరసి తన వక్కాణనముచే [22]నభిజాత

(18) సుఖసుప్త సుఖముగా శయనించియున్న జనార్దనము=
విష్ణువుకలది, అని-శేషపక్షము, జనార్దనము=జనులనుబీడించు
గ్రాహాది జలజంతువులుగలది, అని, సరఃపక్షము-(19)అచ్ఛ
రూపమ్ము=నిర్మలశుభ్రరూపము గలది- ఉభయత్రతుల్యము-
(20) (ఇట్లు ఉదిశేష గుణములు కలిగియుండుటచేత)
సముచిత=తగిన, అన్వర్థకమగు, అనంత, అనుపేరుచేత,
అనంతుఁడనగా, శేషుఁడు, అనంతునిగుణములు కలిగిన
దగుటచేత, అనంత అను నామమునం బరఁగుటయు క్తము-
అనిభావము. (21) ఘన=సాంద్రమగు, శోభన_రమ్యమగు,
అభిజాత=ఎల్లెడనావిర్భవించిన, నీరజ = పద్మములయొక్క,
అభ్యుదయ అభివృద్ధిగలది, అని సరసీపక్షము, ఘనశోభ=
మేఘకాంతిగల విష్ణునియొక్క, నాభిజాత=బొడ్డున నావిర్భవిం
చిన, నీరజ=పద్మమువలన, అభ్యుదయ =ఆవిర్భావముగలది-
అని, బ్రహ్మతనువుపక్షము.సమాకలిత = (పద్మములయందు
విహరించుటకు) పొందింపఁబడిన, హంసలుకలది, అని, సరసీ
పరము, (వాహనములగుటచేత బొందింపఁబడిన హంసలు

నీరాగతులగు మహామునుల నాకర్షించుచు [23]పాఠీన లాంఛన ముద మొదవించుచు, నచ్చరపువ్వుంబోఁడివలె విరాజిల్లుచుండెఁ. ఇంతియగాక ఉత్ఫుల్లకల్హార మకరంద ప్రసార భ్రమద్భృంగ ధ్వనిగుణిత [24]మజ్జన్మను జపయగు నీ భుజగధారేయ కాసారము భూలోకమును నతిపవిత్రమ్మొనరించుచు సర్వప్రజానీక సర్వసంతాపమ్ములం బ్రశమిల్లంజేయుచు దురంత దురిత

కలది, అని, బహ్మాతనువుపరము) సర్వతోముఖ=ఉదకముల చేత, ఆఢ్య=నిండినది అని,సరసీపరము, సర్వతః=నాల్గువైపులను, ముఖ=ఆననములుగలది, అని, బ్రహ్మాతనువుపరము, (22)అభిజాత=రమ్యమైన, నీర=ఉదకముకొఱకు, ఆగతులు= వచ్చినవారు, అని, సరసీపక్షము, అభిజాత=ఆవిర్భవించిన, నీరాగత=(నిర్+రాగ తా) వైరాగ్యముగలవారు. అని అచ్చరపువ్వుబోఁడి పక్షము, లేక, అభిజాత=సత్కులప్రసూతులున్ను నీరాగ్ధాగతులును, అని విశేషణోభయ పద కర్మధారయమైనను గ్రహింపవచ్చును, (23)పాఠీన=మత్స్యము లాంఛన=చిహ్నముగా(ధ్వజముగా) గలవాఁడు, మన్మథుఁడు, ఆతనికి, ముదమువట్టిల్లఁజేయుచు,అనిఅప్సరసపక్షము, పాఠీన= మత్స్యము లనునట్టి, లాంఛన=చిహ్నములచేత, అని సరసీ పరము-ని- "సహస్రదంష్ట్రః పాఠీనః" అనినిఘంటువు- (24) మజ్జత్=మునుఁగుచున్నవారియొక్క- స్నానముచేయుచున్నవారియొక్క-, మను=మంత్రములయొక్క-, జప=జపము గలది (జపధ్వనిగలది.)

పరిహారమగుచు, ప్రభ సిల్లుచుండె. ఓహో! ఇది యెంత యబ్బురంబు. [25]పరమహంస పాదస్పర్శ ధన్య జలజాతమ్మయి శ్రితహంస బహూదకమ్మై యొప్పుచుండియు, మహాయతి స్ఫురణమ్మై నేఁడీ ఫణిరాజ సరస్సు మిగుల విచిత్ర

(25) కుటీచక, బహూదక, హంస, పరమహంస, అను చతుర్విధ యతివిశేషులలో, క్రమముగా, నొకరికన్న నొకరుత్కృష్టము, గలవారు-అట్టి) పరమహంస = యతిశ్రేష్ఠుల యొక్క, పాదస్పర్శ = అడుగులుసోఁకుటచేత (పాదరజస్సు తగులుటచేత) ధన్య = కృతార్థులగు, సఫలజన్ములగు, జలజాత, (లడలకభేదము కలుగుటచేత) జడ = మందులయొక్క మూఘులయొక్క, జాత = సమూహముగలది, శ్రిత = ఆశ్రయింపఁబడిన, హంస = హంసలను యతివిశేషులను, బహూదక = బహూదకులను యతివిశేషులునుగలది, ఇట్టిది యయ్యు, మహాయతిస్ఫురణమ్మై = మహత్ = గొప్పది యగు, మిక్కిలియగు, అయతిస్ఫురణము = యతులయొక్క స్ఫురణము (దీప్తి) లేనిది-అని విరోధము. పరమ = మిక్కిలి శోభగల, హంస = సూర్యునియొక్క, పాద = కిరణముల యొక్క, స్పర్శ = స్పర్శచేత, ధన్య = ప్రకాశమానము లగు, జలజాతము = పద్మములుగలది, అయి, శ్రిత = ఆశ్రయింపఁబడిన, హంస = హంసలను పక్షులుగల, (లేక, శ్రిత = ఆశ్రయించిన, పొందినఅనిగాని) బహూదకము,

మ్మగాఁ దనరారుచుండె.'' ఇట్లు ప్రత్యుత్తర మిచ్చు మునీంద్రుల గ్రమ్మర పరమేష్ఠి యిట్లు వల్కె.

"ఈ యనంత సరసి [26]సహస్రఫణ నిరంతరసాన్నిధ్య సిద్ధ శుద్ధ భావయు, స్వీయతట సముదిత్వర కేసర సహకార మందార కుంద పున్నాగ నాళికేర క్రముక ప్రముఖ నానావిధ భూరుహ భూసురవరిష్ఠ శాఖాహస్త గృహీత సుమబృంద [27]జుహూముఖ హూయమాన మరందమయ ఘృతధారా సిచ్యమాన నిర్మలోదక సంస్కారితావభృతేష్ట్యాచరణ ప్రకారయు నంతర్వ్యాహిత విహార వరుణాంతఃపురజన కరనిహిత మధుపూరిత కనక [28]చషక భ్రమావహమ్ములును, నభీష్ట లిప్సచే చిరతరమ్మగ వారిపూరమ్మన దపమ్మొనరించు శత మఖుని చక్రధర ధ్యానావధాన సమయసంభృతానంద బాష్ప పూరిత నయన శంక నంకురింప జేయునవియు, నంతర్వాసి యగు నారాయణు నారాధించి తదభిషేకవారి వినయ భరమ్మన నౌకసారియే పరిపాతుకాములగు [29]నిత్య

బహు = అధికమైన, ఉదకము = జలముగలది, అయి ఒప్పు చున్నదియగు, మహత్ = గొప్పదియగు, ఆయతి = ఉత్తర కాలాభివృద్ధియొక్క, స్ఫురణ = దీప్తిగలదియునై, అని పరిహారము. (26) సహస్రఫణ = వేయిపడగలుగలవాఁడు, శేషుఁడు. (27) జుహూ = హోమముచేయుట కనువగు సాధనవిశేషము (స్రుక్కు)వాదికము) (28) చషక = పాన పాత్రము (29) నిత్యసూరులు = యోగివిశేషులు,

సూరుల తత్తీర్థధారణదశానిశ్చలహాస్తపుటమ్ములను సంభావనమ్మున కాస్పదమ్ములు నగు సంభృత మధుభరిత వారిరుహమ్ములచే కరంభితయు విహార సమయ విజృంభమాణ నిర్దయాలింగనో ద్భూతమ్మగు [30]వరటల శ్రమమ్ము నపనయింప సముత్సుకమ్ములయ్యు, బకవ్యజన వీజనమ్మున మంద పవనమ్ము నుత్పాదించినను దదుపచిత తరంగాపనోదన జాయమాన ప్రేయసీ సమాగమ ప్రత్యూహ విషాదము నొందవలయు. అట్లుగాక మంద పవనమ్ము నేని యుత్పాదింపమేని సురతాయాసిత దయితతిమా శ్రమాపనయనా కరణమ్మున నకృతార్థత ననుభవింతు మనియు, రత్యంతసమయమున దోలాయమాన మానసములగు [31]మానసౌకోయువకులచే నభిశోభమానయు, మధ్యాహ్నమువఱకు సంచారశ్రమచే [32]మధ్యేసలిలమ్మున నవతరించిన విద్యాధర యువతుల చికుర నికురుంబమ్ముల యందు శైవాలజాల భ్రమయు, సుందర మందహాస కమనీయా ననమ్ములయందు వికస్వర విమల కమల వ్యామోహమ్మును, కించిచ్చంచలతాపాత్రమ్ములగు నేత్రములయందు [33] చంచూర్యమాణ

(30) వరటలు= ఆడుహంసలు. (31) మానసౌకోయువకులు = కోడెహంసలు (32) మధ్యేసలిలము, ఉదకమధ్యము (సలిలస్య, మధ్యే, మధ్యే సలిలం- అని విగ్రహము) (33) చంచూర్యమాణ = మిక్కిలిగంతులిడుచున్న, క్రేళ్ళుఱుకుచున్న - (పునః, భృశంవా, చరణ్,

పృథుల శఫరీ విభ్రమయు, మరంద సఖమ్ములగు శ్రవణ సుఖ రుచిర వచనరచనలయందు మదకల మరాళ గళత్కల కలతా విభ్రాంతియు, ముక్తకంచులికమ్ములు పరస్పర విభాగానభిజ్ఞమ్ములు నగు ఘనస్తన కనక కలశమ్ములయందు గాఢాలింగన సుఖిత రథాంగ మిథునత్వభ్రాంతియు, మణి మేఖలా కలాపమ్ములందు సన్నిహిత ఫణిపతి సవిధ వర్తి పన్నగవర భ్రాంతియు, గంభీర నాభీబిలమ్ములయందు మనోహరావర్త బుద్ధియు, నంకురించుటం జేసి యనధిగత కుసుమశర వికారులయి నిరంతర చిరంతనపురుష నిదిధ్యాసనులగు బద్ధాసన తాపసజనులచే నధ్యాసిత తటప్రదేశయు, [34]సార

---

చంచూర్యమాణ - అని - విగ్రహము) (34) సార సహిత యయ్యు=సారముతో గూడినదయ్యును, విసారసహిత = సార సహితకానిది, అని విరోధము, సారస= పద్మములకు, హిత = హితమైనదియు, అభివృద్ధి నిచ్చునదియు, విసార=మత్స్యములతో సహిత=కూడినదియును, అనిపరిహారము—(వి. విసారశ్శకులీచ, అని, యమరము) (35) కూర్మితాసముపగతయయ్యు-ఊర్మితా సముపగత (తరంగములతోఁగూడినది) కానిదయినను, సూర్మితాసముపగత=చక్కని తరంగములతోఁ గూడినది అనివిరోధము. కూర్మితా=కూర్మములు, తాఁబేళ్ళుకలుగుటతోఁ గూడినదియును-అనిపరిహారము, (కూర్మాః. అస్యాం సంతీతి, కూర్మిణీ) తస్యాఃభావం, కూర్మితాం, సముపగతా-అనివిగ్రహము,

సహితయయ్యు విసార సహితయు, [35]కూర్మితా సముపగత యయ్యు సూర్మితా సముపగతయు [36]బహులాప యయ్యు నపాపయు [37]మరాళీ భాసమానయయ్యు నమరాళీభాసమానయు నయి నేత్రమ్ములకమందానందమ్ము నొదవించుచున్నది.'' అనిపలికిమఱియునబ్బురమ్ముతో ''నిందవగాహనమ్మున నకృత్యకారులయ్యు విశుద్ధులగుచున్నారు [38]శుభకర హాటక విరాజిత శతపత్త్రారోహులయ్యు నీహంసలు విహిత ఘణి కాసారావగాహులై శుద్ధులై యశేషదర్శనీయు లగుచున్నారు.'' అని ప్రశంసించుచుఁ జతుర్ముఖుఁడా యనంత

---

(36) బహుళాప=మిక్కిలి యుదకముగలది యయ్యును అపాప=అపగతోదక, ఉదకములులేనిది-విరో, అపాప=పాపములను బోఁగొట్టునదియు-పరి- (37) మరాళీ=ఆడుహంసల చేత, భాసమానయైనను అట్టిది కానిది అని-విరో-అమర=దేవతల యొక్క, ఆళీ=పంక్తిచే, అని-పరి. (38) శుభకర=శుభప్రదమగు, హాటక=బంగారముచేత, విరాజిత=ప్రకాశింపఁజేయఁబడిన, శత=అనేకములైన, పత్త్ర=వాహనములను, ఆరోహులు=అధిష్ఠించువారు, హంసలు=యతివిశేషులు- (యతులు వాహనములనెక్కుట అకార్యకరణమనియర్థము) శుభ=రమ్యమైన, కరహాటక=శిఫలచేత, తామరదుంపలచేత, శతపత్త్ర=కుశేశయములను, హంసలు=పక్షివిశేషములు, మరాళములు-అని వాస్తవార్థము.

సరోవర సమీపమ్మున విరాజిల్లు కరిగిరిని విలోకించి హర్షమ్మున మహర్షులతో నిట్లుపల్కె.

“ఓ మహర్షులారా! చూడుఁడు! ఈ క్షేత్రమాహాత్మ్యమ్మునం జేసి విరోధులకును నవిరోధమ్మెంత యబ్బురమ్ముగా గానవచ్చుచున్నదో! అంతికమ్మున[39]దంతి భూభృత్తు విరాజిల్లు చుండె. అయినను, ఈ పుష్కరిణి విరాబాధ [40]పుష్కర యయ్యె. మత్త వారణ మదమాద్య దళినీ గీత హర్షితమ్మయి త త్కర్ణవ్యజనా నిలమ్ముచే సుఖితమ్మయి యీ మృగరాజు సూరెలం జరించు చమరీ ప్రసారిత చామరములచే నాహ్లాదించుచు నీ గిరిపీఠ మ్మధివసించు చున్నది. ఈ హస్తిగిరి ప్రస్థమ్మునుండి అధస్స్థల ప్రస్తరమ్ముల యందు బడుచున్న నిర్ఝరమ్ముల శీకరమ్ములు శిలలపై బడి పై కెగసి శాఖాగ్రమ్ముల పయింబడ వానిచేఁ బ్రోక్షితమ్ములై పూతమ్ములగు పుష్పమ్ములను పటువులగు మహర్షి వటువులు సురార్చనకై యాస్థతో గ్రహించుచున్నారు. ఈహస్తిభూభృత్తు మిక్కిలి యత్యద్భుతమ్ము గూర్చుచున్నది. [41]నవపుష్యరాగ విశ్రుతులకును సంపాదిత దాంత దీప్తియగు

---

(39) దంతిభూభృత్తు = గజరాజు (కరిగిరి అని వాస్తవార్థము)
(40) పుష్కర = పద్మములు, (41) నవపుష్యరాగ = నూతనమైన పుష్యరాగమణులని, విశ్రుతులకును = ప్రసిద్ధికెక్కిన వానికిని (పుష్యరాగ మణులకును) సంపాదిత = ఆవిర్భవింపఁజేయఁబడిన, దాంత - జితేంద్రియులయొక్క దీప్తిగల,

దీని మూర్ధమ్ము నధిరోహించినంత నే[42]ముక్తాగ్రగణ్యత్వమ్ము గల్గుచుండెను- ఇయ్యది [43] యగమయ్యు సంజ్ఞచే నాగమై

(42) ముక్తాగ్రగణ్యత్వము = ముక్తా మణులలో, మౌక్తికములలో, శ్రేష్ఠత్వము- (పుష్యరాగములకు ముక్తామణిత్వముగల్గుట- అద్భుతావహము-చిత్రమనుట) వపుషి, అరాగా నభవంతీతి, న, వపుష్యరాగాః=మిక్కిలిశారీరక రాగముగలవారు (వపుషి + అరాగా, వపుష్యరాగా అనుచోట, అలుక్సమాసముగా, గ్రహింపవలయును) అట్టిప్రసిద్ధులగువారికిని, శరీరాభిమానయుక్తులకును, సంపాదింపఁబడిన, దాంత=వరదదేవునియొక్క-దీప్తికలదియగు, ఈకరిగిరిశిఖరము నొందినంత నే, ముక్తులలో నగ్రేసరత్వముగల్గుచున్నది- ఈ కరిగిరిశరీరాభిమానులకును ముక్తినిచ్చుచున్నది అనివాస్తవార్థము- (నవ=నూతనమైన, పుష్య=కలియుగకృత్యములందు, అనగా, నధర్మప్రవృత్తియందు, రాగ=ఆసక్తిగలవారల నియు నర్థముగ్రహింపవచ్చును- (ఈగజరాజు మిక్కిలి యద్భుతమైనది, సంపాదింపబడిన దంతములయొక్క-దీప్తిగల యీ గజరాజు శిరస్సు నొందినంత నే, పుష్యరాగమణులు ముక్తామణులగు చున్నవనియు నప్రకృతార్థముతోఁచుచున్నది.) (43) అగమయ్యు, పేరుచేత, అగముకానిది (నాగము) అనివిరోధము-అగమున్ను, నాగము, అని (కరిగిరియని) పేరునొందినది అని, పరిహారము.

ప్రసిద్ధికెక్కి [44] నాగమయ్యు నమదాహ్లాదియై [45] నమదాహ్లాదియయ్యు మదాహ్లాదియై యత్యద్భుతము గొల్పుచున్నది. మఱియు, [46]సత్యవ్రతాఖ్యాతమై భృగు ద్రుమాఘ శాతాతప యుతమై, మణిమరీచి విరాజితమై, వ్యాఘ్రపాద మృదితమై శుకగీతరమ్యమై, పరమ హార్షి ద్విజమణి వరాశ్రితమై, యి య్యద్రి మిక్కిలి శోభిల్లుచుండె. మఱియుం బరికించి సాంద్ర గిరిమల్లికా కుసుమముక్తా ముక్త మస్తకమై సమీపగత పతత్రి చల త్పక్ష కర్ణమై, సమధిగత లోధ్ర స్థాణు దంతమై, నిర్ఝర స్ఫురద్దానమై, యీ మహీధరమ్ము నిక్కమ్ముగా కరటి రూపమ్మున నొప్పారు చుండె. ఇట్లమ్మతంగజాహార్యమ్ము నుతించుచు ననంత సరస్తీరమ్మున నచ్యుతాభితుష్టికి నా నలువ తురంగ మేధ మ్మొనరింపనభిలషించి,

---

(44) నాగమయ్యు=గజమైనను, మదముచే నాహ్లాదముగలది కానిది(నమదాహ్లాది)అని, విరో-నమత్=నమస్కరించుచున్న వారికి ఆహ్లాదమునిచ్చునది- అని - పరి - (45)మదాహ్లాదికానిదయ్యు, మదాహ్లాది, అని- విరో-నమస్కరించువారికాహ్లాదియును, మత్=నాకు, ఆహ్లాదియు-అని-పరి- (46) సత్యవ్రత, భృగు,శాతాతప, మరీచి, వ్యాఘ్రపాద, శుక, అని ముద్రాలంకార రీతిచే, మహర్షి నామములుకొన్ని కూర్పఁబడినవి-

47 "అయజ్ఞ ఏష యో సామా" అనునామ్నాయార్థమ్మున నాదరమ్మునం బోలెన య్యబ్జసూతి48 సామజాభిఖ్యాధర దేశమ్మున యజ్ఞమ్మొనరింప సమకట్టె. పిమ్మట పావనమ్మగు సావన శాల నిర్మింప స్రష్ట త్వష్టకు నియమించి "యీ హస్తిభూధరమ్ము నుత్తర వేదిగా నొనర్చి శుభమ్మగు

---

(47) యః=ఏప్రదేశము, అసామా=సామ వేదశూన్యమైనదో, ఏషః=ఈప్రదేశము, అయజ్ఞ=మొనరింప నర్హమైనది కాదు, సామవేదవాక్యములేనిచోటున యజ్ఞము చేయదగదు-మఱియు, యః=ఏయజ్ఞము, అసామా=సామ వేదవాగ్రహితమగునో, ఏషః=ఈయజ్ఞము, అయజ్ఞః=యజ్ఞమే కాదు- (అయజ్ఞ అనుదాని, నఞ్ నకు, ఇక్కడ, "అపశవో వా అన్యేగో అశ్వేభ్యః" మున్నగుచోటులందువలెనే-అనగా, గోవులకన్నను అశ్వములకన్నను ఇతరములు అపశువులు, మున్నగు స్థలములందువలెనే- స్వ సమభి వ్యాహృతపదార్థాప్రాశస్త్యార్థ బోధకత్వమెఱుంగునది, స్వ = తనలో, (అనగా) నఞ్ తో సమభివ్యాహృత=కూర్చిపలుకఁబడిన, పదార్థ=వస్తువుయొక్క అప్రాశస్త్యార్థము, పరికృతమున, అయజ్ఞ, అనునప్పుడు, నఞ్ తోఁగూర్చి పలుకఁబడినది, (యజ్ఞ,) అనునది, కనుక, ఈయజ్ఞపదార్థముయొక్క, అప్రాశస్త్యమును నఞ్ బోధించును, అనగా, అప్రశస్తయజ్ఞము అని తేలినది- సామవాక్యములేని యజ్ఞమప్రశస్తమనిభావము- (48) సామజ=సామ వేద

మఖశాల నిర్మింపుము. మఱియు నగ రమ్యంబగు స్ఫారమణి హర్మ్య రమ్య విశాల విరాజమాన మనోహర నగరము నిర్మింపుము.'' అనియు నానతిచ్చె.

తరువాత నా నలువయానతి శిరసావహించి సావధాన మనస్కుండై యాత్వష్ట సృష్టమానసమ్ము మహానందమ్మునం దేల నభిరామమ్మగు కుంభిభూధగమ్ము చతురస్రమ్ముగా నొనరించి తన్నికటమ్మున రామచంద్ర సంతతివలె [49]వి_స్తీర్ణ ప్రాగ్వంశయు, జనకసభవోలె విరాజమాన[50] సాధూ

---

మందుఁబుట్టిన, సామవేదాంతర్ఖ్యాతములగు, వాక్కుల యొక్క అభిఖ్యా = శోభను ధర = ధరించిన ప్రదేశమందు అనియును, సామజ = గజములయొక్క, అభిఖ్యా = నామముతోఁగూడిన, ధర = పర్వతముయొక్క ప్రదేశమందు, కరిగిరియందు, ననియును నర్థద్వయమున కభేదము- (ని-అభిఖ్యానామశోభయోః-) (49) విస్తీర్ణ = విశాలమైన, పెంపు వడసిన, ప్రాగ్వంశః = పూర్వవంశము (సూర్యవంశము) గలది- (సంతతిపరము) ప్రాగ్వంశమను యజ్ఞీయగృహవిశేషముగలది. (అని అశ్వమేధశాలాపరము) (50) సాధు = సజ్జనులయొక్క, ఉత్కరః = సమూహముగలది, (అని జనకసభాపరము) సాధు = యోగ్యమైన, పవిత్రమైన, ఉతర్కః = ఉత్కరమను యజ్ఞీయశాలావిశేషముగలది (అని అశ్వమేధ

త్కారయు, విద్వద్విభుభవనమువలె [51]సత్సదో విరాజమానయు, సుమతి నగరమువలె [52]విశాలయు నగు నశ్వమేధశాల నచిరమ్మున వినిర్మించి యాశ్చర్యకర నానాప్రకార విచిత్ర సన్నివేశ విశిష్టమగు కాంచీనామకమ్మగు నగరమ్ము సురపురీ గర్వమ్ము నవలఁ ద్రోయునట్లు నిర్మించె.

పదంపడి కిన్నర గంధర్వ సిద్ధ సాధ్య విద్యాధరాది సహితులై యప్సరో నికురుంబమ్ముతో దేవాసురు లా ద్రుహిణుని యజ్ఞమ్ము సందర్శింపఁ గుతూహలమ్మున వచ్చి స్వస్వోచిత రమ్యసదనమ్ముల నలంకరించిరి. ఆ చతుర్ముఖుని హర్షమ్మునకు విశ్వకర్మ నిర్మితంబైన యా కాంచీనగరమ్ము వర్ణించుపట్ల నతిశయోక్తి లేశమ్మేని భాసిల్లదు. కావున నందలి విశేషమ్ము వినుము.

---

శాలాపరము) (51)సత్ = సజ్జనులయొక్క, సదః = సంఘముచేత, అని (విద్వద్విభుభవనపక్షము) సత్ =యోగ్యమైన, సదః = సదస్సనుపేరుగల శాలావిశేషముచేత, (అని అశ్వమేధశాలాపక్షము) (52) విశాలాయనుపేరుగలది (అని సుమతినగరపరము) విశాల = విస్తీర్ణమైనది (అని అశ్వమేధశాలాపరము.) (53) సత్ = సజ్జనులయొక్క, వసు=ధనముయొక్క, చౌర్య = దొంగిలించుటయందు (అనియు) సత్ = నక్షత్రములయొక్క, వసు=కిరణములయొక్క, చౌర్య=హరిం

అచటి గోపురాగ్రమ్ముల విరాజిల్లు కనక కలశమస్తక ఘటిత గారుత్మత కిరణమ్ములను పచ్చిక యనెడి భ్రాంతిచే గ్రహింప నభిలషించియు చంద్రమండల కురంగమ్మచ్చటి చిత్రసింహమ్ములం జూచి భయమ్మున బయలు వెడలదయ్యె. ఆకసమ్ము నంటు నా నగరప్రాసాద వాతాయనమ్ములయందు విరాజిల్లు రమణీమణీ ముఖమ్ముల నెడి, జంద్రుని, నాలోకించి యంబరాంగణమ్మున సందేహడోలాయిత చిత్తవృత్తుఁడై యాటపాటలచేతను, చిత్రధనుర్ధరుల చాపమ్ములకు భీతిల్లు సారంగమ్ములచేతను, ఖేదంబెఱింగి స్వర్భానుండు శీతకిరణుఁ బట్టి గ్రసింపఁజొచ్చె. సహస్రనయనుని సభయం దత్యంత నాట్యప్రచారమ్ముల స్వర్గ వారాంగనలకు పొడముచున్న స్వేదవారి యచ్చటి మాణిక్య హర్మ్యకోటి నిబద్ధ పతాకా పట పటలీ తాండవమ్ముల ఖండితమ్మగుచుండె. అచటి యారామ సహకారమ్ములు వారిదానోపకారమ్ము స్మరించి యాకసమ్మున విద్యుత్తన్వంగులతో విహరించు మేఘయువకులకు కిసాలయ విసరమ్ముచే ననల్ప తల్పమ్ములం గల్పించుచుండె. రేయి [53] సద్వసు చౌర్య క్షమకరుఁడై సదా [54] కళంకియై [55] కుశేశయ దుఃఖప్రదుఁడై [56] దోషాకరుఁడయ్యును ప్రతి

---

చుటయందు (అనియు) అర్థద్వయాభేదము (54) కళంకి = దోషముగలవాడు, లాంఛనముగలవాఁడు (అనియును) (55) కుశేశయ=దర్భలయందు శయనించువారు, అనఁగా, వ్రతివిశేషులు, అట్టివారికి, దుఃఖప్రదుఁడు, కుశేశయ=శతపత్రములకు, పద్మములకు, దుఃఖప్రదుఁడు (అనియును, (56) దోష=

బింబ చ్ఛలమ్మున పవిత్రతకు తత్పుణ్యసర స్నాతుఁడై శుచిత్వమునొంది [57] విబుధాస్వాదార్హ పాదామృతుండై విరాజిల్లుచుండె.

---

పాపములకు, ఆకరుఁడు, స్థానమైనవాఁడు, దోషా=రాత్రిని, కర=చేయువాఁడు, (లేక) దోషా=రాత్రియందు, కర=కిరణములు గలవాఁడు, (అనియును) అర్థద్వయాభేదము- )భం నక్షత్రం, తారకం, సత్॥ అని విశ్వప్రకాశ-ని-వసుర్మయూఖాగ్నిధనాధిపేషు॥ అని, విశ్వని, బలిహస్తాంశవఃకరాః॥ అని అమర-ని-కళంకో 20 కాపవాదయోః॥ అని అమర, ని.

(57) విబుధ=విద్వాంసులయొక్క, ఆస్వాద=పానమునకు, అర్హ=తగినట్టి, పాద=చరణములయొక్కఁ అమృత=ఉదకము, తీర్థము, గలవాఁడై, విద్వాంసులు త్రాగుటకు తగిన పవిత్రతతో నొప్పారుచున్న పాదతీర్థముగలవాఁడై, (అనియును) విబుధ=దేవతలయొక్క, ఆస్వాద=అనుభవమునకు, అర్హ=అర్హతగల, పాద=కిరణములయొక్క, అమృత=సుధగలవాఁడు-(అనియును) అర్థద్వయాభేదము, (58) పుష్పబాణ=మన్మథునియొక్క, రణకళా=కేళియందు, విహారమునందు, యోద్ధుం, అర్హాః, యోధ్యాః= యుద్ధముజేయఁదగినవారు, మన్మథవిహారమందు, ప్రోడలు,

మఱియును [58] బుష్పబాణ రణ కళా యోధ్యలగుచు [59] మాయా వలంబనలయి, వెఱంగుపాటు గూర్చుచు, నాట పాటల పాటవముచే, మిండగాండ్ర డెందంబులు సూఱగొనుచు, మధురా ధరబింబంబుల, సాటిమీఱి, సొబగులీను కాంచీ మణి కలాపంబుల నీటు, రిచ్చపాటు నాటుకొనం జేయ, నలరువిలుకాని పంతమ్ము మంతుకెక్క, నొయ్యారంబుల మనుచుచు, [60] నాకాశీభవ ద్వలగ్నలయి, వలంతుల వంతులై, వలవంతలం దెలుప, నెల్లర నుల్లంబులం బరమానందంబు వెల్లిగొన నోలలాడించుచుఁ, ద ద్వారకాంత లెంతయు నుల్లసిల్లుచుండుదురు. తియ్యనీటితో నిండిన స్థూలఫలంబుల మెండుకొని, కన్నులపండువగు నచ్చటి తుంగ లాంగల తరుషండంబు, దళంబుగా, దళంబుల, నల్లిబిల్లిగొని, యెండఁబడకుండ, బెడంగయి, మింటి బాటసారుల కలయిక, దొలంగఁ ద్రోవ, నెలకొల్పిన, యచ్ఛోద కుంభమ్ముల నిమ్మగు, పున్నెంపు చలివెందలవోలె నొప్పారి మెప్పుగాంచుచుండు.

---

(59) మాయ వంచవకు, ఆలంబనలు = ఆధారమైనవారు. విటాకర్షణనిపుణులు, (60) ఆకాశీభవత్ = ఆకాశమై యాచరించుచున్న, అనఁగా, వతిసూక్ష్మములైన, వలగ్న = వడుములు, కౌనులు, కల వారు, తత్ = ఆపట్టణమునందలి,

ఏవంగుణవిశిష్టమ్మయి, గరిష్ఠమగు, నీ నగరీ లలామం బునఁ జతుర్ముఖుండు, చతురుండయి, కరిగిరి పరివృఢ మ్ము త్తర వేదికగా, న త్తమిల్లు పవిత్రంపు టశ్వమేధశాల, నలంకరించి కలంత డిందువడి, నిందుమనంబున జన్నంబొనర్ప దలపెట్టె. అట్టియెడ న వ్విరించి హయమేధమ్ము నిరీక్షింప నరుదెంచి, పురందరాది బృందారకేంద్ర బృదంబులును, విశ్వావసు ప్రముఖ గంధర్వరాజ సందోహమ్ములును, విరోచన ప్రభృత్య సురవల్లభ సమూహమ్ములును మాణిభద్ర ప్రముఖ యక్షాధ్యక్ష పక్షంబులును, వసిష్ఠప్రష్ఠులగు, మునివరిష్ఠులును రంభోర్వశ్యాద్యప్సరో నికురుంబమ్ములును, జనకాది జగతీపతి ప్రకాండులును, మఱియుం బెక్కు తెగల మనుజ నికరంబులును, నిందుకొన, మిక్కిలి విరివి నెఱసి యొప్పు మీఱినదయ్యు, నక్కజంబుగా నక్కాంచి నగరీ లలామమ్ము గ్రిక్కిఱిసి, వెడల నెడలేక యుండె.

పిమ్మట జన్నంపు బరికరంబులెల్ల సమకూర్చుకొని, ఋత్విజులెల్లరుం జనుదెంచి, సర్వసన్నద్ధులై యుండఁగా, ననుపమాన వర్ధమాన మహోత్సాహమ్మునం జతుర్ముఖుండు మిక్కుటంపు బూనికం దవిలి హయమేధ మహాధ్వరంబొనర్ప సమకట్టియుండు నట్టియెడ శ్రౌతవిధులెల్ల నెఱుంగువార

---

వారకాంతలు= వేశ్యాస్త్రీలు,(ఇక్కడ,అయోధ్యా,మాయ, మధుర, కాంచి, కాశి, అవంతి, ద్వారక, అని పుణ్య

లలో మిక్కిలి యారితేఱిన ప్రోడయగు, దివస్పతి యొజ్జ, బృహస్పతి, తన ధిషణత్వంబు, బయలుపడ నా నలువంగూర్చి "ఓ సుర జ్యేష్ఠా! సర్వజగత్స్రష్టా! నీకు ధర్మపత్నియగు వాగ్దేవిం దొలంగి, నీవు సేయంబూనియున్న యీయజన్నమ్ము, రాత్రులయందు దీపికలేని దేవోత్సవమ్మునకై వడిఁ బ్రవర్తిల్లును" అని వక్కాణించె.

అంత నా బృహస్పతి వాక్యంబులు విని వాగ్దేవిం దోడ్తెరఁ బరమేష్ఠి, గుణగరిష్ఠుండగు వసిష్ఠునితో "తొల్లి యొకానొక కారణంబునం జేసి, సరస్వతి నాయెడం గుపితయై సరస్వతీనదిం గలిసి యుండె. నీవచ్చటికేగి యామెం దోడి తెమ్ము" అని నుడివె. అంత నా నలువ యానతి నొదలం బూని వసిష్ఠుండు సరస్వతీ తరంగిణీ ప్రతీరంబు నొంది సాష్టాంగదండ ప్రణామమ్ముఁ జేసి, వాగ్దేవిం గూర్చి యిట్లు పలికె.

"ఎల్లరకుంబూజనీయవై విరాజిల్లునోయంబా! వాగ్దేవీ! నీపాదారవిందమ్ములకు మిక్కిలి మహానందమ్ముతో వందనమ్ములొనర్చుచుంటిని, నీ చరణసరోరుహమ్ములు తలంచు వారలకు సైతము, మరందధార లొలుకు, మధుర వాగ్గుంభనంబు లబ్బురంబుగాఁ బ్రబ్బఁజేయు చున్నవి. ఓ జననీ చతురాననుని యానన చంద్ర చంద్రికవగు, నిన్నుం గొలువఁ జతురులగు

---

పట్టణనామములు ముద్రాలంకారరీతితోఁ గూర్చు విశేషమె యుంగునది.

కవిశేఖర చకోర పుంగవు లెల్లరు, నుల్లబు బుమ్మలికమ్ము లెల్లఁ దొలంగ చల్లవడఁ, వాఙ్మయామృతంపు బెల్లున నుల్లసిల్లు చుండుదురు. ఓ సురజ్యేష్ఠుని మేల్మిపట్టంపుదేవీ !, నీ వెల్లప్పుడును, కవిరాజ హర్యక్షుల రసనా, రంగమ్మున, మధుర నృత్యంబు నొనర్చు చుందువు, మధురోక్తు లను నెపంబున, నిచ్చలు నిచ్చట, నచ్చెరువుగా మ్రోయు రతనంపు టందియల యులివు పోలు పద్దానిం దార్కాణించు చుండును.

ఎంత ధనవంతులయ్యును, ఎన్ని జన్నమ్ము లెన్నంగ లేని తెన్నున, నెన్ని జన్మంబుల, నొనర్చిన వారలయ్యును, అన్నిట నెల్లరం బెద్దలై దద్దయు నుల్లసిల్లు వారలయ్యును, నెన్నియేని మేల్మి నెఱయఁజేయు మిక్కుటంపు బనులొనర్చుచు, నెల్లరకుం దోడునీడలై కూడిమాడి, యబ్బురంపు ఠీవి నీవి నెఱపి, నిరుపమాన కీర్తి స్ఫూర్తి మెఱయుచుండు వారలయ్యును, నో ద్రుహిణగృహిణీ?, నీ కటాక్ష వీక్షణమ్మున నొక్కింత, వెలిఁబోవు వారలైనచో, నా మహోన్నత గుణమ్ము లెల్ల వమ్మయి, పేరోలగమ్ముల. నెందును బొగడ్త వడయ నేరరు. ఓ భగవతీ ? సరస్వతీ ? నీకును, శ్రీ దేవికిని, సమతయు, నసమతయు, మాకుం బొడకట్టు

చున్నయది. నిన్నును సిరిని, నాశ్రయించు నిపుణుఁడు, [61] సువర్ణవిరాజి యగుచున్నాఁడు, మఱియు నచ్చెరువొప్ప సిరి కూర్మి నొందియు, నీ కూర్మిం జెందకయు, [62]సమి దున్నీచ మూకత నొందుచున్నాఁడు.

ఓ యాశ్రిత మనోరథ ఘటనా మహాపాటవ విశారదా ? శారదేందు పారద నీరద ధవళాంగీ ? శారదా దేవీ ? రాజసేవ్యచరణారుణా రవిందా ? [63]నీ వరాజసేద్ధ

(61) సు=యోగ్యమైన, దోషరహితములైన, వర్ణ=అక్షరములుగల వాక్కులచే, పవిత్రవాక్కులచేత, అని సరస్వతీ పరము, సువర్ణ=బంగారముచేత, ధనసంపదచేత, అని లక్ష్మీ పరము- (ఇట్లు సమత్వము) సిరికూర్మినొందినవారు = లక్ష్మీ సేవకులు. (62) సమిత్ = యుద్ధములయందు, ఉన్నీ=ఉచ్ఛస్థితిని పొందునట్టి, (లేక) పొందించునట్టి (ఉన్నయతీతి, ఉన్నీః, అని-వి) చమూకత = సేనలు కలుగుటను, జయవిరాజి సేనాసమృద్ధరాజ్య విశిష్టత్వమును, అనియును, సరస్వతి కూర్మినొందనివారు, సరస్వతిని సేవించనివారు, సమితి= సభలలో ఉత్=ఉద్గతమైన, ఆవిర్భవించిన, నీచ=నీచమైన, హేయమైన మూకత=మూకత్వము, మాటలాడనేఱకపోవుటను, మూర్ఖత్వమును- అని, అసమత్వము. (63) నీవు, అరాజస=రజోగుణవికార రహితులయొక్క, ఇద్ధమగు=దీప్తమగు, (లేక) రజోగుణవికార రహితమై, యిద్ధమగు (అని

మగు ముని బృందారకుల డెందమ్ములందు విరాజిల్లుచుండు దువు. మఱియు [64]నో సరస్వతీమహాదేవీ ! నిన్నాశ్రయింపని వాఁడు విచిత్రమ్ముగా, [65]సనీరసత్త్వండగు చున్నాఁడు. మఱియు నెల్లెడ [66]భంగమ్ము నొందుచున్నాఁడు, నిన్నా

---

గాని). (64) ఓ నదీరూపముతోనున్న సరస్వతీ, (65) సనీర=నీటితోఁగూడిన, సత్వ=జంతువు, (లేక) నీరం, నీద తీతి, నీరసత్, నీరసతః, భావ, నీరస త్వం, నీరస త్వేన, సహా వర్తత ఇతి, సనీరస త్వః = నీటినిపొందియుండుటతోఁ గూడినవాఁడు, (నీటియందుండువాఁడు,) నదిని ఆశ్రయింపని వాఁడు, నీటియందుండువాఁడగుట, (నీటిజంతువగుటయు,) విరోధము, నిర్గతః, రసః, యస్యసః, నీరసః, నీరసస్యభావః, నీరస త్వం, నీరస త్వేన సహావర్తత ఇతి, సనీరస త్వః= రసికత్వములేనివాఁడు, ఓసరస్వతీదేవీ, నిన్నాశ్రయింపని వాఁడు, విద్యారహితుఁడై, రసికత్వములేని మూర్ఖుఁడగు చున్నాఁడు. అని పరిహారము (సత్వ=జంతువు, అను నప్పుడున్ను-సూ="అనచిచ" అనుదానిచేత తకారద్వయ రూపమున్ను ఘటిల్లును.) (66) భంగము=తరంగము, నదినాశ్రయింపనివాఁడు, తరంగసంబంధము నొందుట – విరోధము. భంగము=అవమానము, ఓసరస్వతీ నిన్నాశ్రయింపనివాఁడు, ఎల్లెడ నవమానమునొందును అని– పరిహారము (వాస్త

శ్రయించిన వాఁడన్ననో, [67]సనీర సత్త్వమ్మును, భంగ యోగమ్ము నొందకుండును.

ఓవాగ్దేవీ ? వసంతలక్ష్మివోలె, నీవు [68]కాననములందు విహరింతువు, స్వప్రసాద యోగోదిత మరందమ్ములచే విరాజిల్లు సు మ నో బృ ం ద మ్ము ల ం బెం పు గూర్తువు.

---

వార్థము) (67) ఓసరస్వతీనదీ, నిన్నాశ్రయించినవాఁడు, సనీరసత్త్వమును=నీటినిపొందినవాడగుటను, తరంగయోగమును, పొందకుండును. అని విరోధము, ఓసరస్వతీమహాదేవీ, నిన్నాశ్రయించినవాఁడు, అరసికత్వమును, సభలలో నవమానమును, నెన్నఁడును, బొందనివాఁడగును- అని పరిహారము (వాస్తవార్థము) (68) కాననములందు=అరణ్యవృక్షములయందు, స్వ=స్వకీయమైన, ప్రసాద=నైర్మల్యము యొక్కవ్యాప్తి (నిర్మలత్వము) చేత, (లేక) ప్రకృష్టమగు నావిర్భావముచేత, ఉదిత=పుట్టిన, మరందమ్ములచేత=పుష్ప రసమ్ములచేత, సుమనః=పుష్పములయొక్క, అని, వసంత లక్ష్మీపక్షము, కాననములందు, క=బ్రహ్మయొక్క, అన నములందు=ముఖములందు, స్వ=స్వకీయమైన, ప్రసాద= అనుగ్రహముచేత, (ఆవిర్భవించిన) ఉదిత, మరంద = మక రందమువంటి, వాక్కులచే, మధురవాక్కుల చేత, సుమనః= విద్వాంసులయొక్క, అని, స ర స్వ తీ దే వీ ప ర ము.

[69]పాదమునం జూచువాఁడయ్యును, కన్నున వినువాఁడయ్యును, పుట్టం బుట్టువాఁడయ్యును, దీవిం బొడమువాఁడయ్యును నీ యనుగ్రహ పాత్రత్వమ్ము నొందుటచేతనే, విశాల యశః కౌశేయమ్ముచే, దిగ్వనితా మతల్లుల నలంకరించి మిక్కిలి విరాజిల్లు చున్నారు.

నీ దయా విలోకనా కలితుఁడు, మూకయయ్యును, వివేకియై వ్యాకరణమాకలించు చున్నాఁడు, వక్రుఁడయ్యును, తర్క కర్కశ రణ ధిక్కరణ వాక్ప్రకాండ ప్రకల్పుఁడయి, [70]హరి తల్పవర కల్పుఁ డగుచున్నాఁడు, ఓ ప్రాణి హితకారిణీ ? సువేణీ ? మధురవాణీ ? నలువ యనుంగురాణీ ? వాణీ ! పాణి నొదలం గీలించి, నీకుఁ బ్రణతిశ్రేణి నర్పించు చున్నాఁడను.

(69) పాదమునంజూచువాఁడు = అక్షపాదుఁడు, పాదమునందు, కన్నుగలవాఁడు, గౌతమమహాముని (తర్కశాస్త్రకర్త) కన్నున వినువాఁడు = కన్నులచేతవినువాఁడు, చక్షుశ్శ్రవస్కుఁడు ఆదిశేషుఁడు (వ్యాకరణ మహాభాష్యకర్త) పుట్టయందుఁ బుట్టినవాఁడు, వాల్మీకిమహాముని, (శ్రీమద్రామాయణకర్త) దీవిం బొడమువాఁడు, కృష్ణద్వైపాయన వేదవ్యాసమహాముని (అష్టాదశపురాణ, వేదవిభాగ, వేదాంత సూత్రాదికర్త)

(70) హరితల్ప = ఆదిశేషుఁడు, పతంజలి–

ఓ చతురానన సుదతీ ! ధుతహాతినై, నీకు, మాని తమ్ములగు నుతిశత ప్రతతు లతిభక్తి నతులమ్ములు ప్రతి పదమ్ము నర్పింతును. ప్రతి ప్రభాతమ్ము, నీ విభాసుర ప్రభ, సంస్కృతమైనచో, నతి ప్రతిభతో ప్రతి సభ న్విభాసిల్లు [71] కలా యామిగీత వగు నో తమ్మిచూలినాతీ! వానికి నవిధేయమ్ములగు విద్యలెల్ల విధే యమ్ములగును. ఒక్కసారి నీ కటాక్షవీక్షణము సోకిన ధన్యుఁడు [72] సకలజనుల పొగడ్త లకు, గుఱియై, మెండుకొను నిండు యశమ్మున కండయై, గండుమిగిలి, [73] అధిక విక్రమోల్లాసి యగుచు [74] నధికరణ

---

(71) కలా = విద్యలయొక్క, ఆయామ = వైపుల్యము (ఆధిక్యము) కలవారు, గనుక, కలాయాములు, అట్టివారి చేత, గీత = కొనియాడఁబడునట్టి దానవగు (కలానాం, ఆయామః, ఏషామస్తీతి, కలాయామినః, అని విగ్రహములు. (72) అధిక=అధికమైన, ఉత్తమమైన, విక్రమ = పరాక్రమముచేత, అనియును, అధి = అధికమైన, కవి = కవులయొక్క, క్రమ=రీతిచేత, అనియు నర్థద్వయాభేదము (73) సకలజన = సమస్తజనులయొక్క, సకల_కలాసహితులగు, విద్వాంసులగు జనులచేత, అనియు, అర్థద్వయాభేదము, (74) అధిక=అధికముగా, రణ=యుద్ధ మందు, అధికరణ=పూర్వమీమాంసోత్తర మీమాంసాధి కరణములయందు, అనియు, నర్థద్వయాభేదము-

విభాసురమ్మగు మేలు [75]జిత్తుల వాలుచే, నుద్దండ వైరి తండమ్ము ఖండించుచును. ఓ శరద్రాకాచంద్ర మయూఖ ధవళ తరాంగీ ? ఓ మత్తమధుకర ప్రకర [76]శాతమన్యవ మణీ నికురుంబ చికుర నిరుపమాన ప్రభా భాసమానా ? కల్పవల్లీ మతల్లీ పల్లవ తల్లజోల్లాస పాదయుగళీ గళ దరుణ కాంతి నిరంతర విరాజమాన కకు భంతరాళ భూతలా ? ఓ పరమేష్ఠియింటి కలువకంటీ ? నీ కటాక్ష వీక్షణమ్మునం జేసి [77]అవి చయమ్మును గవి చయమ్మగును, ఓ యోగి పుంగవ నిరంతరావధాన ధ్యేయ చరణ సరోరుహా ? నీ క్రేగంటి చూపుల లంతులేని సోఁక నోఁచిన జనుఁడు వలంతియై [78]అక్షపాదుని పెన్విద్దె కుద్ది యగును,

---

(75) జిత్తులు = యుక్తులు, వాలు - ఖడ్గము, యుక్తులనుఖడ్గము చేత, వైరితండము = శత్రుసమూహము, ప్రతివాదిసమూహము. (76) శాతమన్యవమణీ = ఇంద్రనీలమణులు, (77) న, విః, అవిః, పక్షికానిది, అట్టివానియొక్క, చయము = సమూహమున్ను, కవి = నీటిపక్షులయొక్క సమూహము, అని, విరోధము, అవి చయమున్ను అవి మేషములయొక్క, మేష సదృశులగు మూర్ఖులయొక్క, సమూహముసైతము, కవి = కవులయొక్క చయము, అగుచున్నది- అని వాస్తవార్థము. ఓసరస్వతీ నిన్నాశ్రయించిన మూర్ఖులున్ను పండితులగుచున్నారని భావము. (78) అక్షపాదుని పెన్విద్య = తర్క

పాణినీయ వాణికి నాటపట్టగును [7] జైమినీయ ద్వైపాయనీయమ్ముల కేళి సౌధరాజమయి విభాసిల్లును. వైదిక కాంక్షీణ పక్షరక్షణ దక్షత్వమ్ము నొంది, స్మార్త వర్త్మ ప్రవర్తన నిస్తుల ప్రతిభా శాలియై యెల్లెడ నుల్లసిల్లు చుండును.

ఓతమ్మిచూలి నెమ్మితమ్మికంటే? [80] ధీజుషులగు భవచ్చరణ యుగళ [81] భేజివాంసులు, ముక్కంటి దేవర మూదలం గ్రోల్లు లుకు వింటి యేటిపెం దరంగల యుఱవడిం బఱవంజేయు, తర్కయుక్త్యుక్తి ఫక్కీ ప్రతిభట పటలీ పాటవీ పాటన పటువులగు, మేల్మి ప్రోడతనంపు కదనంపు బలుకులచే, శ్రేష్ఠి భవద్గోష్ఠులై, పెంపువడయుదురు.

---

శాస్త్రము, (79) జైమినీయ=పూర్వమీమాంసాశాస్త్రము, ద్వైపాయనీయ = ఉత్తరమీమాసాశాస్త్రము (వేదాంత శాస్త్రము) (80) ధీజుషులు=బుద్ధిమంతులు (ధీజుట్) (81) భేజివాంసులు = సేవించినవారు, భేజిరే, ఇతి, భేజివాంసః, భేజివచ్ఛబ్దమునకుఁ దత్సమమున ద్వితీయాంతతుల్యత్వము గలిగి, విద్వాంసులు, అనునట్లు భేజివాంసులు, అను, రూప మేర్పడినది.

పుండ్రేక్షుదండ, ఖండక్షుర న్మాధురీక్షుద్రీకరణ దక్షమ్ములై, ద్రాక్షా క్షౌద్ర పటలీ ప్రసర ద్రసగర్వమ్ము నుపేక్షా కక్షా పక్షమ్మున విక్షేపించుచు, నైందవ సుధాలహరీ మాధుర్య ఘూర్ణన ధుర్యంబులగుచు, కుర్వ త్కామగవీ నవీన పయో మహత్త్వ క్షతి కృతులగుచు, [82] స్వాచాంత మోచాఫల స్వాదుత్వ భరమ్ములగు వాచా వీచికలు, భవ త్పాద సేవకుల వదనమ్ముల మేదురమ్ములై పొదుకొనును- ఓ యరవింద జను రిందు సుందర వదనేందిరా ! అరవిందాసన ప్రమద సంధాన ధురీణ మందస్మిత రోచి రలంకృత [83] రదనచ్ఛదనా ! ఓ యిందిందిర తుందిలామంద ప్రభాతి తిరస్కరణ చికురబృందా ! ఓ మందీకృత బందీకృత కుంద కుసుమాభ రదనా ? స్కంద బృందారకేంద్ర ముఖ సుర బృంద వందితమ్ములును, లోని చీకటి నడంపం బ్రోడలును, వందారు దుర్వ్యసన[84] భిందానమ్ములు నగుచు, మందారపుం దలిరుల యందమ్ము నిందించు నీ యడుగుం బొందమ్ముల కనేక వందన బృందమ్ము లిడుచుంటిని.''

ఇట్లు స్తుతించి, యద్దానం జేసి సుప్రసన్నురాలగు, పరమేష్ఠిం [85] విద్రుమ బింబోష్ఠి జూచి వసిష్ఠుండు గ్రమ్మఱ నిట్లు

---

(82) సు=మిక్కిలి, ఆచాంత = భక్షింపఁబడిన (స్వాచాంత) =(మిక్కిలి తిరస్కరింపఁబడిన, అనిభావము) (83) రదనచ్ఛదన= దంతవసనము, వా తెఱ, (84) భిందానము = భేదించుచున్నది, (85) విద్రుమ=పగడము, బింబ = దొండ పండు, దానివంటి, ఓష్ఠము, (వా తెఱ) గలది.

విన్నవించె- "ఓ సుప్రభామణి కాంచీ విరాజమానా! చతురానన కురంగలోచనా! కంజభవుండు, తురంగమేధమ్ముచేఁ గాంచీ నగరీవరమ్మునఁ బుండరీకాక్షు నర్చింప నెంచి, ప్రధాన ధర్మపత్నివగు నిన్నపేక్షించి, ప్రతీక్షించి యుండె. కావున నావచనమ్ముం బ్రమాణీకరించి, నాప్రార్థనం బంగీకరించి, సత్యవ్రతక్షేత్ర మ్మలంకరించి. మోకరించెద చతుర్ముఖ సర్వసురజ్యేష్ఠుని, మఖకృత్యమ్ము నీచే, నిర్వర్తనీయమ్మై ప్రాప్తావసర భవన్మహామహిమాపేక్షమ్మై యున్నయది" యని ప్రణామమ్మొనరించె- అంత నా పలుకుమించుఁబోఁడి యావసిష్ఠుని వచనమ్ముల కుత్తరమ్ముగా నిట్లు పలికె.

"ఓ వత్స! వసిష్ఠ! మత్సరమ్మున, శ్రీమత్సరసిజ సంభవునిచే, బుధ విబుధ వర సత్సదస్సునం దవమానితురాలనగు నే నాతని పజ్జ లజ్జతో నెట్లు ప్రతివసింపఁ గలదానను?, అదియెట్లన, వచింతు వినుము. తొల్లి మహాలక్ష్మీ భక్తప్రవరులును, మద్భక్తాగ్రగణ్యులును దమతమ దేవతోత్కర్ష విషయమ్ము గుఱిఁజేసి, యొండొరులు కలహాయమానులై యుత్తగవుం దీర్చుకొన, నెల్లతెగల మునివర్యక్ష శ్రేణులతో నిండారి, కన్నులపండువై గండుమిగిలియున్న, పుండరీకసంభవు నాస్థాన మండపమ్ము నొందిరి- అట్టిపట్టున దిట్టలై, శ్రీ మహాదేవీభక్తులు, తమ దేవతోత్కర్షమ్ము "దుగ్ధాబ్ధి కన్యకామణియే, పలుకుల కలికి మిటారి కన్న, మిక్కిలి సన్నిట, మిన్నయై వాసికెక్కి యున్నయది, ఎవ్వతె

క్రేఁగంటి చూపొకింత సోఁకినంత, జక్కుల మొకిమీఁని నెక్క సక్కెములాడు నెక్కువ సిరితో నుక్కుమిగులు, దొరల ద్వారంపుఁ గావలిగాండ్రచేఁ, బరుష వాక్ప్రహారమ్ములం దోలంబడి, తూలి సోలి, పెన్విద్దెలు నేర్చిన యయ్యలు దద్ద యు మొద్దువాఁటె పెద్దయుంబ్రొద్దు నుమ్మలిక గ్రమ్మి యుం దురో, అట్టి శ్రీకాంతా మహనీయ మహానుహిమమ్మునకు, నెల్లభువనంబుల, సాటియుఁ గలదే'' అని పొగడిరి. అంత నప్పల్కు ముల్కుకై వడి, వీనులం గ్రాఁడి కినుకం గూర్ప, మధ్భక్తులు వారలకుం బ్రత్యుత్తరమ్ముగా ''సుస్థిర నిరుప మాన సంప దున్నతి వడయుఁగాత, మహాపరాక్రమ ప్రక్ర మమ్మున గండుమిగిలి యుండుంగాత, తేఁడు, కవిప్రకాండుల నలంకరింపఁడేని, విత్తనాథ మత్తకాశినీ ముక్తాహారమ్మున నత్తమిల్లు తత్తాదృ గున్నతో త్తమ సుషమ నెత్తివైవ దత్తావధానమ్మగు యశఃప్రసర మ్మెట్లు దెసలు, గ్రసించు ను? సిరి నురమ్మునఁ దిరముకొల్పినను, కొలువరులకు నెఱి సిరులు నెఱయించినను నెల్లజగంబుల నిండుకొను, పెన్ జోతి యయ్యును బ్రాఁబల్కుల నొప్పుగుల్కనిచో, సత్తులేక, మిన్కుమిన్కునఁ గున్కును'' అని యిట్లు గ్రుమ్మలాడు వారలచే, నిక్కమ్ము తీరుపు వక్కాణింపం గోరఁబడి, [86] యక్కంజభవుండు నిక్కంపుజగంపు టిక్కల ముంగల.

(86) నిక్కంపుజగంపుటిక్కలు=సత్యలోక నివాసులగు మునివరులు.

"ఎంత [87] మహాదశచే నతిశయించినను, నతి ఘృత ధారచే మితిమీఱి నతికెక్కినను, మతిమంతుఁ డెవ్వఁడు, దీప దీప్తికళిక, వేవెలుంగు వెలుంగునకుం బ్రతిసేయఁజూచు? అకృతమ్మున నీట్లు నిరూఢి నెఱుంగునది. [88] ఎవ్వతె జగన్మాతయో, ఎవ్వతెం బ్రాహ్మిన్కృ గమియు, సర్వాధికారాలని నిర్వచించుచుండునో, ఎవ్వతెచే నీక్షితులు తత్క్షణమ్మ యశౌర్యక్షులగుదురో, యెవ్వతె కొఱక పేక్షించి, శ్రీహరియు నిరీక్షించి యుండునో, ఎవ్వతె వలనఁ బలుకుమెలఁతయు స్వవిభవమ్మునం గులుకుచుండునో, వేయేల, ఎవ్వతెకు, మేముఁ, గింకరులమో, ఎవ్వతె యందెల్లర చిత్తమ్ము నాయత్తమై యుండునో, అట్టి శ్రీకాంతతో నేయింతి పంతమాడును? మఱియును [89] స్త్రైణమెల్లఁ, గలిమిపల్లవపాణి విభవ గణనీయమే. [90] పౌంస్నమ్ము కృత్స్నమ్ము, విష్ణువిభూతి రోచిష్ణువే. అందువలన నా ప్రాణనాయకి యగు వాణీదేవియును, శ్రీనారీమణికి జోడు గానేరదు" అని నిర్వచించె. అప్పుడా నా వల్లభునితో, నల్లన, నేను "ఓ ప్రాణనాథా! ఇది యిట్లు

---

(8.) మహాదశ=గొప్పవత్తి, గొప్పయవస్థ, గొప్పస్థితి, అనియు నభేదము, (88) ఈవాక్యమునందు, యచ్ఛబ్దమున నేడు విభక్తులును వరుసఁగా వచ్చునట్లు కూర్చుట చమత్కార విశేషము- (89) స్త్రైణము=స్త్రీసమూహము,

(90) పౌంస్నము = పురుషసమూహము,

నిక్కమే యయ్యెను, నామనవి చిత్తగించి, నేనెట్లు సర్వ నదులలో నేని. మిన్ననై, వన్నెకెక్కుదునో యట్లులనుగ్రహింపుము,'' అని విన్నవించితిని.

అంత నిట్టి నా పంతమ్మునకును, గుపితుండై విరించ నుండు ప్రతివచన [91] పునారచనకుం గడంగి "శ్రీకాంతుని చరణమ్మునం బొడముటం జేసి, సర్వోత్కృష్ట మహిమ యగు జాహ్నవి వెలయుచుండ నీకీ యెల్లయేఱుల మీఱు కోరికయు, సర్వోన్నతిం బ్రస్తుతి కెక్కిన కౌస్తుభంబు విరాజిల్లుచుండ గారుత్మతమ్మునకు సర్వ మాణిక్యాధిక్య స్పృహయుంబోలెఁ బరిహాస్యమ్మే. భుజంగాం[92]తరమ్ములు శేషునకును [93] యోషాంతరమ్ములు, శ్రీకాంతకును, [94] వాగంతరమ్ములు, [95] ప్రత్నవాగ్రత్నములకును, [96] రత్నాంతరమ్ములు, కౌస్తుభమ్మునకును, [97] భువనాంతరమ్ములు, వైకుంఠమ్మునకును, [98] పతత్ర్యంతరమ్ములు, గరుత్మంతునకును, సరిదందరమ్ములు [99] త్రిస్రోతస్సునకును, దైత్యారి సంబంధమ్మ,

(91) పునారచన, పునః + రచన, మరలచెప్పుట, (92) భుజంగాంతరమ్ములు = ఇతర భుజంగములు, (93) యోషాంతరమ్ములు=ఇతరస్త్రీలు, (94) వాగంతరమ్ములు= ఇతరవాక్కులు, (95) ప్రత్నవాక్కు - వేద వాక్కు, (96) రత్నాంతరమ్ములు = ఇతరరత్నములు, (97) పతత్ర్యంతరములు = ఇతరపక్షులు, (99) త్రిస్రోతస్సు = గంగానది, (మూఁడులోకములందును బ్రవహించునది.)

బ్రమ్ముటంజేసి, ప్రతిగా నోపవు" అని, దేవముని ప్రవరు లెల్లరును, వినుచుండ వక్కాణించె. విధికథితమ్మగు నా నికర్ష వచన మ్మమర్షా కులిత స్వాంతంజేయ, నాతనిం, దొలంగివచ్చి, మదంశమ్మున నుద్భవించిన, యీసరస్వతీ తరంగిణిం గూడి, పెక్కునాళ్ళనుండి వసించి యుంటిని. కావున నిప్పటికేని మ ద్దయితుండు, సద్దయుండై, నాతోడం గూడి జన్నం బొనర్ప నిచ్చగించెనేని, యిచ్చటనే యచ్యుతు నర్చించుంగాత- ఈతావు పావనతయు, రమణీయతయును, నసదృశమ్ము ననిర్వచనీయమ్ము నగుచున్నది.

ఏత త్తరంగిణీ వారికణ వాహి మరు న్నన్నమ్ములై, తీర మహీరుహమ్ములం గ్రుమ్మరు, భృంగమ్ముల నినాదమ్మున నభిమంత్రితమ్ములైన, పువ్వుగుత్తులం దొలంగు మరందమ్ముచేఁ బ్రోక్షితమ్ములై సోమాలింగితమ్ములైన పలాశ శాఖ కుశమ్ముల నిండారి, మాధుర్య ధుర్యమ్ములగు, ఫలనికరమ్ములచేఁ దరువరుల యార్తి నివర్తిల్లంజేయుచు, నీ ప్రదేశమ్ము లెంతయుం బవిత్రమ్ములై, ప్రశంసాపాత్రమ్ము లగుచుండె- మధుకర ప్రకరమ్ములు రథంతర గానమ్మొనర్చుచుండ, జిలుకలు కులుకుచు, శస్త్రమ్ములు, వలుకుచుండ, కోకిలమ్ముల మనోహరోచ్చై ర్గిరమ్ములు ప్రతిగిరమ్ములై, వెలయుచుండ, కాపోతమ్ము వషట్కృతిమ్మై తనరుచుండ, విటప పవిత్ర పాణుల సముపాత్తమ్ములగు పుష్పనికరమ్ములతో ఫుల్ల పల్లవ పావకమ్మున మధంద బిందు సందోహమ్ము,

నిచ్చటి [100] శాఖినివహాంపు సోమాహుతి [101] వేల్పుడు కైవడిం బ్రవర్తిల్లుచుండె".

అంత నట్టి యాపల్కుఁ బోటి మాట లాలించి వసిష్ఠుఁడు, "నన్నియు నెఱింగిన మిన్నవగు నీవిట్లు పల్కుచుండ, నేమనం జెల్లును. సత్యవ్రత క్షేత్ర మహిమాతిశయమ్ము సకల భువన విదితమ్ముగాదే! అది యెట్లన, [102] సుదృక్సంగ

---

(100) శాఖి=వృక్షములు (కొమ్మలుగలవి) శాఖి = వేదశాఖాధ్యయన పరులగు, ఋత్విజులు, అనియును అర్థద్వయమునకు, శ్లిష్టరూపకము, (110) వేల్పుడు=పూజ, (102) సుదృక్=స్త్రీలయొక్క, (పరస్త్రీలయొక్క) సంగ=కూడికయందు, లోలురై = మిక్కిలి ఆసక్తిగలవారై, బ్రహ్మ = బ్రాహ్మణులయొక్క, విత్త=ధనమును, అపహారులు=దొంగిలించినవారు, పాత్రాళికి, పాత్ర = వేశ్యలయొక్క, ఆళికి = పఙ్త్కికి (సమూహమునకు) (లేక) పాత్ర = సురాపానము చేయువారియొక్క, ఆళికి=సమూహమునకు- అనిగాని, మఱియొక పూర్వపదముతోఁగూడని పాధాతువునకుఁ దలుచుగా, మద్యపానార్థకత్వము సుప్రసిద్ధమని యెఱుంగునది — ఉద్ధృత=ఉద్ధరింపఁబడిన, (శిరసావహింపఁబడిన), నాస్తికులు= నాస్తికులు గలవారు, అని నిందార్థములు సుదృక్=విద్వాంసులయొక్క, సంగ=కూడిక, బ్రహ్మవిత్= బ్రహ్మవేత్తలును, తాప = అధ్యాత్మికము, అధిభౌతికము, అధిదైవికము, ననునట్టి, సంసారతాపత్రయమును, హారులు=

లోలురై, బ్రహ్మవిత్త్వాపహారులై పాత్రాళికిం దాతలై, ఉద్ధృత నాస్తికులై మున్నెవ్వరు దూఱువడయుదురో యట్టివారు నైత మేతత్సత్యవ్రత క్షేత్రమ్మధిష్ఠింప నీ పదమ్ముల చేతనే ప్రశస్తమ్ముగా సంస్తుతింపఁబడి మేల్మి నుల్లసిల్లు చుండుదురు' అని పేర్కొనె.

అంత నాపలుకు మించుచుఁబోఁడి యావసిష్ఠుని గరిష్ఠ వచనమ్ము లాలకించియుఁ బ్రియకృతావసానమ్ముచే [103] ధూపాయిత సర్వాంగియై యుండుటం జేసి [104] సంధుక్షిత ప్రతిఘాగ్ని స్వాంతయై, సమ్మతిం దెల్పు ప్రత్యుత్తరం బొసఁగకుండె. పిమ్మట, మ్రొక్కువారి కక్కజంపు తెల్వినిచ్చుచు, సుధీ సముపాస్యయగు నానలువకలువకంటికిం బ్రణమిల్లి, తమ్మిచూలిపట్టి యమ్మయిన మనోరథమ్ముతో డెందమ్ము డిందువడఁ బితామహుని వితానమ్ము తావునకుం గ్రమ్మఱియేఁగె.

ఇది ప్రథమోల్లాసము.

---

హరించువారును, (నివర్తింపఁజేయువారును,) పాత్ర=యోగ్యులైన వారియొక్క, ఆళికి = సమూహమునకు, ఉద్ధృత = హరింపఁబడిన, (ఖండింపఁబడిన,) నాస్తికులు=నాస్తికమతము గలవారు, మిక్కిలి, యాస్తికులు అని స్తుతిపరార్థములు. (103) ధూపాయిత=సంతప్తమైన, (104) సంధుక్షిత=రాజఁబెట్టఁబడిన (రవులుకొనిన) ప్రతిఘ=కోపమను, అగ్ని=అగ్ని కలదై.

— ద్వితీయోల్లాస ప్రారంభము —

అట్లా వసిష్ఠుండేఁగి యావృత్తాంతమెల్ల చతురానననకుం దెలుపఁ బిమ్మట నట్లలుక నొందియున్న యప్పలుకుఁబోటిం దొఱంగియే జన్నంబు సేయ సన్నద్ధుండై యున్న యా చతుర్ముఖుని చిత్తంబు గుర్తెఱింగి ప్రోడలగు నిరాఘారితల కట్టు లా జలజాసనుని సన్నిధిం గూర్చుకొని యిట్లు వాక్రుచ్చిరి. "ఓ సర్వ గీర్వాణ నేతా! విధాతా! మిక్కిలి యుబుక నెవ్వవడ్డ నునువులపువ్వుఁబోఁడి యివ్విధి నేని రానేరదు. కావున సావిత్రిమున్నగుఁ దక్కిన పత్నులతోడం గూడి నీవొనర్పఁ గడంగిన జన్నమ్ము సేయ బూనుట యేతత్సమయ ప్రాప్త కర్తవ్యంబై యున్నయది." యని పాడి తెలుంగు గేలుమోడ్పుతో నెఱింగింప "ఔఁగాక" యని యా యరవిందసంభవుండు నట్లురరీకరించి యా యశ్వమేధాధ్వరం బట్లొనర్ప సమకట్టి నిశ్శంకమ్ముగా సంకల్పించె. అట్లు సంకల్పించి యవ్విధి యయ్యశ్వమేధవిధిం జూడం గౌతూహలమ్ముతో నరుగుదెంచిన వేల్పుఱేండ్లు మున్నగు వారిని యథావిధి గారవింప మేధావులగు భూదేవతా కుంజరుల నియమించె.

అంత నా సురజ్యేష్ఠు నానతి నొందలం బూని యా భూసురప్రకాండు లా సభాసదుల నెల్ల మించు వేడుకతో నంచితమ్ముగా సత్కరించుచుండ నా సురప్రవరుల పరమ సత్కారమ్ములకు నసురవరు లసూయవడి తత్వబోధాదర

మ్మునఁ దిరస్కృతమ్ములగు దురూహమ్ము లుత్తమచిత్తంబు నుండివోలె నత్తమ్మిచూలి సమిద్వారమ్మునుండి తొలంగి పోయిరి. పిమ్మట వారెల్ల నొక్కయెడ గుమిగూడి మంతనమ్మాడి కర్తంబు నిర్ణయించుకొని యయ్యమరప్రవరుల నిరాకరించి యవమానింపనెంచి భీమ దైత్య సైన్యమ్ముతో మేదురంపు దుర మ్మొనర్ప నురవడించిరి. అట్టియెడఁ గార్యాకార్య వివేచన చతురమతి ప్రరోచనుండగు విరోచనుండను దనుజ పుంగవుండు పూర్వగీర్వాణులతో నిట్లు మంచిచెడ్డలు తేటపడం బలికె ''ఆపాత రమణీయమ్మగు కర్జమ్ము జవమ్ముగా ననర్థమ్ము సంధించును. అట్టి యీ పూనిక నుజ్జగింపుఁడు. అనాలోచనకృతమ్మగు పని వమ్మగుట యట్లుండ వహ్నిపాతంబు శలభంబులకు వోలెఁ బ్రలయమ్మును ఘటించును. తమ యలవు నెఱుంగక మిక్కిలి పరికింపని కర్జమ్మునకుం గడంగువారు పెనుజోతి నెత్తనాయత్తపడు నర్భకుండు మాడ్కి దుర్భరవ్యథ నొందుదురు.

ప్రబలులయ్యు నవిచారిత కార్యమ్మునం బ్రవర్తిల్ల నంత గ్రాహంబగు హ్రదమ్మునొందు మదేభంబులట్లు విపదమ్మునొందుదురు. వికల నిజ పక్షశక్తియై పరబలమ్మున విచేష్టించువాఁడు కోకిలపాకమ్ము కాకిమూఁకచేతవలె నాకులపాటొందును.

---

(1) పక్ష=ఱెక్కలయొక్క పక్ష=సహాయులయొక్క (లేక) బలముయొక్క.

తఱుమగాఁ బ్రబలావలంబన సంపన్నుఁడగు దుర్బలు నేని యుల్బణ బలుండు సైతము జయింపనోపఁడు. భాసుర కేసరి దరి దరిఁగానసార సారసమ్ము మదవాసిత కుంజరమ్ము వెకలింప సమర్థమ్ముగునే! శక్తి నెఱుంగక పరునితో స్పర్థించు జడాత్ముఁడు కలశీసూనునిచే జలరాశివోలెఁ గబళీకరింపఁ బడును.

కంటక ద్రుమలగ్నంబగు వసనమ్మునందు బలాకర్షణమ్మునతో మఱియు తునకు నుపాయసాధనీయమ్మగు కార్యమ్ము పట్టిన విక్రమోపక్రమమ్ము పాడిగాదు. తగినవాని నెవ్వానినేని నడుము నవలంబనమ్ముగా నవలంబించి తనపలుకు మొనక తనకుఁదాన ప్రబలవైరిం బరిమార్పఁబూనినచో కుంభావలంబనంబు పొందక జలధ్యాధమ్మునకుం గడంగు వైశ్వానరుండు నోలె వినాశమ్ము తానే వడయును. మఱియును ప్రాజ్ఞాపచారమ్ము, కుజనానుసారమ్ము, ప్రజా ఘూంస, ప్రమత్తైకసక్తి బాలమైత్రి, బలవద్విరోధము, ననునీయాఱును మాఱట మృత్యువులగుట నీతిశాస్త్రమ్ము నిర్వచించుచున్నదని నీతివేత్తలు వాక్రుత్తురు. రాతికి రాతిపాతమ్ముచేతం గైవడి పరస్పర సంఘర్షమ్ము ఘటియించి నీతిమంతు లరాతులకు భంగపాటు వాటిల్లం జేయుదురు.

అంతియకాదు. మఱియు నిది యవధరించునది, హృదయశరీరమ్ముల వికారమ్ము కపటమ్మునను బటమ్మునను గోపనీయమ్ము. అల్పానల్పక లఘుమతియై దానిం బ్రకటించునేని కేవల లాఘవమ్మున నిందితుఁడగును.

అందుచేత సకల దురితహారియు, సృష్టి స్థితి లయకారియు, దైత్య ప్రబలవైరియు, దేవతా పక్షపాతానుసారియు నగు శౌరింగూర్చి సారససంభవుం డొనర్చు నియ్యశ్వమేధమ్ముసమయమ్మున సురలతోడి వైరమ్ము, సంగరమ్ము రేఁద్రిమ్మరులకు, దప్పక యనర్థదాయకమ్ము కావున నిప్పు డొక యనపాయమ్మగు నుపాయమ్ము నాడెందమ్మునకుం దోఁచు చుండెను. ఈ నలువ, తన ప్రధానధర్మపత్నియగు పలుకుఁజెలిని, విడనాడియే జన్న మ్మొనర్పఁ గడఁగినాఁడు. అదియే మొదటి యవజ్ఞయై కుపితయగు నా నలువయింటికలువకంటికి క్రోధ మ్మొధితమ్ముసేయుచు, సురజ్యేష్ఠుని యధ్వరమ్మునకు భంగపాటామెచే సంఘటనీయమ్ము ఇప్పు డిదియే కార్యమ్మును సాధించునట్టి ప్రబలావలంబమైన యుపాయమ్ము."

అని యా విరోచనుండు నుడువ నిదివోలు నని యా వైరోచన వచనమ్ము సముంచితమ్ముగా గ్రహించి యభినందించి దితిజను లరవిందభవ సుందరీ సందర్శనమునకుఁ బయనమ్మై సరస్వతీప్రతీరమ్ముఁ జేరి ద్విజవేషమ్ములు ధరియించి వాగ్దేవి నిట్లు సంస్తుతింపఁ దొడంగిరి. "సదాగమమ్ములెల్ల సదా సన్నుతించు నో పలుకుల యన్నమిన్నా! నీకు జయము జయము. ఏవేళ నే విబుధులకును సద్వరమ్ము లిచ్చి మనుచు నో పరదేవతా! నీకు జయము. శుభోచ్ఛ్రయము. కవిలోక చకోర చంద్రికవగు చతుర్ముఖ పూర్వపుణ్య ఫల పరీపాక స్ఫూర్తిమూర్తీ! నిన్నుం బొడగాంచిన విలోచనమ్ములమృతాస్వాద నిర్వృతిం దేలియాడుచుండును. నీమహానీయ

మహిమ మ్మనిర్వచనీయమ్ము ననన్య లభ్యమ్మునయి విలసిల్లు చుండె."

అని సంస్తుతించు నా మాయాద్విజులకుఁ బ్రసన్నయై యెట్టయెదుటఁ బొడసూపి వాణీదేవి "మీ యాగమన ప్రయోజనమ్మేమి?" అని యడుగ నా మాయయసుర లిట్లు నుడివిరి.

"ఓ మహాదేవీ! కుమతులగు మునులచేఁ బ్రతిబోధితుండై నలువ నిన్నుండొలంగి యుండియే యితర వనితా యుక్తుండై గూడి ప్రతిభ లేకయే కవనమ్మునకువోలె జన్నమ్మునకుం గడంగె. ఇట్టి భవదీయావజ్ఞ కోర్వసివారమై యిదియెల్ల నీకెఱింగించి నీయనుమతి వడసి నీయవల బనంబుననే యా యజుని దురధ్వరమ్మున లేకర్వ ప్రత్యూహమ్ము గావింపఁదలంచి యిట్లు వచ్చితిమి" అని పలుకుచు "నో మహాదేవి! మా యుల్లమ్ముల యుడుకువోయి చల్లవడ నా విరించనుని మఖ భంగమ్ము దృప్తాదిత్యుల ముఖభంగమ్ము పాటిగా వాటిల్లం జేసి మాదుఃఖమ్మెల్ల నడంచినైన నీవ సమర్థురాలవు నర్హురాలవు నయి యుంటివి.

"పతి క్రతు ప్రత్యూహమ్ము నయమ్మెట్లు కరణీయమ్మగును?" అని నీకు శంకింపం బనిలేదు. అక్కటా! ధర్మపత్నివి, సహచరివియు, నగు నిన్ననాదరించి విరించి పున్నెంపు జన్నమ్ము సేయుచున్నను దుర్భర వ్యథా విధాయకమ్ము గావున నది సహింపరాని దగుటం జేసి, మిక్కిలి పుణ్యా ప్రష్ఠులంగూర్చు నుష్ణకిరణుని గాటంపు వేఁడిమి యాతపత్రమ్మునం గైవడి నివారింప నీకుం జెల్లదే".

అని నుడువ నా కపటపు విప్రుల యత్యాగ్రహపు వాక్కు కోప గ్రహ గ్రస్తయైయున్న యా సరస్వతి విని యతికుపితయై మహాహంకారాభరా విష్టయై ప్రజాప్రతి జన్మమ్ము మన్నుసేయం దలంచి మిక్కిలి నైయాత్యమ్ముతో వేగవత్యాఖ్యం బఱంగు నేటి రూపు సూటిగాఁ దాల్చి సహ్యాద్ర్యధిత్యక నుండి యసహ్యజవమ్ముతో నిర్గమించి సముదంచత్తర ఝుర భర రభసమ్మునం బుడమి నెల్లఁ గంపిల్లం జేయుచుఁ శాతాళి నెల్ల నాకళించుచు, జల వలనమ్ములచే నభ్రగర్భంబు నిర్భిన్నంబుసేయుచు, నవిచలమ్ములగు నచలమ్ములం బ్రచలమ్ములం జేయుచు, విలోకమానుల నెల్లం బుచానుల నొనర్చుచు, దిక్కులెల్ల నినం బిక్కటిల్లం జేయుచు, నా సింధురూప సరోజభవ పురంధ్రి, సత్యవ్రత క్షేత్రంబుం గుఱిఁ జేసి యురవడింబర్వె అత్తఱి మత్తిల్లు నగ్గలపు దిగ్గజంబుల గండమండలంబులనుండి దొఱఁగు మదబిందు సందోహమ్ముం జెదరి కిమ్మీరితనీరమ్మై కులగిరి శిఖరాక్రమణ సమయమ్మున సంక్రమించిన వివిధ ధాతు పాంసువుల మాంసలమ్మై యమునా సరస్వతులం గూడియాడిన గంగా ప్రవాహ వ్యామోహమ్ము నావహిల్లఁ జేయుచు, మహావేగ సముత్పాటితమ్ములగు వివిధ విటపి పటలమ్ములం బిక్కటిల్లి యేపు మీఱు క్రొంబువ్వు గుత్తులం దొఱఁగుచున్న మరంద ధారలం జెదరి పెన్వెల్లువల వేగమ్మున నాకృష్టమ్ములగుచు నుర్వీధర కందరమ్ములనుండి నీటంబడి యేఁగుచున్న కంఠీర

వమ్ముల దుర్భగ కంఠనాదమ్మున భీతిల్లిన కళంక న్యంకువుం జక్కంజేయు వ్యాసంగమ్మున నున్న వేళ, తరంగ సంఘాత విదళితమ్మైన చంద్రమండలంబున నుట్టిపడు పీయూషధారా ఝరీవ్యతికరమ్మునం బెంపువడసిన మాధుర్య గాంభీర్య ధుర్యత్వమ్మున నొప్పుగులుకుచు, సలిలోపరి భాగమ్మునం దేలి యాడుచు, వేడివెలుఁగు తేరి భరమ్మునూను తురంగమ్ముల తొఱఁగలించు కాంతిసందోహమ్ము నొందుతఱి ద్విగుణిత విశాల శైవాలపుంజాలంకృతమ్మగుచుఁ, బరిపతనోత్పతనమ్ముల నుల్లసిల్లు కల్లోలమ్ముల మహాఘోషాడంబరమ్మునం జేసి పరికంపితమ్ములగు నిలింపానోకహ శాఖాగ్రమ్ముల నుండి నిప్పతితమ్ములగు పుష్పప్రతతులచే నామ్రేడిత డిండీర ఖండ షండ సాదృశ్యమ్మునం బొల్చుచు, జల మధ్యమ్మున వలమానమ్ములగు వలాహక కులమ్ముల నడుమం గానవచ్చు నక్షత్రములఁ గుండికచే బుష్కర పర్ణాభ్యర్ణమ్మునం బొడసూపు పుండరీక మండలీ భ్రాంతిం బొడమించుచుఁ, బాతాళ మాక్రమించుచు, భూతలమ్మాచమించుచు, త్రివిష్టప మ్మాప్లవించుచు, సప్తరత్నాకరమ్ముల నాశ్రయించుచు, సప్తకులాచలమ్ముల నాకంపించుచు, దిక్చక్రవాళంబు సంచాలించుచు, బ్రహ్మాండంబు సంక్షోభించుచు, దిగ్గజంబుల నుద్వేగించుచు, మహారణ్యమ్ముల నున్మూలించుచు, సరోజబాంధవుగతి నిరోధించుచుఁ, దన్నువీడి యధ్వరంబొనర్చు శతధృతిం బ్రతిషేధించుచు, బ్రపంచమ్ము నిమజ్జించుచుఁ, బ్రళయ వారినిధికి

లజ్జంబొడమించుచుఁ, బలిక్రతుఋత్విజులను తర్జించుచు, గాంచీ నగరిం గబళించుచు, రాజపత్నివోలె ధృత [2]విచిత్రోర్మికయై ఆయోధనమ్మొనర్చు భటపఙ్క్తివోలె [3] వ్యాలోల పరమకరవాలయై [4] అంగరీతివోలె నవగ్రాహ గ్రాహికయై [5] వికృ

---

(2) ఊర్మిక = 1. ఉంగరములు, 2. తరంగములు. (3) వ్యాలోల = కదలియాడుచున్న, పరమ = గొప్పదియగు, కరవాల = ఖడ్గముగలది, పర = గొప్పదియగు, మకర = మొసళ్ళయొక్క, వాల = తోఁకలుకలది. (4) అంగ = అంగదేశముయొక్క, రీతివోలె, అవగ్రాహ = వర్షప్రతిబంధమును, గ్రాహిక = గ్రహించినది, నవ=నూతనములైన, గ్రాహ = నక్రములను, గ్రాహిక = గ్రహించినది. (5) వికృతిక్రతు = వికృతియాగములయొక్క, తతివోలె = సమూహమువలె, ఉత్ = ఉద్భవించిన, చోదకమై = ప్రకృతిభూతమగు యాగసంబంధమైన ధర్మములయొక్క అతిదేశమును విధించు వచనము, గలదియై అని- వికృతియాగపరము. (యావద్ధర్మ విధానముతోఁ గూడిన యాగము, ప్రకృతియాగమనఁబడును. కొన్ని ధర్మములు మాత్రము విధింపఁబడి, తక్కినధర్మములు - మఱియొకదానివి అతిదేశింపఁబడునట్టిది - వికృతియాగమనఁబడును. (ఒకదాని ధర్మములను మఱియొకదాని కతిదేశించుట - చోదకమనఁబడును.) ఉచ్చ = అధికమైన, ఉదకయై = నీరుగలదై, అని - నదీపరము.

తికరితు తతి వోలె నుచ్ఛ్రితకమై [6] ఋక్షవంత నగరివోలె రక్షిత శంబరాడంబరమై, దాశరథి కరుణా ఝురివోలె [7] సమూల కాషంకషి తానుకూల మహాగ శ్రేణియై, కృపణ గృహిణి వోలె (కువలయ భూషితమై) కుజనతవోలె

(6) ఋక్షవంతమనుపట్టణమువలె - రక్షిత=రక్షింపఁబడిన (పొందఁబడిన) శంబర = శంబర అనుపేరుగల, రాక్షసునియొక్క, ఆడంబర = సంరంభముగలదై, అని - ఋక్షవంతనగరీపరము, రక్షిత = రక్షింపఁబడిన (పొందఁబడిన) శంబర = ఉదకముయొక్క, సంరంభముగలదై, అని నదీపరము- (7) సమూలకాషంకషిత = మొదలుతోఁగూడ నశింపఁ జేయఁబడిన, అనుకూల = ఆశ్రితులయొక్క, మహాత్ = గొప్పదియగు, అగః = అపరాధములయొక్క, శ్రేణి = సమూహముగలది - అని, కరుణాఝురిపరము. అనుకూల=కూలసమీపమునందలి,(ఒడ్డుదరినున్న)మహాత్ = పెద్దవియగు, అగ = చెట్లయొక్క, శ్రేణి=పఙ్క్తిగలది, అని, నదీపరము, (8) కృపణ = లుబ్ధునియొక్క, దరిద్రునియొక్క, గృహిణివలె = పత్నివలె, కు = కుత్సితములైన, లోహాది నిర్మితములను, వలయ = కంకణములచేత, భూషితమై = అలంకరింపఁబడినదియై - అని - కృపణ గృహిణీపరము, కువలయ = కలువపువ్వులచేత - అని - నదీపరము-

[9] నవమానిత సత్త్వామర సత్త్వమై, [10] సవేగ గతియయ్యు రాజహంసగతిమై, [11] సవన సమృద్ధియయ్యు వితతాగరాజి

(9) కుజనతవోలె = కుత్సితజన సమూహమువలె, అవమానిత = అవమానింపఁబడిన, (నిందింపఁబడు) సత్త్వా = (సతాం, భావఃసత్త్వా) సజ్జనధర్మములన్ను, అమర = దేవతల యొక్క, సత్త్వ=స్వభావమున్ను, సత్త్వప్రకృతియును, గలది- అని- కుజన సమూహపరము, తామరసానాం, భావః, తామరసత్వం = (పద్మత్వము) సత్ (యోగ్యమైన, (లేక) ఉద్భవిల్లిన) తామరసత్వమ్, సత్త్వామరసత్వమ్, నవ=నూతన ముగా మానిత = పూజింపఁబడిన, సత్త్వామరసత్వముగలదై, అని- నదీపరము- (10) సవేగగతియయ్యు = సత్వరగమన మైనను, రాజహంసయొక్కగతివలె మందగతిమై, అని విరోధము, వేగగమనముతోఁ గూడినదియును, రాజహంసల యొక్క, గతి = సంచారము గలదియు, అని పరిహారము. (లేక) రాజహంసలకు, గతి = ప్రాప్యము, అనిగాని పరి హారము, (11) వన = వృక్షసమూహముయొక్క సమృద్ధి గలదైనను, వితత=విస్తృతమైన, అగ=వృక్షములయొక్క, రాజి = పఙ్క్తియొక్క, లోప=అభావముతోఁగూడినది, అని విరోధము, వన = ఉదకములయొక్క (సమృద్ధితోఁగూడి నదియు) వితతి = విస్తృతమైన, అగ = వృక్షములచేతను, రాజిల=జలజంతువులచేతను, (జలవ్యాళములచేతను,) ఉపా శ్రిత = ఆశ్రయింపఁపడినదియు - అని - పరిహారము-

లోపాశ్రితమై, [12] అప్రపదాన శీలయయ్యు స్వర్ణ స్తోమ పరిపూరిత సకలాశమై, [13] నాగోల్బణ ప్రవాహయయ్యు భూభృదాకర్షణ ప్రవృత్తయై. కంజభవన సవన భంజనరాగవతియై వేగవతి సత్యవ్రత క్షేత్ర సన్నికర్ష ద్రాగవతీర్ణవతి యయ్యె.

అట్ల వతీర్ణవతియై యా వేగవతి స్వవర్జమ్మునగా నిర్ఝరులతో జన్నంపు కర్జమ్మొనర్చుచున్న విరించిం బరితర్జించుచున్న కైవడి యుగాంత పర్జన్య చాతుర్వనం బరిగర్జించె.

---

(12)అప్రపదాన,(న + ప్రదానం, అప్రదానం,) దానాభావమందు, స్వభావము గలదయ్యును,స్వర్ణ = బంగారముయొక్క, స్తోమ = సమూహముచేత, స్వర్ణదానముచేత, పరిపూరిత = నిండింపఁబడిన, సకల = సమస్తజనులయొక్కయు, ఆసయై=ఇచ్ఛలుగలదై, అనివిరోధము - అప్ = ఉదకములయొక్క, ప్రదానము, (శీలముగా, ఫలానభిసంధిపూర్వకప్రవృత్తిగాఁగలదియు,) సు = మిక్కిలి, అర్ణస్తోమ = ఉదకసమూహముచేత, నిండింపఁబడిన సకలదిక్కులుగలదియునని -పరి- (13) అగ = పర్వతములచేత, ఉల్బణ = అతిశయించిన, ప్రవాహముగలది కాకపోయినను, భూభృత్ = పర్వతములయొక్క, ఆకర్షణమందు, ప్రవర్తించినది - అని - విరోధము - నాగ=సర్పములచేత, ఉల్బణ= అతిశయించిన, ప్రవాహముగలదియు, పర్వతాకర్షణప్రవృత్తయు - నని - పరిహారము-

అత్తఱి నద్భుతావహమ్మగు నవ్వేగవతీ గర్జితమ్ము చెవులు చిల్లులువడ హఠాత్తుగా వినిన పితామహ వితానశాలాగతులగు దేవతాధ్యక్షులకును భూదేవతాప్రకాండులకును నావిర్భవిల్లిన భీతి వాచాతీతమ్మయ్యె. సురలెల్లం జెల్లాచెదరై పర్వెడిరి. భూసురజాలమ్మెల్ల హస్తస్రస్తప్రస్తరమై, అస్తస్తుత శస్త్రమ్మై, త్రస్తత్రస్తమై, దుస్స్వర దుఃఖగ్రస్తమయ్యె. [14]అట్లా యుద్వేగా గర్జితమున ధాతృక్రతు వుద్వేగావర్జితము కాఁగా, స్వాహాకార మడంగెను, హాహాకార మావిర్భవిల్లెను. మఱియును వేగవత్యాగమ విద్రుతాశేషమానుషయగు, నా చతుర్ముఖుని వితానశాల, నిక్కమ్ముగా [15]వితానమ్మయ్యెను. అంత నొక్కపెట్ట, నాకస్మికాత్యద్భుత తరంగిణీ భూరితర స్రోతఃపాతమ్మున నతిభీతులై క్రతు దిదృక్షా సమాగతులెల్ల యజమానుండగు సురజ్యేష్ఠు శరణొంది "ఓ పితామహా! మా మొఱ వినుము. ఈ యకాండ ప్రళయ విపత్తునుండి మమ్ముం గాపాడుము. ఒక్కపెట్ట [16]మహీభృత్కట

---

(14) ఉత్ = గొప్ప, వేగా = వేగముగలదియైన, వేగవతీనదియొక్క, (15) వితానము = శూన్యమైనది- వితానం త్రిషు తుచ్ఛకే,, అని- యమర-ని- (16) మహీభృత్ = రాజులయొక్క, కటకమ్ములన్ = సేనానివేశమ్ములను, అని నాగ్న తురంగపరము- మహీభృత్ = పర్వతములయొక్క, కటకమ్ములన్ = నితంబప్రదేశమ్ములను అని- నదీతరంగపరము-

కమ్ములెల్లఁ బెల్లగిల్లం జేయుచు, నురువు గుంపుల నురవ డించుచు, నీ జన్నమ్ము మన్ను సేయుచు, [17]నాగ్నతురంగమ్ములువోలెఁ దటినీ తరంగమ్ములు పైపయిం బర్వుచున్నవి. [18]దీప్ర వాహాగమనమ్మున నిర్వర్తనీయమ్మగు, నీ యధ్వరమ్ము [19]నదీ ప్రవాహాగమనమ్మైన వమ్మును దుమ్మును గాక మానునే" అని కుయ్యిడిరి.

అంత నయ్యార్తరవాక్రంద వార్త వీనులంబడ నా విరించి కలగుండుపడి, కర్తవ్యమ్మెఱుంగక, నిశ్చేష్టుండై, యొక్కింత వడికిం, దేఱి, ప్రణిధానమ్మున, నదియెల్ల, దైత్య దురుక్తి ప్రతిబోధితయై కుపితయగు సరస్వతీ దుష్కృత్యమ్ముగా నెఱింగి, యొక్కింత జింతించి, యొందు గతింగా

---

(17) నాగ్న = నగ్నమతప్రవిష్టులగు జైనులసంబంధములైన తురంగములు- (నగ్నమతప్రవిష్టజైనమతమందు-హింసాసామాన్యము నిషిద్ధమగుటచేత, యాగీయ హింసా నిరోధమందున్న, నాగ్నతురంగప్రవృత్తి యుక్తముగావున నవి యజ్ఞధ్వంసమ్మునఁ బ్రవర్తించును అని తాత్పర్యము) (18) దీప్ర = ప్రకాశమానమగు, వాహ = అశ్వముయొక్క, ఆగమనమ్మున = రాకచేత, (19) దీప్రవాహాగమనాభావమైనచో, అనియు, నదీ = నదియొక్క ప్రవాహముయొక్క, ఆగమనమైనచో = రాకయైనచో- ననియు, నర్థద్వయాభేదము—

నక, యియ్యెడఁ బుండరీకాక్షుఁడే యుండఁ గావలయునని యుద్దండ భక్తిం గడంగి, యిట్లు పొగడందొడంగె.

ఓ సంసార కైరవ రవీ! మురాసురవైరీ! నీ కైంకర్య విఘాత భీత చేతస్కుఁడనై విపత్సాగర తరణముంగోరి, నీ చరణ సరోరుహమ్ములు శరణొందుచుంటిని. ఓ దయామహోదధీ! రమాధవా! మాధవా! నీ పద కుశేశయమ్ములు, స్వాశయమ్మున నాశతో భవ నాశనమ్మున, కాశ్రయించు చుంటిని. ఓ భక్తభవ్య మహానిధీ! మహామహిమావధీ! సదా రక్షితాశ్రిత సుధీ! మధు దానవప్రమాథీ! నా యుధ్వరమ్మునకు, దుర్ధనీ ప్రధ్వంసమ్ము వాటిల్లకుండునట్లు, నీ కటాక్ష వీక్షణమ్మును నా యెడం బ్రక్షేపించుచు మమ్ముం గాపాడుటకు నీ కుంగేల్మోడ్పు నిక్షేపించు చుంటిని. ఆపత్తులనెల్ల రూపడంప, సంపత్తుల నుత్తుంగమ్ముగా నత్తమిల్లం జేయ, లోకభరమెల్ల నురవడిం బరిధరింప, నఘమ్ములం బాపి భక్తుల మనుప, మిక్కిలి, సత్తుమత్తున నుక్కుమిగులు కర్కశులగు రక్కసులం జక్కడ, సచ్చరితంగాపాడ, నోపువాఁడు లోకమ్మున నీకన్న నన్యుండెవ్వండు గలఁడు.

మఱియును, వర్ణత్రయమ్ము [20] సువిద్యంబు, శ్రీమత్స్వైనేద్ధంబునగు నను, స్వవేద వచనమ్మున కర్థద్వయమ్ము

---

(20) వర్ణ=ప్రణవగతమగు, అకారోకారమకారాత్మకమగు నక్షరత్రయము, సువిద్యంబు = సమీచీనజ్ఞాన ప్రదాయకమ్మును, శ్రీమత్స్వైనేద్ధంబు, శ్రీమత్ = శోభాయుక్తమున్ను

వివరించు కైవడి శ్రీమత్స్యేనేద్ధమూర్తివై, శ్రుతుల నుద్ధరించితివి.

ఓ శౌరీ, కూర్మరూపుఁడవై, నీ వే వసుధాభృత్తల్లజమ్ముచే నొందఁబడితివో యద్దాననే, దేవతల నవ [21]సుధాభృత్తల్లజుల నచ్చెరువుగా నొనర్చితివి. [22]క్రోలతం బొంది, నీ

---

స్యేన=(శసల కభేదముచేత, శ్యేన) తెలుపుచేత, సత్వదీప్తిచేత, ఇద్ధంబు = ప్రకాశితము, నగును - అనియును, వర్ణత్రియమ్ము=బ్రాహ్మణక్షత్రియ వైశ్యరూపవర్ణత్రయమును, శ్రీమత్స్యేనేద్ధంబు = శ్రీ = శోభాయుక్తమైన, (సర్వోత్తరమైన,) మత్స్యేన = మత్స్యములకు, ప్రభువుచేత, శ్రేష్ఠమత్స్యమై యవతరించు మహావిష్ణువుచేత, ఇద్ధంబు = ప్రకాశింపఁజేయఁబడినదియు, సువిద్యం, సు=యోగ్యమైన,విద్యం=వేదవిద్యకలదియు, నగును అనియును అర్థద్వయము—

(21) వసుధాభృత్తల్లజము = పర్వతశ్రేష్ఠము- అ వసుధాభృత్తల్లజులన్ = వసుధాభృత్తల్లజములేనివారినిగా, అని విచిత్రము, నవ = నూతనమైన, సుధా = అమృతమును, భృత్ = భరించినవారిలో, తల్లజులన్ = శ్రేష్ఠమైనవారిని- అని- వాస్తవార్థము- (22) క్రోలతన్ = వరాహరూపమును పొంది, ఖండిత = చీల్చివేయఁబడిన, ఉగ్ర = భయంకరుఁడైన, అరి = శత్రువగు హిరణ్యాక్షుఁడను దనుజుఁడుగలవాడై, (అరి=శత్రువరాహముగలదై) ఎవ్వండో కో=ఎవ్వండు లతంగైవడి = లతనువలె, వనరాశినుండి = సముద్రమధ్యమునుండి, (వనసమూహమునుండి)

కన్న నన్యుండెవ్వండొకో, లతంగైవడి, వడిన్ ఖండిలోగ్రా రియై దండి, వనరాశి నుండి, పుడమి నుద్ధరింపం, బండితుం డయ్యె.

ఓ నరహరీ! రూపమ్ముగాలె, నీకార్యమ్ము నాశ్చర్యా వహమ్ము. [23] హిరణ్యవిఖ్యాతు ననష్టాపదు నొనర్చితివి. "[24] కుప్రతిగ్రహుండైనను గర్తవ్యమ్ము నిర్వహించు నేని మిక్కిలి యల్పుండైనను, బరివృద్ధి గాంచును.'' అని, బోధిం చుచు, [25] వామనుండవై, కుప్రతిగ్రహ మ్మొనర్చి పెంపున,

---

(23) హిరణ్యవిఖ్యాతున్ హిరణ్య సువర్ణముచేత విఖ్యాతున్ = ప్రసిద్ధికెక్కినవానిని, అనష్టాపదున్, న + అష్టాపద = బంగారములేనివానిని, ఒనర్చితివి-అని ఆశ్చర్యము, హిరణ్యవిఖ్యాతుఁ, హిరణ్యకశిపుఁడను నామముచేతఁ బ్రసిద్ధుఁడగు వానిని సంహరించి, అనష్ట = నష్టము గాక, ఆపదున్ = ఆపత్తుగలవానిని ఒనర్చితివి- అని వాస్తవార్థము- (24) కుప్రతిగ్రహుండు = కుత్సిత దానములు పట్టువాఁడు, (కు = భూమియొక్క, ప్రతిగ్రహుఁడు, బలిచక్రవర్తివలన, మూఁడడుగులభూమిని దానముగాఁ గొనినవాఁడు- త్రివిక్రముఁడు) అల్పుండైనను = నీచుఁడైనను (పొట్టివాఁడైనను) పరివృద్ధినొందును = అభ్యుదయ మొందును (ముల్లోకముల నాక్రమించుఁ పెంపువడయును) (25) వామనుఁడవై = అల్పుఁడవై, (గుజ్జురూపము దాల్చినవాఁడవై) కుప్రతిగ్రహ

మిన్నుముట్టితివి. వేఁటకాఁడు కోదండమెకంబులంబోలె నో భార్గవా, నీవు దృప్తులగు నవనీభృత్తులఁ బ్రతిగర్జ ద్రక్త పాన మత్త పరశ్వాఖండిత తనులనొనర్చితివి.

ఓ రామా! నీవు [7]బుధానందమ్మునక లంకా రక్షో దక్ష మాహిత శబ్దమ్ము హరించితివి నీపుత్రకులు బుధానంద

---

మ్మొనర్చి = కుత్సితదానమునుబట్టి (మూఁడడుగుల భూమిని గ్రహించి) (26) అవనీభృత్తులన్ = క్షత్రియులను, ప్రతిగర్జత్ = ఎదురుకొని గర్జించుచున్న శత్రువులయొక్క, రక్తపాన = రక్తవిలేపనముచేత, మత్త= మదించిన (మిక్కిలి ప్రకాశమానముగు) పరశు = గండ్రగొడ్డలిచేత, ఆఖండిత = నరకఁబడిన, తనులన్ = శరీరములుగలవారినిగాఁ జేసితివి, అనిభార్గవపక్షము. ప్రతిగర్జత్ = (నిజగర్జితాసహనముచేత, నభిముఖముగా) గర్జనముఁ జేయుచున్న యరణ్యజంతువులయొక్క, రక్తపాన = రక్తముఁద్రావుటచేత, మత్త = మదించిన, పర = గొప్పనియగు, (వేఁటయందు మిక్కిలిశక్తిగల) శ్వ . కుక్కలచేత, ఆఖండిత = ఖండింపఁబడిన, తనులన్ = శరీరములుగలవానినిగాఁ జేసితివి- అని వేఁటకానిపక్షము- (27) ఓశ్రీరామా నీవు, బుధానందమునక = దేవతలనానందపెట్టుటకొఱకే, లంకా = లంకాపట్టణమందలి, రక్షః = రాక్షసులకు, దక్ష = నాయకుఁడైన, రావణుఁడనునట్టి, మా=లక్ష్మి

మ్మున కలంకార క్షోద క్షమాఽహితశబ్దమ్ము త్వత్సుకా వ్యమ్ము, రక్షించిరి.

ఓ బలరామా, నీవు యమున భేదించితివి. నిన్నాశ్రయించి నీ కటాక్ష వీక్షణ పాత్రుండగు వాఁడు, [28]తద్భ్రాతృ భేదన దక్షుండగును-మఱియును దత్పితృభేదన క్షముండునై సుస్థిర స్థితి విరాజిల్లును.

---

స్వరూపురాలగు సీతాదేవికి, అహిత వినుటకును సహింప శక్యముగాని. శబ్దమ్ము = పేరును, హరించితివి = నశింపఁజేసితివి, పేరున్ను వినఁబడకుండునట్లు రావణుని సంహరించితివి- నీపుత్రులు; కుశలవులు, బుధానందమ్మునకున్ = విద్వాంసులయానందముకొఱకు, అలంకార = ఉపమాద్యలంకారములయొక్క, క్షోద = విమర్శనమ్ముర్దమునుగూర్చి, క్షమ = తగినట్టియు, ఆహిత=చక్కగాఁగూర్పఁబడినట్టియు, శబ్దమ్ము = పదములుగల, త్వత్ = నీమహాగుణములను వర్ణించునట్టి, సుకావ్యమ్మున్ = శ్రీమద్రామాయణమహాకావ్యమ్మును రక్షించిరి (28)తత్ = ఆ యమునానదికి, భ్రాతృ= అగ్రజుఁడైన యమునియొక్క, భేదన = నశింపఁజేయుట యందు, దక్షుఁడగును, యమబాధానివర్తకుఁడగును, తత్పితృ= ఆయమునకుఁదండ్రియగు, సూర్యునియొక్క, భేదన భేదించుటయందు సమర్థుఁడై (బ్రహ్మవేత్తసూర్యమండలభేదన ద్వారమున బ్రహ్మలోకమ్ము నొందునని చెప్పఁబడి యుండుటచేత) సుస్థిరస్థితచేత := మోక్షపదప్రాప్తిచేత. విరాజిల్లును.

[29]నీవు కృష్ణుఁడవయ్యు గోపాంగనలయెడ బహూపరక్తుండవై, వారినయనమ్ములం బీతతరుండవై, యర్జున దీప్తి నాపాదించుచు భాసిల్లుదువు, దానం జేసియే కావలయు నిన్ను, [30]విశ్వరూపుండవని లోకము వాకొను.

ఓ [31]త్రియుగ స్వరూపా! కల్కిభగవానుఁడా, నీచేఁ గలి ధ్వంసమ్ము కృతమయ్యెను, కృతమ్ము ప్రకటీకృతమ్ము కాఁగా, ద్విజులు త్రేతం గ్రహింతురు, ఇక్కడ ద్వాపరమ్ము లేదు" అని, ఋగ్రూప చతురాననుం డొసంగిన చతుర సంస్తుతికిఁ బ్రసన్నుఁడై, పన్నగపతిశయనుండు, ఆ జగదేక సేతువు, పురోభాగమ్మునఁ బ్రవహించుచున్న సరస్వతీ (వేగవతీ) ప్రవాహమ్ము నిరోధించుచుండఁ దదభిముఖమ్ముగాఁ జతుర్ముఖ మఖ పరిరక్షణచే నా జగదేకసేతువు భూమ్యాకాశమ్ములంగు మహాసేతువై, ఖ్యాతిగా, శయనించె. ఆ యమ్యంభోవేగమ్మున నధ్వర భంగమ్మగునను భీతిచే నాతురుండగు పద్మసంజాతు

---

(29) కృష్ణుండవయ్యు = నల్లనివాఁడవైనను (కృష్ణ నామముగలవాఁడవును) బహు = మిక్కిలి, ఉప = సమీపమందు, రక్తుండవై = ఎఱ్ఱనివాఁడవై (మిక్కిలి అనురాగము గలవాఁడవై) పీతతరుండవై = మిక్కిలి పచ్చనివాఁడవై (మిక్కిలి త్రాగఁబడినవాఁడవై, మిక్కిలి ఆసక్తితోఁ జూడఁ బడువాఁడవై) అర్జునదీప్తి = తెల్లనికాంతిని (పార్థునకుఁ దేజమును) (30) విశ్వరూప = అనేకవర్ణములు (రంగులు) గలవాఁడు (సర్వజగత్స్వరూపుఁడు)

మనుప, సేతుబంధము బనిచే నిలంబంబగు నని, శ్రీప్రపన్నగా నాసేతువిధాత యట్లు తానే పెనుసేతువై యొప్పారె. పతి గేంద్ర కేసవు ధాన్యక్రము క్రాంతమై యభీతి హేతువగు సేతువై యుండ, నా వేగవతి యతి విచారవతియై యప్పు డా వేగవతి యయ్యె.

మఱియును సందర్శనమ్మునసే యంహస్సమూహమ్ము లెల్ల దుమ్ముసేయుచు నెదుర విరాజిల్లు నా యాతత సేతువుం జూచి యాతనం జెంది, యా వేగవతి వేగ మ్మడంగి మడం గి, నవ్వనసే చవ్వన నాగిపోయెను.

అప్పుడ [32]హరీశము ండల కృత స్థితియు, సగ్రావా ప్త స త్కృతియు, సజలధ్యాకలితమూర్తియు నగు నా సేతువు

(31) త్రియుగ = మూడైన, యుగ = కృత, త్రేతా, ద్వాపరములను యుగములు. ఆవిర్భావ విషయ ములుగాగల, స్వరూపము గలవాడా! కలిధ్వంసమ్ము = పాప భూయిష్ఠమ్లేచ్ఛాది నాశనము, కృతమ్ము=కృతయుగధర్మము, ప్రకాశితమ్ము కాఁగా ప్రకాశింపఁజేయఁబడినది కాఁగా, త్రేతం = అగ్నిత్రయమును, (ఆహవనీయము, దక్షిణాగ్ని, గార్హపత్యము, అనువానిని) ఈవిషయమందు, ద్వాపరమ్ము= సందేహము, లేదు (కృతమ్ము, కృతమ్ము ప్రకటీకృతమ్ము కాఁగా, త్రేతా గ్రహంబు, ద్వాపరమ్ము లేదు - అని యొకానొక చమత్కార స్ఫురణము) (32) హరీశ = కపి శ్రేష్ఠులయొక్క.

నాతత్తాదృశమున్న గ్రమ్మఱ జూచి మహాహ్లా లతిప్రహృష్టులై సాఁగిలి మోడ్పుగేలుతో నాగమసూక్తుల [illegible] శేషభోగి భోగ శయాను విష్ణు సంస్తుతించుచుం బ్రణమిల్లిరి.

"ఓ రమాముఖాబ్జభానువా! సమాశ్రిత [illegible]ధేనువా! ప్రకాశమానమూర్తీ! శుకాది గీత దివ్యకీర్తీ! దయారసైక సింధువా! భయార్తదీన బంధువా! విమోహ దోషహారీ! యథోక్తకారీ! నీకుం బ్రణామమ్ములు. ఓ యనుశ్రవాంత చారీ! జనశ్రమాపహారీ! హితాహితావధారీ! నతాశయానుసారీ! రుచి ఘనానుకారీ! సుహారరత్నధారీ! తమో భయాపహారీ! [2] యథోక్తకారీ! నీకుం గైమోడ్పులు.

ఓ జగదీశ! స్వరీశ ప్రముఖ ముఖాశ గణేశా! మహేశ వందిత చరణారవిందా! హవ వహ హవ [illegible] దివ్యహవ్యగ్రహ

---

మండల = సమూహము చేత, కృత [illegible] చేయం బడిన, స్థితి సత్త్వగలది కాంద [illegible]హారీశ [illegible]ండ [illegible]సూర్యమండ లముంను, కృ[illegible]స్థి[illegible]గ [illegible] - [illegible] [illegible] [illegible]లకు [illegible] ఎత్తై నది) గ్రావ [illegible]చేత (లే ) ప[illegible]ములచేత. [illegible] ప్రపా దం బడిన, సత్ = యోగ్యమైన కృ[illegible] [illegible] [illegible]ది (అగ్ర = ముదుగా, అపా[illegible] = [illegible] దంబను, స[illegible] పూ[illegible] గలది. జలధి = సముద్రము [illegible] [illegible] [illegible] బడిన, మూ[illegible] [illegible]కృ[illegible] గలవ [illegible] [illegible] [illegible] బుధులు కని వారిచేత, విద్వాసులచేత, [illegible] కలిత = ధ్యానము[illegible]మూర్తి గలద)

సఫలీకృత సప్తి సప్తతంతూ! నీకు జయము. జయము. నీ యాశ్రిత దయోదయ మ్మెరికిఁ జెప్పనలవికాదు. [33]పాథస్వినీ జనక పాద పయోరుహుండ వయ్యును దాసుండగు నీరజాసనుని [34]సవనా వనమ్మునకు సరిత్ప్రవాహమ్ము నిరోధించితివి. ఓ పుండరీకాక్షా! తొల్లి తరుణికై [35]బహుముఖ వాహినిం బరిమార్చితివి. ఇత్తఱి నత్తమిల్లిన బత్తిఁ గేలెత్తు దొడ్డబిడ్డనికై బహుముఖవాహిని నడ్డగించితివి. ఓ శతపత్రనేత్రా! నీ పవిత్రమై పాదసూపవిచో నీ చతురాననుం డవిశ్రాంతుండై, యచతురాననుండ కానలయును-ఖమీ! ఓ పుణ్యగీ! అధ్వర హింతుండవగు నిన్నుం గని సైంధవ గయు మృత్య రహింపమ్ము యయ్యె అధిక ప్రతి లాభమున్నచో నల్పహాని కంగీక రింపం జెల్లునను నయోక్తి చిదికి మూడిక వేధోశ్వమేధ

---

(33) పాథస్వినీ = నది. గంగానదికి, జనక = తండ్రి యగు, (జననస్థానమగు) పాదపద్మములు గలవాఁడవైనను (34) సవన = యజ్ఞము యొక్క. అవనమ్మునకు రక్షించుటకు- (35) రామావతారమున భార్యయగు సీతకొఱకు, బహు ముఖ దశముఖుని యొక్క, వాహినిన్ = సేనను. పరిమార్చి తివి. దొడ్డబిడ్డనికై = ప్రశస్తపుత్రుఁడగు, బ్రహ్మ, యజ్ఞ రక్షణకు, బహుముఖవాహినిన్ = బహుముఖ = ఉదకముతో నిండియున్న వాహినిన్ = నదిని, నిరోధించితివి-

మఖ విఘ్న నిరోధమ్మునకు సర్వతోముఖ [36]విఘాతమ్ము ర
రీకరించితివి."

అని యిట్లనేకవిధమ్ములఁ దనివి సనని డెందమ్ములతో
నా నిరాభారి మిన్నలా వెన్నుని సన్నుతించి యారాధించి,
నిరంతర మురారాతి చరణ ధ్యానపరాయణ హృదయార
విందుఁడై యొడలెఱుంగని యావేశంబుతో నున్న పుండరీక
సంభవు సన్నిధానమ్మునకుం జని యీ యత్యద్భు తోదంత
మ్మెల్ల నివేదించి, "యోనసత్యేశా! నీ విష్ణుభక్తి ప్రపత్తి ప్రక్తి
శక్తి ముక్తిపదవి కతిగాఢయై వర్ధిల్లె నీముఖ ప్రత్యాహారోత్స
త్తి పరీహారమ్మునకు నారాయణుండు కరుణామహోదధి స్వ
బంధువగు సింధువు మురంగల ఫణిమణీ దివ్యసుషమా దేదీప్య
మానమగు పర్యంకమ్మునం బవ్వళించె' నని విన్నపమ్ములతోఁ
బ్రశంసింప, నా విశ్వస్రష్ట, యా ఋషిపార్శ్వస్థుల పలుకులు,
శ్రుతులంబర్వ, మహానందమ్మున నిర్వృతుండై లేచి, ముని
ప్రతతియుతుండై, నతి వినతి నుతి శతమ్ములం బ్రతిపద
మ్మొనర్చుచు, మ్రొక్కు లక్కజమ్ముగా నిడుచు, నా నాగ
భోగ పర్యంకతల శయాను నాగమ వాగతీత మహామహిముఁ
బ్రసన్నుం జేసి యామోద పెట్టెను.

---

(36) సర్వతోముఖ - సర్వతోముఖమను పేరుగల
యాగముయొక్క, విఘాతమ్ము విఘ్నము, నాశనము, సర్వ
తోముఖ - ఉదకముయొక్క విఘాతము = నిరోధించుట-
అర్థద్వయాభేదము.

పిమ్మట న బ్రహ్మ యాగమ్మునకా, న మ్మురవైరి యనుమతిం బడసి, మఖలోప భీతి నాపాదిల్లిన తాపమ్ము వోవ నా రమాంపతి క్షితిశకు మఖపూర్తి యొనర్పం గోరుచుండం బ్రామిన్కగమి నుణువు పోల్కిం గొఱంత రవంతయుం లేని మాడ్కిం దురంగమేధాంగమ్ము లెల్లం గడముట్ట నొనర్ప హత్తుకొను సత్తితో ఋత్విక్కు లెల్లరుం బ్రవర్తిల్లిరి.

ఇది ద్వితీయోల్లాసము

(శ్రీ హయగ్రీవ దేవదేవునకు జోహారు)

## ద్వితీయోల్లాస ప్రారంభము

—: సరస్వతి నాహ్వానించుట :—

పరమ పురుషుండట్లు స్వాధ్వర ప్రత్యూహ ప్రశమనంబుసేయ నతిముదితుండై కమలోదితుండు, జగన్మహాభ్యుదయమ్ము భిలషించియుండఁ బ్రాహ్ణమ్మున మహర్షులిట్లు విన్నవించిరి. "ఓ యంబుజసంభవా! వేగవత్యాపగయై, యేఁగుదెంచిన నీ యా ధర్మపత్ని చేతనే యీ యధ్వరమ్ము పూరణీయమ్మయియున్నది ఆమె శుక్తిమతి, పంప, మున్నగు రూపమ్ముల నేడు సప్తాంగులుగా నావిర్భవిల్లి నారాయణానుమతింజేసి యంబునిధి నుపగమించెను. నీ యనుమతియు నొసంగవలయును" అనఁ అంతట "ఓమ్మ"ని పలుక నట్లా తనిచే ననుజ్ఞాతులై వసిష్ఠాది మునివరిష్ఠులు భగవానుఁడగు నా నాగవిభు భోగశయానుని దక్షిణభాగమ్మునఁ బ్రవహించుచున్న యా వేగవతింగాంచి భక్త్యుత్కర్షమ్మునఁ బ్రణమిల్లి యావిరించిమిచు బోణె నిట్లాహ్వానించిరి;

ఓ దేవీ! పాలవెల్లువనుండి సిరియుంబోలె నీయాపగనుండి పగవీడి వేగమ్ము విచ్చేయుము. మా కన్నులకు విందు పండువొనర్చి, మా యెడ నకంపమ్మగు ననుకంప సంఘటియింపుము. ఓ వెన్నుండుగన్నవాని యన్నుమిన్నా! ప్రసన్నవై మమ్ముంగటాక్షించి, మన్నింపుము అలుకం బలుకుమార్పుము. జన్నంపు నెలవు వెలయింపుము. నిఖిలాగమ ప్రవీణుఁడగు సుర వరేణ్యునిచే నీకఖిల తరంగిణీ శిరోమణిత్వమ్మొసంగఁ బడెను."

—: సరస్వతీ సాక్షాత్కారము :—

అని యిట్లు విన్నవించు నా మునిపుంగవుల కుఱంగట నా బంగారుబొజ్జవాని కురంగలోచన రంగురంగు రతనంపు మెఱుంగులు, తుఱంగలించి మేలుతొడవుల వెగ్గలంపు జగ్గు నిగ్గు లగ్గలంబుగా దెసలంబర్వ జరీన నయ్యేటి ఝరినుండి వెలువడి పొడసూపె.

మఱియును, ఒకరప్రకరంపు నాచు గుత్తుల మేచకపు వీచు లపరుచుండఁ, గొప్పచూపు చూపు కెంపు చేపలు క్రేళ్లు ఱుకుచుండ, మొత్తమొత్తని యసుగులు బెడంగు, నిండు మొగ ముర్రంగు, కేలుంగవ మెఱుంగు, విప్పుదమ్ముల దిమ్మనందమ్ము గ్రుమ్మరింపుచుండ, బొడ్డు చెలువు సుడిసోయగమ్ముం గులుకు చుండ, నుబ్బు గుబ్బపాలిండ్లు తమ్మివిందుపొందు పులుంగుగవ డాలు క్రాలఁజేయుచుండ, నప్పలుకు గులుకులాఁడి యయ్యేట నొంచు [1]సెలవు చెలువున నమ్మునితిలకులకు దవ్వుదవ్వులం దోఁచె.

ఇట్లు నమ్మునిపుంగవముల విసితానుసీతి రీతిచే సితజ్యోతి ర్భాతి మేటలతో నలరు జలరుహభవుని నాతి పావన పావనావనికి, సాగరమ్మునకుం దరంగిణియును వోలె నానీతయై తమ్మికంటి కందు నొంది డా కెలని నెలవునం గ్రాలుచుండె.

(1) సెలవు=ఏఱు, నది-

—: బ్రహ్మయజ్ఞము చేయుట :—

కవిప్రవీణునకుం బోలె నా సురగ్రామణి చిరకాంతి తయై సరస [2]సరసయై వెలుంగు సరస్వతిని ముదమ్మునం బొంది చికీర్షితకృతి క్రియకుం గడంగెను.

అంత నాశ్రమోద్దేశంబునుం బోలె [3]మహాచ్ఛవి ప్రవర్గ్యశుచియై భార్గవునకుం బోలె [4]సవృద్ధి కోప సత్త్వ

---

(2) సరస - రాగముతో, గూడినది-అని, వాగ్దేవీ పక్షము. సరస - నవరసములతోఁ గూడినదియు, మృదు మధురమైనదియు-అని - భాషాపరము, కవితావాణీపరము- సరస్వతిని = వాగ్దేవిని, అని - సురగ్రామణి పక్షము-సరస్వతిని = భాషను, కవితావాణిని, అని, కవిప్రవీణ పరము-కృతి=యజ్ఞము యొక్క, క్రియకు - చేయుటకు-అని సురగ్రామణీపక్షము-కృతి కావ్యము యొక్క, క్రియకు=రచనకు-అని, కవిపక్షము- (3) మహత్ - కర్మముచేతను, జ్ఞానాదులచేతను పూజ్యమైనట్టియును, అచ్ఛ - బాహ్యాభ్యంతర శుద్ధమైనట్టియును విప్ర = బ్రాహ్మణులయొక్క సమూహము లోనివారిచేత, శుచి = పవిత్రమైనది అని ఆశ్రమోద్దేశపరము- మహత్ గొప్ప, ఛవి - కాంతిగల, పరమపూజ్యమై విరాజిల్లు, ప్రవర్గ్య = ప్రవర్గ్యమను పేరుగల, యజ్ఞీయకర్మవిశేషముచేత అని-సురగమేఘ పరము- (4) సవృద్ధి=వృద్ధితోఁ గూడిన, కోప - (వైరులైన క్షత్రియులయెడ) క్రోధము యొక్క, సత్త్వ=స్థితిచేత, విశ్రుతుఁడై ప్రసిద్ధిగలవాఁడై, అని భార్గవపరము-సవృద్ధిక-అభివృద్ధితోఁగూడిన, ఉపసత్త్వ =

శ్రుతివితర్దియు స [5]శుభోచ్ఛ్రయ యూప శోభితమ్మగు వేద్యంత
రాళ దేశమ్ము ననుయూపమ్ము నను విరాజిల్లి సాధు మనో

(దీక్ష, దినమునకుఁ బిమ్మటను, సోమాభిషవమునకుం బూర్వమును, చేయఁదగిన, హోమములు, ఉపసదము లనఁబడును, ఉపసదాం, భావః, ఉపసత్త్వ) ఉపసన్నామకహోమభావముచే, విశ్రుతా=గలది-అని-తురంగమేధపరము (5) వేది = బన్నపుటరుగు, అంతరాళదేశ = మధ్యదేశము, స, శుభ = దార్ఢ్యాదిగుణములతోను, ఉచ్ఛ్రయ = ఔన్నత్యముతో డనుఁ గూడిన, యూప యూపస్తంభముచేత, శోభితమ్ము= ప్రకాశింపఁజేయఁబడినది-అని-వేద్యంతరాళపరము-సశుభ = శుభప్రదములగు సుములు మున్నగువానితోఁ గూడినదియు, ఉచ్ఛ=ఉన్నతమైనట్టియు, యయు=అశ్వమేధీయాశ్వముచేత, ఉప=సమీపమున, శోభితము = ప్రకాశింపఁజేయఁబడినది-అని-యూపస్తంభపరము-సాధు = సజ్జనులయొక్క, మనోహృత్ మనస్సుల నాకర్షించునట్టి, యాజ్య యాజ్యలచేత, (అధ్వర్యుఁడు "యజ" అని, ప్రేషనీయఁగా, హోతచేత, బఠింపఁబడు, మంత్రములు, యాజ్యలనఁబడును, అట్టిమంత్రములచేత) ఉజ్జ్వల=ప్రకాశమానములగు, ముఖమ్ములన్ = ఆననములతోఁ, తగు = ఒప్పుచున్న, అని, హోత్రాదులపరము-సాధు=లెస్సగా, మనః = మనస్సులకు, హృద్య = రమ్యమైన, ఆజ్య=ఘృతముచేత, ఉజ్జ్వల-దీప్తమైన, ముఖమ్ములన్ = అగ్రభాగములతో,-అని- అగ్నులపరము

హృద్యాశ్వోక్తస్తవముఖమ్ములం దగు హోత్రాంగముల నగ్ని లను విద్యోతిల్లి సంభయ వాతె సదధిక విరాజి పాత్రావళిదై విభాసిల్లి, [7]స్వామికయ యయ్యు స్వామివృద్ధి హేతువై, [8]వాజి నవ్య శోభయయ్యు నవాజిన వ్యశోభయై నపశుక్రమయయ్యు నపశుక్రమయై, యా యశ్వమేధ

---

(6)సత్ = సజ్జనులచే, అధిక విఖ్యాతిఁ గాంచిన కీర్తిచే, పాత్ర రక్షకుల యొక్క, ఆవళిదై - పంక్తి కలదై - అని - సభయ (భయముతోఁ గూడిన స్త్రీ యొనర్చెడిది) పరము - సదధిక = దక్షతతోఁ గూడిన, పాత్రా = కుండలు మొదలగు పాత్రల యొక్క, ఆవళిగలదియై - అని - అశ్వమేధక్రమపరము (7) సు = సమీచీనమైన, అమిక్షు = మీఁగడ, గలది, స్వామిక్షు + అ, స్వామిక్షయ = స్వామికిగలదె, అనియు, స్వామివృద్ధిహేతువైనదనియు - స్వామిక్షయము గలదైనను, స్వామివృద్ధిహేతువని - విరో (8) వాజి, నవ్యశోభయయ్యు, నట్టిది కాదు - అని విరో - వాజిన = విటుగుయొక్క, వి + అశోభ, వ్యశోభ = శోభగలదియు, నవ నూతనమైన, అజిన = కృష్ణాజినముయొక్క, వ్యశోభ = శోభగలదియునని - పరి - నపశుక్రమయయ్యు నపశుక్రమ, అని - విరో - పశు = అశ్వమేధీయాశ్వముయొక్క, క్రమ (సంచారము) ముతోఁగూడినదియు అప = అపగమైన, శుక్ = దుఃఖముయొక్క, క్రమ = రీతిగలద - అని - పరి -

క్రమము నియతి స ంభారతీకుండయ్యు నంతర్ముఖుండై యజ మానుండైన బ్రహ్మచే మహా భక్త్యుత్కర్షమ్మునం బ్రవర్తితంబయ్యె. అట్టి యాగ జన్మమ్మున మిన్నయగు సద్వాద్యనిచే వేఁగ బడిన యాగాయా హావిస్సు నెల్ల నా విధాత కమలానాథునకు ధ్యానముతో నవిచ్ఛిన్నమ్ముగా సమస్తమ్ము సమర్పించుచుండెను.

అట్లా సమ్మికందు తనదు డెందమ్ము తమ్మికంటియందు దిరమ్ముగాఁ బొందుపఱిచి సమర్పించుచున్న హావిస్సు లేశమ్మును జన్మంపు సాలు నలంకరించి యున్న హాయమేధీయ సత్త న్న త్రోద్దేశ్యభూతాలకు వేల్పులకు బొందక సర్వమ్మును మకుందుండే యందుచుండెను.

— : ఇతర దేవతలు భక్తులాగ్రహించుట :—

ఆ మువంక నాగ్రహా గ్రహగ్రస్తులై వజ్రహస్త వసు రుద్రాదిత్య ప్రభృతి మఖాశులు నిరాశులై యంగారంగమ్మున నసలు లప్పన్నెలకొల్పియున్న వేల్పుమిన్నను గురించి యేతత్రైకాల్యాత వమాన లజ్జమాన దోదూయమాన మానసమ్ములఁ దూలుచు నిట్లని "అక్కటకటా! ఓ నిక్కపు జగంపు టెక్కా! నీవిచ్చు చున్నను భవ్య పు హావ్య మ్ము

---

(9) సభారతీకుండయ్యు = వాక్కులతోఁ గూడిన వాఁడైనను, అంతర్ముఖుండు = వాక్కులేని వాఁడు- అని-విరో, సరస్వతీదేవితోఁ గూడిన వాఁడును, అంతర్ముఖుండు మౌనియైనవాఁడును- అని-పరి-

భాగ్యమ్మున వస్త్రమ్మ, చందురుం డొసంగుచున్నను (చంద్రిక) మొగులు దిమ్ము గ్రమ్మ, వెన్నెలపులుఁగులఁ గ్రైవశ, కాక్ష్యం తయును మమ్మొసఁగకుండెను" అని ముఖ్యశ్రేష్ఠ లోకస్రష్ట యా దేవతా వేదితమ్ము నాకర్ణించి ప్రహృష్టాంతరంగుండై

— ప్రశ్న సమాధానము —

"ఓ వేల్పులారా! పుత్ర పౌత్రా యు రారోగ్యాధిక ధన ధాన్య స్వర్గాపవర్గాదియః ఫలమ్ములఁ గోరు నల్పహృదయులు చపల చిత్తులునగు తనుభృత్తులు మిమ్ము గూర్చి యనుదినంబు శుభ ప్రేక్షులు స్ఫురన్మోక్షాపేక్షులు నగు సాక్షిచక్షుర్దాక్షు లత్యుగ్ర చర్యాదక్షులై సాక్షా న్మధ్వరిం గూర్చి యధ్వరం బుల నారాధింతురు కావున సుస్థిర లక్ష్మీ సాక్షాత్కృతుండగు సారసాక్షువలన నసార సంసార సింధు తరణమ్ము గోరి నేను యజించుచుండుటంజేసి కృపాళుండై సర్వలోకపాలుండును వెన్నుండు మద్దత్త బహు హవిస్తతిని స్వయముగా పరిగ్ర హించుచుండెను. అందువలన నిందు హవిర్జిఘృక్షం బరిత్య జింపుఁడు. లజ్జ నుజ్జగింపుఁడు. పరితాపంబు నిరాకృతంబుం గావించి మేల్మి నొందుఁడు. మఱియు నిది యవధరింపుఁడు. మోక్షాపేక్షులైన నారాయణారాధన పరాయణులచే మోద మ్మున నొసంగంబడు మఖ దివ్యహవ్యమ్ము దదన్య దేవతలు రాజాంతఃపుర నిష్కుట మహీరుహమ్ము లిడు నమూల్యము లగు కుసుమమ్ములను రాజేతరులుంబోలె నెప్పట్లు బొందఁ జాలరు" అని వక్కాణించెను.

—: యాగ నిర్వహణము :—

అంత నిట్టి యూ వాణీప్రాణ నాథునిచే వాక్రుచ్చంబడిన తత్త్వార్థోపదేశమ్ములచే నివృత్తాంహః పదాహంకారులై యఖండల ముఖాఖిల లేఖ ప్రముఖులును స్వస్థచిత్తులై యుండ మేధాగరిష్ఠుండగు నవ్వసిష్ఠుండు తురంగ మేధాభిధాన క్రతు విధానంబు నందలి యాగ హోమాది రూపాంగమ్ములెల్లం గల్పోక్త ప్రకారంబున ననూనానతిరిక్తంబుగా నిరంతరాయంబుగా నిర్వర్తించెను.

అంత నాదంతిగిరివేద్యంతరాళంబున నధ్యగ్ని సుధ్యగ్రసరాభినంద్య విధానుండగు చతురాననుండు నయ్యనంత శయనాను నాద్య పరహంస రసనాకారు నేకాంత నిరంతర భక్తిని ధ్యానించుచుండెను. ఇమ్మెయి నేకవింశ త్యరత్నికంబగు యూపమ్ము యుయూపమ్ము గావింపబడి యుండం బ్రశాస్త్రాదులు శాస్త్రోక్తమ్మున స్వస్వకర్తవ్య కర్మంబులు శర్మప్రదంబుగా నొనర్చిరి.

మఱియును విశ్వక్షితిమార్గమ్ము ననుసరించి యనుసంధిచి శమితృ సజ్ఞపితమ్మగు సప్తవప యశ్వహ్యవిచే నుపాత్తమైయుండ విదితభవ్య స్వాంతుండగు వాణీకాంతుండు సామోదమ్మున దామోదరుం దిరమ్ముగా డెందమ్మునం బొందుపఱుచుచుండ సర్వసుపర్వులు నబహుమానంబుగా వీక్షణపరాయణులై చెన్నారుచుండ మఱియు సహపూర్వకతోం బర్వానం బర్వుచు సంభ్రమించుచు నెల్లరు నుత్ఫుల్ల విలోచనమ్ముల నతులమ్ములగు నుతి నతి ప్రతతులం ప్రతిపదమ్ము

రమాపతి సంస్మృతి వాక్ఛత కోలాహలం బంబర తలంబుం
గబళింప వపా హోమ దిదృక్షా కుతూహల పరాయణులై
యుండ, నధ్వర్యుండు 'యజ'అని ప్రేష నీయ హోత యాజ్యం
బఠించుచుండ శ్రోత యుచ్చై స్స్వరంబున వషట్కారంబు
సేయుచుండ, స్థిర హరి ధ్యానా వధానా దరపరుండయియున్న
విరించి త్యాగమ్మొనర్చుచుండ నౌత్తర వేదికాగ్ని సవిధ
మ్మధిష్ఠించి వసిష్ఠుండు, స్వయమ్ముగా జుహూముఖ సము
పాత్తంబగు ఘృతసంసిక్త వప నూటిగా నయ్యగ్నిని వేల్చెను.

ఇట్లా వాగ్విభుండు యథావిధిగా వపా హవనమ్ము
నివ్వటిల్లంజేయ నెల్లరును నిర్వ్యాజపడి చూచుచుండఁగా
న య్యగ్ని కుండంబునుండి, నిరుపమాన ప్రభా దేదీప్యమానం
బగు విమానరాజం బొకం డచ్యుతు చక్షుస్సునుండి యరుణ
బింబంబువోలె వెల్వడియె.

అత్తఱిఁ, ప్రకృత క్రతువువోలె, [10]స సుమనో రాజీ
వాసనమ్మగు పవమానమ్మువీచె. దక్ష నృప హర్యక్ష రక్షి
తమ్ములగు పురమ్ములుమాడ్కి [11]నవ ప్రసాదమ్ములై దెసలు

(10) ససుమనః=దేవతలతోఁగూడిన, రాజీవాసన=బ్రహ్మగలది, (క్రతుపరము) సుమనః=పువ్వులయొక్క రాజీ=పఙ్క్తియొక్క, వాసన=పరిమళముగలది (పవమానపరము)
(11) వప్ర = ప్రాకారములయొక్క, సాద=కార్శ్యము, న=లేనివి, వప్రసాదములేని (బలమైన వప్రములుగలవి) నవ = నూతనమైన, ప్రసాద = నిర్మలత్వముగలవి-అనియు-

తేజరిల్లె. సుభట పటలమ్ము కైవడి సుర యానతమ్ము [12]బహుళాస్యాడంబరమై విలసిల్లె. విద్వద్విభు సభవోళి [13]విజృంభిత వాద్యారవమ్మై మిన్ను చెన్నుమీఱె. వర్షారంభమ్ము చాడ్పునఁ బద్మసంభవాధ్వరభువి [14]అభ్రచ్యుతమ్ములగు ఘనపుష్ప ప్రవర్షమ్ములచే సురభిళమ్మయి సాటిలేని సోయగమ్మున నీటుగుల్కె.

అంత నంతర్విమానమ్మునఁ బ్రణమిల్లు భక్తజనమ్ముపై నానంద ప్రవాహమ్ముం జిమ్ముచు నీలమేఘమ్ము డాలు గ్రమ్ము మేని చక్కందనమ్ముతో నవాఙ్మనస గోచర మహా మహిమమ్ముతో మేల్మి పొల్పు నిండారు మెండు డెండఁబుతోఁ జెన్నుమీఱియున్న యావెన్నుని గన్నులపండువుగాఁ గాంచి వేల్పుఱేండ్లతో నా నల్వ మహానంద పారావారోల్లోల కల్లోల మాలికా డోలికలం దూఁగియాడుచుండె.

మఱియును బాలకడలి వెల్లువం బవ్వళించు తఱిం జిక్కిన యక్కజంపు నురువుతునుక లనం జెన్నుగుల్కుచు

---

(12) బహుళ = అధికమైన, అసి = కత్తులయొక్క, బహు=అధికమైన. లాస్య = నర్తనములయొక్క, అనియు- (13) వాది = వాక్యార్థములుచేయువారియొక్క, వాద్య= మంగళవాద్యములయొక్క, (14) అభ్ర = ఆకసమునుండి, అభ్ర = మేఘములనుండి, ఘన=గొప్ప, పుష్ప = పువ్వులయొక్క, ఘనపుష్ప = ఉదకముయొక్క-అనియు-

మొక్కలంపు దోసంగుల వెస గసిమసంగు మేలు గోఱుబాఱు డాలుం జిఱుఱు, చిఱుఱు పూసనేస లన, వాసికెక్క, తనయందుం బొడమిన వేల్పుటేఱుం, బుడమియు, మరందపరాగమ్ముల రీతి నొంద, నొప్పు నడుగుందమ్ముల యందంబు చూపఱ చూడ్కుల నానంద సముద్రమ్మున మునకలు వెట్టింప "నిది యలరువిలుకాని సోయగంపు టంపపొదుల గవయే. అందువలననే దీని చెంగట నడుగు నెపమ్మున [15]నాళీకమ్ము గ్రాలుచుండె. ఇది యళీకమ్ముగాదు. నిక్కమ్ము" యన నక్కజంపు గనుముక్కువ నెఱ్ఱొక్కల్పు చక్కని పిక్కలు నుక్కుమీఱుచుండ, నపరంజి చేలఁ గెంపు డాలు నేలి, మేలి మొలనూలి తెఱఁగంటి దారరాల మిసిమి పెంపునొసఁగ, నెసఁగు కప్పు మించు సౌరు తీరు, త్రేతలు మునుకలువెట్టు న త్తతిఁ గ్రమ్మిన చెందిరంపు టెఱ్ఱడాలు ప్రీలు, జమున దొఱవు నీరుబాఱు ముఱువు దొరయ, నలరు తొడలబెడంగు లడరుచుండ, సన్నదనంబునం బీతాంబరంబగు నెన్నడుము పొత్తునత్త, నిదియు పోలునని, హొత్తుకొల్పఁబడి ఖ్యాతికెక్కు పీతాంబరంబు మేలుసేఁత రీతిం దెలుపుచు, నుల్లసిల్లుచుండఁ గాంచీమధ్యంబుం గమలాక్షుం డలంకరించె. కమలాక్షు మధ్యంబుం గాంచి యలంకరించె. దానం జేసి యొండొరు భూషణ భూష్య భావంబు నోలె నాధారా ధేయ భావమ్మును సాధారణమ్మ యని బుధులెన్నుచుండఁ గాంచి నిరుపమానప్రభ న్విభాసిల్లుచుండె.

---

(15) నాళీక=పద్మము, నాళీక=బాణము - అనియర్థ-

జగమ్ముల నెల్ల గర్భమ్మునం దాల్చుటంజేసి వానికిం బిత యయినను దనకుం బ్రామిన్కుఁ గొనలు పాదుకొల్పుమాతృత్వమ్ము నగౌణమ్ముగానే వాటిల్లంజేయు చిన్నిబొజ్జ యెన్నికం బన్నుకొల్పుచుండ, వేఁడివెలుంగు పొందున నందమ్మునొందు పుష్కరపుజంట యెందునంబోడమె నట్టి లోతుబొడ్డు ఖ్యాతి నాతతమ్ముగా పదుకొల్పుచుండ, నమృతకరుని సోదరియై సువృత్తయై పద్మరాగరుచిరయై గుణహృద్యయై యుల్లసిల్లు మౌక్తికమాల యిందిరాసుందరియు నోవలె నురమ్మునఁ గరమ్ము మెఱయుచుండఁ, దన్ను బ్రింగునది యన్న పగం బోలెఁ దానును బాహుపన్నగమ్ము గ్రసించి యున్న కేయూరంపు మిన్నుమానికమ్ము చదురు తనకు మనికి యయ్యె నన్న యుబ్బునంబోలెఁ బూనంబడి యనూనంపు సొగసు లీనుచుండఁ, దార తరళ ముక్తా హార స్మేర సుషమా నుషక్తమ్మగు పేరుటురమ్మునఁ ద్రచ్చుతటి నుచ్చలించు తరఁగల తోడి పాలకడలిం బొడకెంచుచున్న భాతిఁ దోఁచి కౌస్తుభమ్ము నేస్తం బొంది సంస్తుతి కెక్కించుచుండ, దండికుండలమ్ములం గ్రాలు పచ్చరాల డాలు మెఱుంగులు నిండుకొను సోయగపు మోము శైవాలాలంకృతమ్మగు రాజీవమ్ము మాడ్కిఁ జూపఱు డెందమ్ముల నాము గోముబ్రామి యొప్పుగుల్కుచుండ, విచ్చుదమ్ములని తుమ్మెదలదిమ్ము కన్నుల పయింబడక యుండునట్లు కాఁపు వెట్టిన కాంచనంపు మవ్వంపు బువ్వువోలెఁ దోరంపు సొగసు లెసఁగు ముక్కు వన్నె మీఱి

యెన్నికం గూర్చుచుండ, శౌరి నన్నుంబూనెనని విష్ణువీఁగు తలిఁకొండపై నీరసమ్మున నాదలం గేరు మేరువుం బలె జారు మణికిరీటమ్ము నిస్తులాస్తోక ప్రభ న్విస్తరించుచుండ, సాటిలేని నీఁయిలొల్కు నా శర దరవింద ధవళాక్షుఁ బరిసర స్ఫుర దిందిరా సుందరీ తిలకు, వరదుని, దంతి భూధర వరమ్మున గని, దంభోళిధర ముఖ సుర పరివృఢులు ప్రణమిల్లుచు నుల్లసిల్లు చుండిరి.

మఱియును నిలింపు లెల్లరు న మ్మొకుందు నానంద భర తుందిలమ్ములగు డెందంబులతో విప్పారు కన్నులం దృప్తిసనక సారెసారెకుం బ్రణమిల్లుచుం జూచుచు నిట్లు శ్లాఘిల్లసాగిరి. "ఓ యచ్యుతా! చెడుగుదారిం బడద్రోయు, పొగరు టింద్రియాశ్వంబుల గట్టివైవ దిట్టలగు యోగిపుంగవులు గట్టిడెందంపు మనికిపట్టు నందలి నెత్తమ్మి యందు మేలిహృదయంబులం బరికింపం బరికింప నెట్టకేనిం బట్టువడనట్టి నిన్ను మా పెక్కుపుట్టువుల పున్నెమ్ముల కలిమి బలిమి నిట్టి యీ యలంతి దృష్టులం గంటిమి.'

"ఓ మేలిదేవరా! హోతలు కల్పోక్త ప్రకారమ్మున జన్నమ్ముల వహ్ని వ్రేల్చిన యాజ్య చరు పురోడాశాది హవిస్సుల నీ ముఖమ్ము గైకొనుచున్నది. అందువలన నాముఖమ్మునం బొడమిన వహ్నియును దన యుపాదాన కారణమ్మువనుండి యీ హుతాశనత్వముం బొందెను. ఉపాదానకారణ గుణములు కార్యమ్మున సంక్రమించుట వేదశాస్త్ర సుప్రసిద్ధమ్ముగదా! ఓ నరహరీ! నీవును మహా యోగిహృత్స్థులు

వోలె నిత్యజ్ఞాన నిత్యతృప్తత్వమ్ముల, గుహల విహరింతువు. అహరహమ్ము క్షుద్ర నిద్రాహారంబులఁ బరిత్యజింతువు. [16] కృశాను మధ్యమ్మున నిచ్చలమ్ముగా విభాసిల్లుదువు. కూర్మి గలవారి ననుకరించుటయునొకానొక మహాత్మధర్మమ్ముగదా!"

"సువర్ణ విరాజమానయు సుమనోంచితయు నిరూఢ కల్యాణగుణయు నిత్యాఽనపాయినియు ననన్య లగ్న మనస్కయు నగు త్రయి, ఓ నామపవిత్రిత జగత్త్రితయా! యీ శ్రీదయిత కైవడి నీయెడం బ్రేమిల్లుచున్నది. ఓ యఘవిఘసనా! నే నమోఘ సంకల్పుఁడ నని యెల్లరమాడ్కి నీకును గర్వపడఁ జెల్లదు. ఎన్ని తెఱంగుల నేనిం బ్రయత్నింతువు గాక, నీకుసాటియగు మేటిం బడయనేర్తువే? నీకును దుర్లభ మిట్టిది యున్నదియే గదా! జగదేక రక్షణ దక్షుఁడవు నీ వేడ! జరద్గజ మేడ! మింట మంటలంటు జుట్టుకైదు వేడ? పస లేని నీరసపు మొసలియేడ! అక్కజమ్ముగా గ్రక్కునం జని బక్కజిక్కిన క్కరికి నిప్పులంగ్రక్కు చక్రమ్మున వక్ర నక్రమ్ముం జక్కాడితివి. మహాత్ము లాశ్రితుల నిమిత్తమ్మున నాత్మగౌరవహానిం బాటిసేయక వీటిబుత్తురుగదా! ఓ ముజ్జగమ్ముల యెకిమీఁడా! నీవు సంసార తాపమ్ములెల్ల రూపుమాపి యేపుగూర్చు చల్లని యుల్లంబున విరాజిల్లువాఁడవు. నీ డెందపుం గదువగు చందురుండు మంచి మంచు నెంచు

(16) కృశాను=అగ్నియొక్క, మధ్య=అంతర్భాగమున, కృశ=సన్నమైన, అణు=సూక్ష్మమైన, మధ్యా=నడుముచే,

మించుల మించుట దీనికిం దారకాణ మగుచున్న దంచు నంచితమ్ముగా వచించుచుంటిమి, ఎంచం గారణ గుణమ్ములు కార్యమ్మున సంక్రమించుఁగదా!"

"ఓ పుష్కరాక్షా! నీ బొడ్డునకుం [17]బుష్కరమ్ములు రెండు బిడ్డలైరి. అందొక్కదానిని సవిత యధిష్ఠించె. మఱి యొక్కదానినిఁ బితామహుం డధిష్ఠించె నని ప్రాఁబల్కుల ప్రమాణమ్మునం బల్కుదురు. ఇది కడుంగడు విచిత్రమ్ము గదా!"

"నీ బొడ్డునఁ బుష్కరమ్ములు రెండు ద్భవిల్లెనం[18]దొక దానిని సవిత పొందె. రెండవదానఁ బితామహుఁడు పుట్టి దాని నధిష్ఠించె నిదియుం జిత్రము. మఱియును నీ బొడ్డునకు బిడ్డలైన పుష్కరములలో నొక [19]దానిని రాగమ్ముతో

---

(17) పుష్కర=1. ఆకాశము, 2. పద్మము, ఒక్క దానిని=ఆకాశమును, సవిత = సూర్యుఁడు, 2. కనినవాఁడు, జనకుఁడు, రెండవదాని=పద్మమును, పితామహుఁడు=బ్రహ్మ, 2. తాత, (తండ్రితండ్రి) (18) ఒకదానిని = ఆకాశమును, రెండవదానన్=పద్మమునందు- (19) ఒకదానిని = ఆకాశమును, రాగమ్ముతో = 1. ఉదయకాలరక్తిమతో (ఎఱుపుతో) గూడినవాఁడై, 2. ప్రేమతో (మోహముతో) రెండవదానిన్=పద్మమునుగూర్చి, ప్రియపడన్=ప్రియుఁడై యుండఁగా, దానిన్=ఆపద్మమును, పితామహుఁడు= 1. తాత, 2. బ్రహ్మ-

సవిత పొంది విరాజిల్లి రెండవదానిఁ బ్రియపడ దానిం బితామహుండధిష్ఠించె నిది విచిత్రమ్ము."

"మఱియును నీ బొడ్డునకుఁ బొడమిన నొకపుష్కరపు బిడ్డను రక్తుఁడై సవిత పొందుగూడి తేజరిల్లి [20] విరక్తుఁడై రెండవ పుష్కరపుబిడ్డ నుల్లసిల్లఁజేసి ప్రియుండుగాఁగా, దానిం బితామహుండధిష్ఠించి ప్రియయగు మాటల బోటిం గూడి నీటుగా సాటిమీఱె నిది చిత్రవిచిత్రమ్ము."

'మఱియును నీ పొక్కిటికిం బుట్టిన పుష్కరమ్ములను పేరిటి బిడ్డలలో [21] నొకదానిని రక్తుఁడై సవిత పొందుగూడి వెలుఁగొంది రెండవదానికిం బ్రియుఁడై యలరించి విరక్తిం

---

(20) విరక్తుఁడై =1. వైరాగ్యము గలవాఁడై, 2. పోయిన ఉదయరాగముగలవాఁడై (ఎఱుపులేనివాఁడై) రెండవపుష్కరపు బిడ్డన్=పద్మమును, దానిన్=ఆపద్మమును, మాటలబోటి=ప్రియవచనములుపల్కి మోహింపఁజేయుస్త్రీ 2. సరస్వతీదేవి- (21) ఒకదానిని = ఆకాశమును, రెండవదానికి=పద్మమునకు, ప్రియుండై=భర్తయై, అలరించి=తేజరిల్లఁజేసి, విరక్తిఁజెంది=1. వైరాగ్యమునొంది, 2. ఉదయకాలపు ఎఱుపులేనివాఁడై, ఉగ్రుఁడై=1. భయంకరుఁడై, 2. మాధ్యాహ్నికపు వేఁడిమిగలవాఁడై, రక్తిన్=1. రాగమును (ప్రేమను) 3. సాంధ్యరాగమును (సాయంసంధ్యాకాలపు ఎఱుపును) బొంది, రెంటికిన్=మొదటిదగు ఆకాశమునకును, రెండవదగు, పద్మమునకును-

జెంది, యుగ్రుండై మరల రక్తంజెంది రెంటికిం గాంతి వాపె నిది చిత్రాతిచిత్రమ్ము."

"మఱియును నీ బొడ్డుబిడ్డలగు పుష్కరమ్ములలో [22] నొకటి సవిత కరమ్మువట్టి కూర్మితోడం గెరచుండ దానిం బితామహుండు పొంది, మఱియొక ప్రాఁబల్కుమిన్న నుడువుల పడంతిం గూడి యీడులేని ప్రోడయై వాసి కెక్కె. ఇది చిత్రాతి చిత్రమ్ముగదా! ఓ పుండరీకాక్షా! తొల్లి నీ చక్షువున్న సహస్రరశ్మి తానుద్భవిల్లుటఁ దలంచి యే కావలయు, నాత్మ జనక సాదృశ్య బంధువగు పుండరీకమ్మునకు బంధువై మెండు కూర్మితో నిండియుండె." ఇదిమిక్కిలి యుచితమ్ము.

"ఓ శ్రీహరీ! నీ పదమ్ములనుండి భూమియును మందాకినియును నుద్భవిల్లినవి. అందు మొదటిది ఫణీంద్ర శిరోభూషణమ్మయ్యెను. రెండవది ఆ ఫణీంద్రభూషణ శిరోభూషణమ్మయ్యెను. మహోత్కర్షమ్ము లుత్తరోత్తరోత్కృష్ట

(22) ఒకటి=పద్మము, సవితకరమ్మువట్టి=1. జనకుని పాణిగ్రహించి, 2. సూర్యుని కిరణములు వ్యాపించి, సూర్య కిరణములనుబొంది, దానిన్ =ఆపద్మమును, 2. బిడ్డను, పితామహుండు = 1. తాత, 2. బ్రహ్మ, పాఁబల్కుమిన్న= 1. ప్రశస్తమగు వేదము, 2. ప్రాఁతమాటలుపల్కు ప్రశస్తాంగన- నుడువులపడఁతి = మాటలునేర్చినస్త్రీ, 2. సరస్వతి.

మ్ములై యొప్పుచుండుం గదా! అని" యిట్లా విబుధులచే నభిష్టుతుండై కరివరదుండగు నా కరిగిరి వరద దేవుండు, నిజ పాదారవిందంబుల దన డెందమ్మునం దిల్లం బొందుకొల్పి యథావిధిగా న వ్వధిచే వేల్వంబడిన యాజ్య పురోడాశాది హవిస్సు లెల్ల నాస్వాదించుచు భర్మ విమాన హర్మ్య మధ్యమ్మున, నుదయ మహీధరమ్మున భాస్వంతుండు వోలె రోచిష్మంతుండయ్యెను.

ఇట్లు కరిగిరి వర శిఖరోత్తర వేది మధ్యమ్మున నుద్భవించి యత్యద్భుతమ్ముగా దేదీప్యమానమ్మగు విమాన వరమ్ము నధిష్ఠించి, కనక కిరీట ఖచితమ్ములగు నింద్రనీల మణి శకలమ్ముల రుచిర కిరణ పరికర విసరణమ్మున మసృణిత మ్మగుచు లలిత సిత మందస్మితమ్మునకు దివ్య సదనమ్మయిన వదనమ్ము యమునం గూడిన చదలేటి తేటనీటి సోనం బోడమి, యలరు విచ్చు మెచ్చవచ్చు పొందమ్మికి సాటివచ్చి నీటుసూప, మింట నున్న జంటి వేవెలుంగు చలివెలుంగులకుం గేలం గీలించిన వలమురి గుదుసుకైదువుల మేలువెలుంగు మించు నివ్వాళిం గూర్చుచు మించె.

మఱియు, నక్కునం జక్కనగు కెంపుమానికంపు నడిమిం గనుపట్టు లచ్చిరూపు చాయం, జూచువారు "రాత నాతిం దెప్పించు నేర్పు తొల్లి వింటిమి యద్దియిప్పుడు కంటం గనుచుంటి" మని రిచ్చవడి హెచ్చి పొగడ ఱేకుల పేరిటి వేయిపడగల బెడంగారు తమ్మికాడ పాంప రేని మనికిపట్టు

పుట్టంబోలు బొడ్డు రూపున నేపారు లోతు నూత మునింగిన చూపులు మరలఁ దేలి చనుదేరఁగోరి, మిక్కుటంపు జతనం బొనర్చు మేల్మి చూపఱం జూచి మొలకలెత్తిన చిఱునగవునం గులుకుచు, ముందటి బమ్మ పన్నంబోవు జగమ్ములకై వడిం జూడ, జగమ్ములు నిండియున్న పొట్టం బ్రవేశించుచుండ, నాతని మేలినూపునకు నేపుగా దారి సూపంగా నిడిన పెన్దిపంపు బారుల మాడ్కిఁ జూపట్టు మొలనూలి తోడవునం దాఁపఁబడిన కెంపురాగంపు బంతులు చెంతల నంతరమ్మున నంతట నెంతయు వెలుంగుం గూర్చె.

అప్పుడు సంతసమ్మున మంటపుకెక్కి శరణ వరణ, పరాయణమ్ముగు ప్రాణి శ్రేణికి, మేలి తావునిడు నరుదు బిరుదులువోలె, మంజు మంజీరమ్ములు శింజితమ్ముల నెల్ల పజ, రంజిల్లం జేయం జెలంగుచు, నీటిప్రోవు మేటికెని, నడుగుకంటి దంటకును, సాటిలేని బోటులం గూర్చి మ్రొక్కువారి కెక్కువ మక్కువ స్రుక్కుటెల్లఁదీర్చి, గ్రక్కున నుక్కు పిక్కటిల్లం జక్కఁజేయు బెడంగు టక్కుగుందమ్ముల నాలోకమాన లోక విలోకన చంచరీక సంచయమ్ముల నాకర్షించుచు మించె.

అప్లు మిసిమి నెసఁగి వననిధివోలె [23] వనమాలాలంకృతియు భాసమాన బహువిధ రత్నోర్మికా రోచియు నయి

---

(23) వనమాల=1. వృక్షపఙ్త్తియను 2. వైజయంతియను, అలంకృతి = అలంకారాలముగలది- రత్నోర్మికా= 1. రత్నములయొక్కయు, తరంగములయొక్కయు, 2. రత్నఖచితములగు ఉంగరములయొక్క-

సుగ్రీవుఁడువోలె [24]నంగదసంగతివిభ్రాజియు హరిమండలాంతర విభాసియునయి, శ్రోత్రియుఁడువోలె [25]శ్రుత్యంతావగాహి దృష్టియు పాలిత బ్రహ్మయజ్ఞవిధియు నయి, కాలమేఘమ్మువోలెఁ గల్లోలినీ వల్లభ గృహీత [26]కమలానుషంగియు సత్వర సఫలిత కృచ్ఛ్ర కృషి సేవ్యానందియు నయి, మహోద్యానమ్మువోలె, [27]పుష్పవదక్ష విరాజియు మంజులతా

(24) అంగద=1. అంగదునియొక్క, 2. కేయూరములయొక్క- హరిమండల=1. వానరసమూహముయొక్క, 2. సూర్యమండలముయొక్క, (25) శ్రుత్యంత = వేదాంతములను, అవగాహి = పొందిన, దృష్టి=జ్ఞానముగలవాఁడు, 2. కర్ణాంతవ్యాప్తలోచనుఁడు - బ్రహ్మయజ్ఞ=1. దైనందిన వేదావృత్తిరూపమైన, 2. బ్రహ్మయొక్క యజ్ఞమనునట్టి- (26) కమల = 1. ఉదకము, 2. కమలా=లక్ష్మి- సత్వర= 1. తొందరతోఁ గూడునట్లు, సఫలిత = ఫలయుక్తముగాఁ చేయఁబడిన, కృచ్ఛ్రకృషి = కష్టమగు వ్యవసాయముగల, సేవి = వ్యవసాయదారులను- 2. సత్వ = సత్వగుణమందు, రస=ఆసక్తిచేత, ఫలిత=ఫలించిన, కృచ్ఛ్ర కృషి=కష్టమగు తపఃకృత్యముగల, సేవి = భక్తులను - (27) పుష్పవదక్ష = 1. పుష్పములుగల అక్షవృక్షములచేత (విభీతక వృక్షములచేత) 2. పుష్పవత్=చంద్రసూర్యులను, అక్షి= నేత్రములు గలవాఁడు- 1. మంజు=రమ్యమైన, లతా = లతలయొక్క, మాల=పఙ్క్తిగల, ఛాయా=నీడచేత, 2. మంజుల=రమ్యమైన, తామాలవృక్షసంబంధియగు, ఛాయా = కాంతిచేత-

మాల చ్ఛాయా మనోహారియు నయి, భాస్వంతోండునై
28 గిరీశ శిరోధృత పాదచ్ఛాయియు అసదృక్షత్వ స్పద తేజో
విస్ఫూర్తియు, నయి విరాజిల్లె.

మఱియు, 29 మందారాతి గర్వ హార దాన కారి యయ్యు నమందారాతి గర్వ హారదాన కారియై, 30 పంకజ నాభాఖ్యాతి కలనా ప్రకటిత ఖ్యాతి యయ్యు నపంక జ నాభాఖ్యాతి కలనా ప్రకటిత ఖ్యాతియై, 31 గజేశో పాసి

(28) గిరీశ=పర్వతశ్రేష్ఠములయొక్క, శిఖరములచేత, పాద=కిరణములయొక్క, 2. గిరీశ=శివునియొక్క, శిరస్సుచేత, పాద=చరణములయొక్క, అసత్ = అసత్కల్పమైన, (లేనట్లే అయిన,) ఋక్షత్వ = నక్షత్రములు గలుగుటకు, 2, అసదృక్షత్వ = అసదృగత్వమునకు (29) మందార=కల్పవృక్షముయొక్క, అతిగర్వ=అధికగర్వమును, హార=హరించునట్టి. దాన = వితరణమును, కారి = చేయువాఁడును, అమంద = అధికులగు, అరాతి = శత్రువులయొక్క, గర్వ= గర్వమును, హార = నశింపఁజేయు, దాన = ఖండనమును, కారిచేయువాఁడును - అని - పరిహారము - (30) పంకజ నాభుఁడను పేరుయొక్క సంబంధముచేత, అపంక = పాప రహితులగు, జన = జనులకు, ఆభ = కాంతిని, ఖ్యాతి= ప్రసిద్ధిని, కలనా = చేయుటచేత - అని పరిహారము- (31) గజేశ = గజేంద్రునిచేత, నగజా = పార్వతికి, ఈశ = భర్తయగు శివునిచేత - అని పరిహారము,

తాంఘ్రి యయ్యు నగజేశోపాసితాంఘ్రియై, మన్మతి వికా సాధాయి యయ్యు [32]నమన్మతి వికాసాధాయియై, [33]సార రూపానీత శుభాగమమూర్తి యయ్యు విసార రూపానీత శుభాగమమూర్తియై, [34]యమర సానురక్తి యయ్యు నామ రసానురక్తియై పిసాళించె.

అట్టి వరదుం బరికించుచు నీ విట్లోము వచ్చిన పరదేవతవే యనుచునొక్క వక్కాణించుచు నెన్మిదికన్నుల నను సంధించి యతిభక్తి పరవశుండై, యానల్వ కెవ్వనం గేరుచు బేరుమని గొంతెత్తి యేడ్చుచు పక్కుపక్కున నవ్వుచు రివ్వ రివ్వనం దిరుగుచు, సొక్కుచు సోలుచు, స్రుక్కుచు నుక్కనం

---

(32) నమత్ = నమస్కరించుచున్న వారియొక్క, మతి=బుద్ధికి - అనిపరిహారము - (33) సారరూప = ప్రశస్తతర సారముచేత, (కృష్ణావతారమందు) అనీత = భూమిని, బొందింపఁబడిన, శుభ = శుభప్రదమగు, అగమ = (పారిజాత) వృక్షముకల, మూర్తి = స్వరూపముకలవాఁడును, విసార మత్స్యముయొక్క, రూప = రూపముచేత, ఆనీత = తీసుకురాఁబడిన, శుభ శుభప్రదములగు, ఆగమ= వేదములుగలవాఁడు-అని - పరి - (34) అమర = దేవతల యందు, సానురక్తి = అనురాగముతోఁ గూడినవాఁడును, నామ = స్వనామోచ్చారణమందు, రస = ప్రేమ(భక్తి) గలవారియందు, అనురక్తి = వాత్సల్యము గలవాఁడును - అని - పరి -

చిక్కఁటిల్లి ప్రొక్కుచు, నాడుచుఁ బాడుచు, వేడుచుఁ గూడుచుఁ, దక్కుచుఁ దారుచు, బాఱుచు మీఱుచుఁ, దాఁకుచు సోఁకుచు, మూఁరొక్కనుచు, తేరొక్కనుచు హెచ్చి మెచ్చి, నచ్చి వచ్చి, చొచ్చి గుచ్చి, కవుంగిలించి, పునఃపునః ప్రణామమ్ములిడి యచ్చెరువుగా నుచ్చైస్స్వరంబు నుచ్చరించుచు, నెల్లరు రిచ్చవడఁ గ్రిచ్చఱ నిచ్చనిచ్చలు నచ్చుగా నచ్చంపు బత్తిం బగటుచు నెగడుచు నిట్లు, మరలం బొగడం గడంగె.

"ఓ మురాసురారీ! నీకు జయము. ఓ నరహరీ! నీకు జయము జయము. ఓ చిదానందమూర్తీ! ఓ ప్రఘాత ప్రపన్నాఖిలార్తీ! ఓనిస్తులగుణస్ఫూర్తీ! నీకు జయము శుభోచ్ఛ్రయమ్ము. ఓ పయస్సాగర స్మేరకీర్తీ! తమాల స్ఫురద్దీప్తిపూర్తీ! నీకు మహః మహోంచచ్ఛుభోచ్ఛ్రయమ్ము. మా భాగ్యమ్ములెల్ల నిప్పుడు గాదే ఫలించినవి. ఇది సుదినము. ఇప్పుడు మాకు మహాగ్రహంబులెల్లఁ బదునొకండవ తావునం గుదురుగాఁ బొదలుచున్నవి. సకల జగదమందానంద సంధాన నిదానంబగు నీ భవ్య దివ్య రూపమ్ము మా కన్నులకుం దోరంపువిందు సంధానించె. నీ యవలోకనమ్ముచే నా క్లమమ్మెల్లఁ గ్రుమ్మంబడి వాసిపోయె. నీ దివ్యతేజమ్ముచే సమస్తమ్మగు నా తమమ్ము వ్యుదస్తమ్మై ప్రస్తమ్మై ధ్వస్తమ్మయ్యె. నీకు సాటిమేటిమాటయే లోటన, మిన్న సున్న యని, యెన్ననేల"

"ఓ సమస్తేశ ! మస్త విన్యస్త హస్తుండనై నీకుం బ్రణమిల్లుచుంటిని. నీ దర్శనమ్ముత్తుంగ మంగళమ్ముం బ్రదర్శించుచున్నది. నా డెందమ్ము సఘనమ్ము సేయుచున్నది. హర్షమ్ముం బ్రవర్షించుచున్నది. సర్వోత్కర్షమ్ము నాకర్షించుచున్నది. పరిశుద్ధిం బ్రవర్ధిల్లఁ జేయుచున్నది. పరితాపమ్ము రూపుమాపుచున్నది. పాపమ్ముల ద్రోపాడుచున్నది. దరమ్ముం దఱుముచున్నది. పేర్చు లోనినైరులం బోకార్చుచున్నది. నీ దివ్యమంగళాంగమ్ముం గ్రుచ్చి కవుంగిలింతునా! నీ పాదారవిందంబు పెద్దగా నొద్దిక ముద్దాడుదునా! నీ మోముదమ్మి నెమ్మి మూర్కొందునా! నీకరాంబుజమ్ము లుల్లోల భక్తిం గేల లీల గీలింతునా! మంజులమ్ములగు వింజామరమ్ములఁ జల్లఁదెమ్మెరలు గ్రమ్మ వీచనా! నీ మ్రోల వ్రీడ వీడి యాడనా! పాడనా! చూడనా! కూడియాడనా! ప్రోడనై నిన్నుం గొనియాడనా! మక్కువ గ్రిక్కుస మ్రొక్కనా! నాసిమీఱు వాసన, గాసి వాసిపోవ నాసమీఱంగా సుమంపురాసుల దోసిలిం జేసి పూజ సేయనా! దోసఁగు మెసఁగ నెసక మెసఁగ నసమమైన సురటిం బూని విసరనా! గట్టి బత్తి దొట్టి కొనలు ముట్టునట్టు మెట్టదమ్ముం బట్టనా! ఓ కరిగిరి వరపరిబృఢా! నీ యడుగుదమ్మి దుమ్ము గ్రమ్మి బొడ్డు బొడ్డన బావిం గ్రుంకి, జలకమాడి, సేదదేరి యక్కునెక్కి, యక్కడంగల జగన్మాత ముద్దుసుద్దుల నెంతయుం బ్రొద్దు దద్దేలి, జన్నంపు వ్రేల్మి నేతి మూతి వాసి, వాసనంబూసికొని, యుత్తమాంగమ్మున నత్తుకొన్న

బొమిడికమ్మున నా చిత్తమ్ము నృత్తమ్మొనర్పసాగె!

అద్దిరా! రజస్సు నింతయేనియుం జెందక నిత్య సూర్యాలోక ప్రకర్షా విచ్ఛిన్న ప్రసాదమ్మగు నీ వదనారవిందమ్మున నిందిందిరంబై తిరంబై యమృత రస ధురీణా నంద మరంద నిష్యందముం గ్రోలుచు సోలుచుం దూలి యాడుంగాత.”

“ఓ యుదన్వ దపత్య జానీ! లావణ్యాపుం బాడమి తేని సోయగపు రాజధాని యయి మన్మన స్తురంగా పిధానియగు నీ మూర్తి మోహానల ప్రావృషేణ్య స్ఫూర్తియే యని యెన్నుచుంటిని. రాజీవోన్నతిం ద్రోసిపుచ్చి హెచ్చు నీ లస చ్చరణమ్ములకు, సుర క్షణ దక్షమ్ములయి రాహు గర్వోర్మి నిర్మూలనమ్ములగు నీ బాహువులకును, నిందిరా సుందరీ మందిరమ్మగు నీ బంధురోరమ్మునకును, నాస్వాదిత వపా సుపాకం బగు నీ యోష్ఠ బంధూకమ్మునకును, నరవింద బృంద సౌందర్య చౌర్య ధుర్యంబులగు నీ చక్షుర్లక్ష్మ్ములకును, సహస్ర పత్రి శత్రు మిత్రమ్మగు నీ వక్త్రమ్మునకును, నో సింధురా చల పతీ! వందనమ్ము లందించుచుంటిని.

ఓ సింధురా వనిధరావనా! సింధురాజ తనయోజ్జ్వలంబయి బంధురా ద్భుత విద్యుద్ఘనాఘన బంధువగు నీ యనూనపు తనువున మన్మనం బనయంబుం బ్రణయమ్మున ననువొంది యున్నది.

ఇది మహామోహమో, స్పృహా ప్రవాహమో, స్వప్న ప్రభావమో, పరిణతి మతియగు భక్తి రతి గతియో, సంస్మ

రణ పరిణామ స్ఫురణమో, ఐంద్రజాలపుం దెరువొ. ఓ రక్కసుల సూడా! నిక్కమ్ముగా నీ సాక్షాత్కారమ్ముగాదు ఓ ద్విరదవరదా! మందానందుడనగు నేనెక్కడ? అవిచ్ఛిన్నామృత ధారా సారా స్యందంబగు నీ సందర్శనానందం బెక్కడ? నక్క యెక్కడ సహస్ర దృక్కుటిక్క యెక్కడ?

ఓ హృషీకేశా! నిన్నంగీకరించి నియమిత హృషీకులగు నమిత శమ ధనులు గొందఱు కృచ్ఛ్ర తపో రంహస్సహ సాహసులు సంసారమ్ముం దరింప నిదిధ్యాస నొందుదురు. మఱియుం గొందఱు సమస్తాన్యోపాయ నిరీహులు ప్రకృతి పురుషేశ్వర స్థితి తత్త్వవేత్తలు నియతమతులై, ఆనుకూల్యసంకల్పము, ప్రాతికూల్యవివర్జనము, రక్షింపదఱుండను విశ్వాసము, గోప్తృత్వ వరణము, కార్పణ్యాము, నను నీ యియిదగు నంగమ్ములతో నొప్పు నాత్మనిక్షేప రూప ప్రపత్తి నొందుదురు.

ఓ భగవానుఁడా! అగ్ని నియతమ్ముగా దహించుట, వాయు వెల్లెడ నియతమ్ముగా వీచుట, ఇంద్రావరుణ దిశలందు నియతమ్ముగాఁ జంద్రారుణులు నుదయాస్తమయమ్ములొందుట పదార్థమ్ములెల్ల (అస్తి) "కలదు" (జాయతే) "పుట్టుచున్నది" (వర్ధతే) "వర్ధిల్లుచున్నది" (పరిణమతే) "మాఱుచున్నది" (అపక్షీయతే) "కృశించుచున్నది" (నశ్యతి) "నశించుచున్నది" అనునట్టి యాఱు వికారమ్ములొందుట, జీవమ్ములాయా దేహమ్ముల నియతమ్ముగా నొందుట, మొదలగు సమస్తమ్ము నీ సంకల్పప్రభావమ్ముననే జరుగుచున్నది.

ఓ వరదా! నీవు సర్వ జగత్సృష్టి స్థితి లయమ్ము లొనర్చు చుండుటంబట్టియు, నీవు జ్ఞాని వరేణ్యులకు నిరవధిక నిత్య సచ్చిదానంద రూప మోక్ష సుఖమ్ము నిచ్చుచుండుటంబట్టియు, నీవే పరబ్రహ్మ వని వక్కాణించు చుంటిని, ఇది నిక్కమ్ము. కల్లగాదు. నేను [35] నాళీకోదితుండ నని యెల్లెడ విశ్రుతమై యుండెను గదా!

తొల్లి నీవు స్వయమ్ముగా స [36] న్నామ రూపమ్ములెల్ల వ్యాకరించితి వని వింటిమి. ప్రకృత్యన్వయమ్మె నశింపఁ

(35) అలీక = అసత్యమైన, ఉదిత = వాక్కులుకల వాఁడు, న=కానివాఁడు, (సత్యవాక్కు) అనియు, నాళీక = పద్మమువలన, ఉదిత = పుట్టినవాఁడు (ఉత్పత్తికలవాడు) అనియును - అర్థద్వయాభేదము - (36) సత్ = యోగ్యమైన, నామ = ప్రాతిపదికములయొక్క, రూపమ్ములు = స్వరూపములను, వ్యాకరించితివి = ప్రకృతిప్రత్యయాది బోధనద్వారమున వివేచించి నిష్పాదించితివి - అని ప్రసిద్ధిగలదు. ప్రత్యయోత్పత్తికి నవధియగు, ప్రకృతియొక్క, అన్వయమ్మె-సంబంధమే, నశింపఁజేయునట్టి నీవు, ప్రత్యయ= ప్రకృత్యుత్తరమున (ప్రకృతికిఁ బరముగా) జాయమానములగు ప్రత్యయములయొక్క, సంహతిం = సమూహమును, విధింతువు, ఇదివిచిత్రము (అని యాక్షేపస్ఫూర్తి) సత్ = యోగ్యమైన, నామరూపమ్ములెల్ల, నామరూపములుగల వస్తు (పదార్థ) జాలమంతయు, వ్యాకరించివి,=స్వాశ్రితులకు, ప్రకృతి = ప్రధానమని చెప్పఁబడు, సత్వరజస్తమోరూప త్రిగుణాత్మక ప్రకృతియొక్క (మాయయొక్క) అన్వయ= సంబంధమును, నశింపఁజేయువాఁడవు- (పరి) అని వముభా,

జేయు నీ వెట్లు ప్రత్యయ సంహాతిని విధింతువు, ఇది కడుంగడు విచిత్రము. నీవ ఘుట నాఘుటన పటుత్వమ్మునఁ బ్రకటీకృత మహా మహిముఁడవై వెలయు చుంటివి. ఓ యచ్యుతా! అంత ర్హితుఁడవై కన్పట్టకుండు నిన్నుఁ దమోవిభేత్తలు చోరులం బోలెఁ జూచి గ్రహియింతురు. అట్లయినను నీ పట్టివారు చూచుచుండఁగనే వారి చిరార్జితమ్ముల [37] నర్ధ చయ మ్ముల హరింతువు. అద్దిరా! బాపురే! నీ మహాప్రభావమ్ము నిస్తులమ్ము నవాఙ్మనస గోచరమ్ము నగుట నేరికి నెఱుంగరాదు.

ఓ మధ్వరీ! శ్రీహరీ! నీవు స్వకీయ[38] పరకీయమ్ములగు దక్షిణాక్షు లధిష్ఠించి యుపాసింపఁ బడుదువని శ్రుతి విశ్రుత మ్ముగా వక్కాణించె; ఇప్పుడచ్చెరువుగా మా విలోచనమ్ములు ఓ మేచకాంగా! నిన్నధిష్ఠించి యున్నవి.

---

(37) అర్ధ = ధనముయొక్క, చిరార్జితమ్ములు + అన ర్ధచయమ్ములు + అ, సమస్తపాపసమూహమ్ములు నశింపఁ జేయుదువు (అని-పరి- వాస్తవము) (38) స్వకీయపరకీయము లగు = తనవియు, ఇతరులవియు నగు, దక్షిణాక్షులు = కుడి నేత్రములు, స్వకీయదక్షిణాక్షియనఁగా, సూర్యమండల మనియు, పరకీయదక్షిణాక్షియనఁగా, అక్షివిద్యోపాసకుల యొక్క, కుడికన్ను అనియుఁ దాత్పర్యము. అనఁగా సూర్య మండల మధ్యవర్తివిగాను, అక్షివిద్యోపాసకులచే, తమ కుడి నేత్రమందుండు వాఁడవుగాను నుపాసింపఁబడుదువని భావము.

తెల్లని యది యొక స[39] త్తర వారిధార నీ పాద మ్మునం గ్రాలె, నల్లని యది యొక [40] స త్తరవారి ధార నీ కరమ్మునం గ్రాలె. మొదటియది క్రతు [41] ధ్వంసి యగు సుర వరుని శిరమ్మునం బడియె. రెండవయది [42] క్రతుధ్వంసియగు నసుర శిరస్సునం బడియె. మొదటిది వాని యలంకృతి కయ్యె. రెండవది వాని మృతికృతి కయ్యెను.

ఓ విశ్వసేతూ! చక్రహేతీ! నీ చరణారవిందంబు సేగెం జెందినవారి శరణాగతికి నవలంబనమ్ము. దానం జేసి జనన మరణాది వ్యసన హరణార్థమ్ముగా దానికిం బత్తిం బ్రిపత్తి హత్తించుచుంటిని' అని, చతురాననుండు సాగారి మ్రొక్కె.

ఇట్లు మ్రోల సంస్తుతించుచుం బ్రణిపాత విధాత యగు నా, విధాతం గరుణా పరిణాహ గురు కటాక్ష పూర మ్మున నోలలాడించుచు, బరమానంద కందళిత మందహాస సుందర వదనారవిందుండై ముకుందుండు కూర్మి వెల్లివిరియ

---

(పైని చెప్పినవిధముగా పరులమగు మా నేత్రముల యందు నీవుండవలసి యుండగా మా నేత్రములే నీయందు న్నవి. అని-బహిరాశ్చర్యస్ఫూర్తి) (39) స త్తర = మిక్కిలి పవిత్రమైన, వారిధార = ఉదకధార (గంగాప్రవాహము) (40) సత్ = ప్రశస్తమైన, తరవారిధార = ఖడ్గధార- (41) క్రతుధ్వంసి = దక్షాధ్వరధ్వంసి యగు శివుడు, (42) క్రతు = విశ్వామిత్రయజ్ఞమును, ధ్వంసి = నశింపఁ జేయువాఁడు-

'ఓ బిడ్డా! పొక్కిలి బిడ్డా! లేలెమ్ము. నీ మేలు కైవారమ్ముల నా యుల్లంబున మొల్లంబగు నానందమ్ము వెల్లివిరియుచుండె నీకు మేలగుఁగాత. నీ కిరవగు వరమ్మొరవడిం బరగింతు. నెఱింగింపుము.' అని- యుత్సాహమ్మున గరుణించె.

ఇట్లు మేదురమ్మగు కూరిమితో సాదరమ్ముగా నావేద వేద్యునిచే నుడువఁబడి నుడువుల పడంతి మగండు కేలుమోడ్చి యడఁకువ బెడఁగార మెలఁకువతో, 'ఓ శ్రీవల్లభా! నరకిత సుర వరస్థాన విభవమగు నీ సాక్షాత్కారమ్ముకన్న మిన్నయగు ఫలమ్ము సున్న. అందువలన నెన్నఁడు నన్యంబు నాడెందం బభిలషింప నేరదు. మండు టెండ నెండువడు కైరవమ్ము సైతమ్మెన్నండేని చలివెలుంగు కన్న నితరమ్మునకుం గుతుక పడునే. ఇంతకును మిన్నగా నన్ను మనుప నిచ్చయేని మెచ్చుగా నిచ్చట నిచ్చలు విచ్చలవిడి నచ్చుగా హెచ్చి కరిగిరి వర శిఖరమ్మునఁ బరమ పదమ్మునం గైవడి విడిసి కటాక్ష సుధాపూర్ణ ధారల గొలువరుల చూపుల కేపు మేపుచు భద్ర విధాన నిదానంబగు నీ సన్నిధానంబున మిగుల బొగడునెగడ బెగడు లడఁగ నేలుబడి మేలుకల్మిం బగటుము. మిక్కిలి మ్రొక్కులిడుచుంటిని' అని, విన్నవించె.

అంత నా వనజోదరుం డంగీకారముతో 'నో పితామహా! లోకమ్ము లెల్ల నేలుట కీ కలభాచలమ్మున సులభావలోకనుండనై, భీకర దోష శోషణమ్మున నెల్లరం బోషించుచు, వరదుండను, బిరుదు పేరం బరఁగి, యెల్లప్రొద్దు

నిందిరం గూడి విడియుదును' అని సాదరమ్ముగా నుడివె. అట్టి యా రమా కాంతు పల్కు విని వాణీకాంతుం డాతని యానతిం గొని యా క్రతు శేష కృత్య మ్మశేషమ్ము నివ్వటిలం జేసి యా దేవదేవు నెదుట ఋత్విక్కుల కక్కజమ్ముగా [43] నుత్తర దక్షిణ నొసంగె- ఇట్లు ధన్యుండై, యవ్వేధ యశ్వమేధావభృథమ్మునకు సుధామయ స్వచ్ఛ వారింబరంగు, నురగ బరిబృఢ సరోవరమ్మునకు ముని కుంజర పురస్సరముగా నరిగె-

ఇట్లు, జిష్ణువు మున్నగు సుర ప్రష్ఠులతో స్రష్ట సిష్ణాసువై విష్ణుశయ్యా కాసార వరమ్ము నొంద విచిత్రమ్ముగా విష్ణుపద తరంగిణి యురవడిం బఱతెంచి, దానిం బొందుగూడి యుండె. ఎవ్వని చరణమ్మునుండి యెవ్వనిచేఁ గైకొనంబడి యెనో యా మిన్నేఱు, పన్నుగా నట్టి [43] యిష్టప్రవరుండగు లక్ష్మీవల్లభుని నట్టి [44] యిష్టవ ప్త్రవరుండగు వాణీవల్లభుని స్వయమ్ముగాఁ జూడ న య్యనంత సరోవరమ్మున కరుగుదెంచెం గావలయును- [45] విధు పాదానుషంగంబున

---

(43) ఉత్తరక్ =ఉత్తరదిక్కును, దక్షిణన్ = దక్షిణ దిక్కును, అనియు, ఉత్తర = శ్రేష్ఠమగు, దక్షిణన్=దక్షిణను, దేయద్రవ్యమును- అనియు, నభేదము- ఇష్ట=యాగోద్దిష్టులలో ప్రవరుఁడు (వరదరాజస్వామి) (44) ఇష్టవత్ప్రవరుఁడు= యాగకర్తలలో నుత్తముఁడు (బ్రహ్మ) (45) విధు= వరదరాజ రూపుఁడగు విష్ణునియొక్క- (చంద్రునియొక్క- అర్థాం)- పాద= చరణములయొక్క- (కిరణములయొక్క- అర్థాం-)స్వక=స్వకీయమగు, సుకంబున,సు = ప్రశస్తమగు,

విశుద్ధంబగు స్వక సుకంబునఁ జదలేటిం దాల్చిన, నాగరాజ సరో రుచిర ప్రభా స్ఫూర్తి విస్రుతి కెక్కె, హంస వాహో పాసీన [46]హంసలు నీ సరస్సున నిస్పృహత్వమ్ము నొందియుఁ బద్మి న్యుపస్పర్శమ్మునం దవిలి మిక్కిలి విశుద్ధిం దనరుచుండు. దీని మాహాత్మ్య మ్మద్భుతా వహమ్ము.

---

కంబునన్ = ఉదకమందు (శిరస్సునందు-అర్థాం) నాగరాజ సరః=అనంతసరస్సుయొక్క (నాగరాజ = సర్పరాజు, సర= హారముగాగల ఈశ్వరునియొక్క-అర్థాం - ఈఅర్థాంతరమున సర అనునది అకారాంత పుల్లింగము- మొదటి యర్థమున సకారాంత నపుంసకము-) రుచిర మనోహరమగు (ఉరు= గొప్పదియగు, చిర=స్థిరమైన-అర్థాం)

(46) హంసవాహ = బ్రహ్మను, ఉపాసీన = ఆశ్రయించిన, హంసలు=మరాళములు, ఈసరస్సునందు ప్రవేశించుటకు, నిస్పృహత్వము నొందియు = అభిలాష లేనివైనను, పద్మినీ=తామర లతలయొక్క, ఉపస్పర్శమ్మునన్= స్పర్శమాత్రముచేత. తవిలి=ఆసక్తినొంది మిక్కిలి పరిశుద్ధితోనొప్పుచుండె-సాక్షాత్సరః ప్ర వే శ ము లే కు న్న ను, అందుద్భవించిన తామరలతల స్పర్శమాత్రమ్మున నే మిక్కిలి విశుద్ధిగలుగుచుండె సాక్షాత్సరః ప్రవేశము కలిగినచోఁ బవిత్రత చెప్ప నేల- ఈసరోమాహాత్మ్యము వర్ణనాతీతము- మఱియు, హంస=సూర్యుఁడు, వాహ = ధారకుఁడుగాఁగల, అనగా, సూర్యమండలమధ్యవర్తియగు, పరమాత్మను, ఉపా

పిమ్మట న త్తమ్మిచూలి తమ్మికంటిం గరిగిరి వర వాస రసికు, డెందమ్మునం గదియించి, అ త్తడవులనిడుపని కొలన మునుకలు వెట్టి, నిర్మల వదనారవిందమ్మున నొప్పి లోని తమమ్మెల్లం బరిమార్చి తెఱగంటి దంటలకు మేలు టుడుగర లిచ్చి పుడమివేల్పులకు నుబ్బ లిబ్బులిచ్చి యెక్కువ పేర్మితో నెల్లరం దమతమ నెలవు పట్టులకుం బుత్తెంచెను.

ఇది తృతీయ విలాసము.

---

సీన=ధ్యానించునట్టి, హంసలు = యోగివిశేషులు, నిస్పృహాత్వము నొందియును=అన్నిటియందు విరక్తిగలవారయ్యును- పద్మిన్యుపస్పర్శమ్మునం, దవిలి=(పూర్వజన్మ కర్మవశంబున) పద్మినీజాతి స్త్రీలయొక్క సమాగమమునొంది (అపవిత్రులై) ఈసరస్సునన్ = ఈసరస్సుచేత, ఈయనంత సరస్సంబంధము చేత మిక్కిలి విశుద్ధులై ముక్తినొందుచున్నారు. దీని మాహాత్మ్య మనిర్వచనీయమనియు స్ఫురించుచుండెను-

## —: చతుర్థ విలాస ప్రారంభము :—

పిమ్మట నాకమ్మునకు లేఖవరుల నీడ్చుకొలిపి, యమ్మరాళ తురంగుఁడు కరిగిరి శిఖరమ్మున లక్ష్మీభగవతీ వల్లభుండగు పుల్ల శర త్పుండరీక నేత్రు వరదుం బరమభక్తిఁ బ్రణమిల్లుచు సేవా విరత్యసహంబగు మహిత హృదయమ్ముతో వినమ్రుఁడై, కైవారమ్ము లొనర్చుచుండె- ఇట్లు కృతయుగాంతమ్ము వఱకు నానంద తుందిల హృదయారవిందుఁడై దివ్యోపచారమ్ముల నారాయణు నారాధించుచున్న శారదా నీరజాక్షీ వల్లభుని శర దరవిందాక్షుండగు వరదుండు 'ఓ ప్రజాపతీ! నీ యనుపమారాధనలకు నాకు మెప్పువుట్టె. అభీష్టమ్ము గోరుకొమ్ము. మనోరథమ్ము వడసి నిర్వ్యాకుల స్వాంతుండవై నీలోకమ్మునకేగుము.' అనిపలుక, నా వాణీ కాంతుఁడు మేదురాదరమ్మున నిట్లాదేశించుచున్న దామోదరుని పాదమ్ములకు మోదమ్ముతో మ్రొక్కి శ్రుతిసంఖ్యా విశ్రుతమ్ములగు వదనమ్ముల, మిన్ను ప్రతిధ్వనింప శ్రుతిమధురమ్ముగా నిట్లతి వినయమ్ముతోఁ బ్రతివచించెను. 'ఓనాథా, నీదర్శనమునకన్న నన్యంబు నేఁగోరను. ఓ మురారీ! నీ పరిసరమ్ముననే యవిరతమ్ము వసియింతును' అను నర్థముగల

"నాథతే, నాథతే నాథతే నాథతే
దర్శనా, ద్దర్శనా ద్దర్శనా ద్దర్శనాత్.
నాపరం, నాపరం నాపరం నాపరం

ప్రార్థయే, ప్రార్థయే ప్రార్థయే ప్రార్థయే.
మురారే, మురారే మురారే మురారే
తవాహం, తవాహం తవాహం తవాహమ్.
సమీపే, సమీపే సమీపే సమీపే
వసేయం, వసేయం వసేయం వసేయమ్''

అని ప్రార్థనమ్ముగాఁ జతుర్ముఖమ్ములనుండి చతుర్గుణమ్ముగాఁ జతురత మితిమీఱి వెలువడు నా నలువ ప్రత్యుత్తరమ్ముఁ గుతుకమ్ముతో నాలకించి, ముక్తిప్రదాతయగు నా భక్తవత్సలుండు మెచ్చుగా మరల నిట్లు నుడివె. 'ఓ వత్సా! మహామోహమ్మున బ్రుంగుడువడి మద్విహితమ్మగు శాశ్వత మర్యాద నతిలంఘించి నా కైంకర్య చర్యా ధుర్యులై యున్నను అట్టి వారిపై నాకు బ్రీతి పొడమదు. రేనిచే దేశ రక్షణమునకుఁ గట్టడ సేయంబడిన దిట్టలు, దాని విడనాడి నెట్టుకొను బత్తిమెట్టదమ్ములు పట్టి యొత్తుచున్నను అట్టి వారిపై నెట్టులు దొరకు మెప్పు పుట్టునే- కావున నా చే స త్యా ధి కా ర మ్ము న నెల కొ ల్పఁ బ డి న నీవు, నాయొద్దనే, తద్దయునికిం గోరుట చెల్లదు నా కిప్పట్టున నిట్టి నీ కోర్కి కిట్టదు. అందువలన సత్యలోకమ్మునుండి డెందమ్మున నన్నుంజెందియే నా యానతిం బ్రతిపాలింప నర్హుఁడవు. నా వియోగమ్మున నీకుం బరితాపమ్ము సంభవిల్లదు. దానికిం గారణమ్ము వినుము. అంకమ్ము లంకని పొంక

మ్ముగల భవాదృశుల హృదయమ్ములందే నే నెప్పుడును విడువక డగ్గఱి యి య్యభవిభు కుంభినీ ధరమ్మున మూడిక్క-నాకు గట్టి మన్కిపట్టగు వైకుంఠంబునవోలె నోలలాడు చుందుదును. మఱియు నిది యెఱింగికొనుము, కృతయుగమ్మున న న్నర్చించుపని నీది. త్రేతయందు గజేంద్రునియది. ద్వాపరమ్మున వేల్పుటొజ్జది. కలియుగమ్మున భుజంగవల్లభునియది. అని యిట్లు నా యర్చకత్వము నిర్ణీతమై యుండెను. అది యుల్లంఘింప నెట్లు చెల్లును? కనుక నో, పితామహా! ప్రతి వత్సరమ్మం జైత్రమాసమున జతుర్దశినాఁ డిక్కడ కఱుగుదెంచి మించు వేడ్క నంచితమ్ముగా నిండుచందురుఁడై యుండునాఁడు, నన్ను నిచ్చవచ్చినట్లు విచ్చలవిడి హెచ్చుగా నర్చించి క్రచ్చఱం జనుచుండుము'

అను, నిట్టి యామత్తకరిపరివృఢగిరిశిఖరోత్తంసుని, మొత్తనియుత్తరమ్ముత్తలపాటత్తని చిత్తమ్ముతో నాదలందాల్చి, నెత్తమ్మిచూలి, సర్వసృష్టికృత్తు బత్తిసత్తి గేలెత్తి మ్రొక్కుల మొత్తమ్ము లత్తించి కూర్మిపేర్మి లెందునందని డెందంబుల దంటలు వెంట నంటిరా శోకపాకమ్ము నాకులపాటును సోఁకని వీకతోఁ బ్రాకి ప్రాకి యెట్టకేలకు నెట్లో నిక్కపు లోకమ్మునకుం జనియెను. అట్లు తేగి యూవాణీ మత్తకాశినీ చిత్తచోరుం డమ్మరాళయానం డాశ్రితామరాలయానోకహమ్మగు ద్విదర గిరి వరదదేవునే చిత్తమ్మున హత్తుకొల్పి, సదాదరుఁడై యొడ్డోలగమ్మున నల

కొఱుచున్న నిరాబారి కాబారుల గేర నెల్లర నోముచు నారి తేటి మాఱులేని తీఱున నేలుబడిం జెల్లించు చుండెను.

అట్లు చనుదెంచిన వారెల్లరును స్వస్వ నివాసమ్ముల కేఁగఁగా ముకుందుని నిత్యసేవకులగు విష్వక్సేన శేష గరుడాదులు దివ్యరూపమ్ముల నొప్పువారు నిత్య సూరివరేణ్యులా కాంచీనగరమ్మునఁ దత్తత్కార్యాధీనులై కర్య హార్య వర్య ధుర్య హార్యంఘ్రి కైంకర్య మర్యాదా నుగుణ సపర్యా చర్యా పర్యాప్తా శ్చర్య ప్రాచుర్య నిర్యాపిత సర్వ సమయులగుచు నందందు మెలంగు చుండిరి.

అంత గొండొక కాలమ్మునకుఁ గాంచీనగరమ్ము కానన మ్మయ్యెను. అదియును యుక్తమే. వేగవతియై యవతరించిన యా సరస్వతిని నిచ్చలు మెచ్చుగాఁ బూనుట కర్హత నొందుటకు నిక్కమ్ముగా న [1]కాంచీనగరమ్ము కానన మ్మయ్యె- వివిధ రమణీయ తరు లతాషండ మండితమ్మగు న వ్వనమ్మున నిజే చ్ఛానురూప కేళీ లాలస యగు నిందిరా సుందరీమణిం గూడి యనుపాధిక దయోదధి యగు పుండరీకాక్షుండు యథేష్ట విహారంబులం దేలి యాడుచుండెను.

అట్టి యెడ మత్తకోకిల శుక ప్రముఖ నిఖిల ద్విజకుల గళ నిర్య త్కలకలమ్ము స్వస్తి నిగమ పారాయణమ్ముగా, రంగారు భృంగీ నినాదమ్ము సంగీత భంగిగా, మలయనగ

---

(1) కాననము=అరణ్యము. క=బ్రహ్మయొక్క ఆననము=ముఖము- అని- అర్థద్వయాభేదము-

తరుణ పవమానుండు భరతాచార్యుండుగా, చారు వీరు
న్నికర వలనమ్ము గాణిక్య నిర్వర్త్యమాన నర్తనమ్ముగా,
విహంగ విహార సంభ్రమ నిబిడ నమ దరుణ కిసలయమ్ముల
పటలమ్ములు రుచిరపటల సద్వితానమ్ములుగా, సాంద్రపర్ణ
సంపన్నమ్ములును, నతిమధుర రస పరిపూర్ణ పృథుల ఫల
భరితమ్ములును నగు నాళికేర తరు నికరమ్మున నంతమ్మగు
ననంతపథమ్మునం ద్రిమ్మరి యలసి సొలసి యచ్యుతావ
లులోకయిషా వశాగతులగు వేల్పుల కమర్చిన బృహన్మధు
రోదక కలశమ్ము శీతలచ్ఛాయా తప నివారమ్మునగు మేల్మి
చలివెందలగా, వివిధ కుసుమ ప్రకర నిష్యందమాన మరంద
బిందు సందోహమ్ము కలయంపిగా, నున్నత కింశుక తరు
విటప విరాజమాన ప్రసూన పరంపర కర దీపికా పంక్తిగా,
మరు దాందోళిత తాళపత్ర ప్రకర మర్మరమ్ము, ముమ్మర
మ్మగు తూర్య నినదంబుగా, జంచరీక సంచయ సంచార
వేల్లిత మల్లీ వల్లీ మతల్లీ నిష్పత త్పుష్ప సముచ్చయంబు,
పురంధ్రీ హస్తాకలితా చార లాజ వర్ష ప్రకర్షంబుగా-
నిత్యసూరి నేత్రా సేచనకమ్మగు పయనంపు నిండుపండువు
నెఱపి, యామని, యా ముకుందు దంతావళ కుంభినీ ధర
మందిరు, నిందిరా కాంతు నెంతయు నలరించెను.

అట్టియెడ, భక్త వరదుండగు నా వరద దేవుండును,
వసంతాశ్లేష సౌభాగ్య భాగ్య విశేష ధన్య యగు నా
వన్యం, దిలకించుచు రత్నాకర రాజన్య కన్య నగణ్య

లావణ్యం, గన్నారం, బన్నుగాఁ గాంచి, యనితర లభ్యమ్ము వారి తేతరో దన్యంబు, నమృత ధు న్యంచితమ్ము నగు, వాఙ్మాధుర్యమ్ము వెల్లిగొలుపుచు నిట్లు పన్యసింపఁ దొడం గెను-

"ఓ ప్రేయసీ! ఇది నిరీక్షించితివా? నిక్కమ్ముగా, ని వ్వని, మాధుర్యధుర్య మధురస భరితమ్మగు వసంత సమా గమ సౌభాగ్య సంప ద్విశేషమ్మున న త్తమిల్లియుండె, న దె ట్లన' మలయతటీ పటీరమ్ముల విహరించు వ్యాళబింబాధరలు, చుంబింపఁ జొళ లోలవిలోచనలు గూడిమాడఁ గవేర తన యా వీచికలకుఁ జేర్ప; దారిం బద్మినులం, గలసి మెలసి, మధుర మధు రసంబులం గ్రోలి మదాలసుండువోలె నీ దక్షి ణానిలుండు, మందమందంబుగాఁ జనుదెంచుచుండె- మఱి యును,, మరంద బిందు తుందిలమ్ములగు, మంజు మంజరీ పుంజమ్ముల పొత్తుగూడిన భ్రమరమ్ముల మదనసమరంపు కేళిం జిమ్మిన దుమ్ము గ్రమ్మి, వకుళ ముకుళ పాళీ వాసనల వాసినాసఁ గొని, భాసురమ్ములగు నీసమీరమ్ముల యందమ్ము నా డెందంబు నాందోళితమ్ము సేయుచుండెను-

మఱియు నిటు ప్రక్కం జూడుము. గొట్ట మ్ముల ఘట్టించిన మందు, నిప్పుముట్టి, ప్రేల, నగ్నికణంబులం గ్రమ్మించు చుఁదు పాకుల నుండి వెలువడు నుక్కగుళ్ళవోలె, శాఖల న త్తమిల్లిన, నిఱియని పల్లవమ్ముల శిఖల నుల్లసిల్లు పరాగ విరాజ ద్గర్భ

మ్ములగు పుష్పమ్ములనుండి, పెనుస్రోతతోఁ బుష్పంధ యమ్ములు పాంథులపయిం బడుచుండెను- మఱియు నిర్యోడ దృష్టిఁబరఁగింపుము. ఎల్ల వేళలను, మాధవాప్తిచే శాఖాగ్ర మ్ముల నామోదమ్ము నొందుచున్నను, సుమనోగణమ్ము మధుపాంగనా పాద హతిం జెంది, అధోగతిం బతితమ్మగు చుండెను-

మఱియు నిచ్చటి వినోదమ్ముం దిలకింపుము. మరు త్కుమారుండు గుతూహలియై, వివిధ విహంగమ కూజిత మ్ముల దూర్యధ్వనులు సెలంగ, వసంతోత్సవమ్మున లాక్షా రస, విలిప్త పంచశాఖులగు, తరుమల్లుల నాడించుచుండెను- ఈ కోకి లైంద్రజాలికుఁడు, ఆమని యెకిమీని, పేరోలగ మ్మున, విరావమ్మను నెపమ్మున, స్తవమ్మొనర్చి, నవప్రవాళ వహ్ని బ్రమింగి కేరి యాడుచుండె- మరు కేళి కనువగు గళ రవ మ్ములర, నాము గోమునం గన్ను లెఱ్ఱవడి ఘూర్ణిల్లు చుండ, నీ కోకిలయువకుండు, కుహూముఖసఖిం గూడి ముద్దులు వెట్టుచుఁ దద్దయుం గేళిఁ దేలు చుండెను.

ఓ యబ్ధికన్యామణీ! [2]ఈ పద్మిన్యాకృతి నక్షి విన్యాసమ్ము సేసి ధన్య మగుము. చంద్రమండలమ్ము చెలిమిం గనుపండువగు నీవదనమ్ము విరాజిల్లుచుండఁగా 'నీ తోయజ మ్మేల? దీని నిర్మాణమ్ము వమ్మే' అని యెంచి, చుట్టువారు

(2) అధర = క్రిందికి మొగ్గినదానియందలి, రసము- అనియు, అధర=వాతెఱయొక్క రసము-అనియు-అభేదము-

గండు తుమ్మెద పిండు నెపమ్మునం బుండరీకభవుండు గుండ
లించెం గావలయును. ఓ యిందిరా సుందరీ! ఇది యువధ
రింపుము- రదనమ్ములు కుట్మలమ్ములుగా, వాతెఱ చివుఱు
సవురుగా గుబ్బపాలిండ్లు మంజు కుసుమ మంజరులుగాఁ,
గులుకుంబలుకుల బెళుకులు తేనియలొలుక నిట్టూర్పు గం
దంపుఁ గొండ తెమ్మెర గ్రమ్మఁ, జూపుకోపు తేటి దాటునీటు
చాట, బాహువులు తీవ తేవఁ బ్రోవ, నీవు వసంత శ్రీ వోలె
నెంతయుం, జెన్నమీఱి యుంటివి.

ఓ సింధుసార్వభౌమనందనా? ఇది యాలకింపుము-
నీ మోముం జూపితివా! కమలమ్ము వార్యంతరాళమ్మున
మునుంగును; కులుకుపలుకుం బలికితివా! కలకంఠమ్ము చెట్టులం
బట్టి బిచ్చమెత్తికొనును. గబ్బిగుబ్బ లుబ్బఁ బ్రబ్బ జేసితివా;
వల్లీమతల్లియు దళమ్ముల దళమ్ముగా, గుచ్ఛమ్ము లాచ్ఛా
దించుకొనును; బెడఁగుటడుగు లెదుట నిడితివా! పల్లవమ్ము
లుల్లసిల్లక తపమ్మునకుం బయనమ్మగును-

ఓదయితా? పటీరగిరితటీకుటీరమ్మునుండిడిగి చాలదూరము
నడిచియనంతసరోవరమ్మునఁ దానమాడి పవిత్రితాత్ముండై యీ
పవమాన కుమారుండు విరించి యర్చించుటం గాంచి కావల
యు, నిత్తఱి నన్నారాధింప యత్నించుచున్నాఁడు- తిమ్మె
శళాకులినుండి కైకొనంబడిన జలకణమ్ముల నర్ఘ్యపాద్యమ్ము
లిడుచున్నాఁడు. మాకంద బిందు బృందమ్ముచే మధుపర్క-

మ్మున్ గై సేయు చున్నవాఁడు. చక్కని మధుర ఫలమ్ములు, శాల్చి నివేదించు చున్నవాఁడు; మఱియు నిన్నుం గూడి పవ్వళింప నభిలషించు చున్నవాఁడు, విరుల పానుపుం జక్కఁగా నక్కజమ్ముగాఁ బన్నియున్నవాఁడు.

ఓ మనోహారిణీ! సకల తరుణీగణ మణీ! అలరు విలుకాఁడు నీ వాతెఱ రసమ్మును వసంత లస న్మరంద మాధుర్యమ్మును నిరుగడలఁ ద్రాసున నిడియెం గావలయును అంత నా రెండిటిలో, రెండవ కొమ్ము నీరసమ్మగుటం జేసి, తేలిపోయెఁ, దానికిం దార్కాణమ్ముగా, మధురసమ్ము చెట్ల పైని గానవచ్చుచుండె. మొదటికొమ్ము రసభరితమ్మగుటం జేసి, క్రిందికి క్రుంగి యుండె, దానికిం దార్కాణమ్ముగా నందలి రస [2]మ్మధర రసమ్మను పేరువడసి యుండెను.

మఱియునుం, బువ్విలుకాని డెందమ్మునకు సోయగమ్ము పొలుపు కులుకు నివ్వటిల్లం జేయు నీ వాతపోతమ్ము సొగసురీతి నో తలోదరీ? తిలకింపుము; మోదమ్ము మేదురమ్ముగా, స్మరుండు సశరుండుగా మోహ మావహిల్లఁగా, మానమ్ము నిలీనమ్ముగాఁ బికమ్ములు ముఖరమ్ములుగా, మాధ్వీరసమ్ము చూఱవోవఁగా, నింతులెల్లఁ గంతుకేళికి వంతువడి, మంతనమ్ముల గంతులిడఁగా, వనమ్ము సీతువడఁగా, వైరాగ్యమ్ము వెలివోవఁగా, సిగ్గులెల్ల గ్రుగ్గఁగా, నాముగోము బ్రామఁగా, నీ మందగంధవహమ్ము చిందులింపు పెంపునం బ్రవర్తిల్లుచుండెను-

పెక్కులు వర్ణింపనేల! ఓ సాంకవ మదగంధీ! నే నిర్యోడ నీ పొంకమ్మునకుం గింకరుండ నయి యుంటిని. నీ యాదలఁ గుసుమాభిషేచన మ్మొనర్తును. నీ హస్త తలమ్మున సొగసులీను కమలమ్ములర్పింతును. ఉల్లసిల్లు పల్లవమ్ములు నీకు శ్రుతివతంసమ్ములో నర్తును. మకరందంబు గ్రోలింతును. ఓ గంధసింధుర సుందర మంద గమనా? నా యుల్లం బుల్లసిల్లం జేయుటకు వసంతుఁడు కానుక వెట్టిన మేలుదినుసులందును మాఱుం డీడే రసమ్మునం బోలె, నాకుం బ్రీతి లేతఁజేసి నిస్తులమ్ములగు స్వానుబంధి వస్తువులందే నా చిత్తమ్ము హత్తుకొల్పం జూడదు; ఘనమ్ములగు నీ స్తనమ్ములకే, వలచుంగాని నాకరమ్ము గుచ్ఛమ్ము లంట నిచ్ఛగించదు నీ వాతెఱ వాచవిం గోరును గాని, నామోము మరందమ్ము గ్రోల నొల్లదు; నా వీను దోయి నీయల్లారుముద్దు బల్కుల విందు నందఁ జిందులాడుం గాని, కోకిలాలాపమ్ము లాకర్ణింప జోకపడదు, నామేను నీ మెమ్మేని సత్తినొత్తి హత్తు నత్తఁ దత్తరించుంగాని పద్మినిం బెనంగ నసంగదు- అని యిట్లు ప్రేమమీఱ, నుత్సుకత్వమ్ము వెల్లివిఱిసి యుల్లసిల్లం బలుకుచు, నా కరిగిరి వర గృహమేధి కామతంత్రాధీన మానసుండు వోలె, రామణీయక నిలయ రాజకుమారిమై, పొలుపొందుచున్న యిందిరా సుందరింగూడి తదనురూప రాజకుమార రూపమ్మున, లలితతర కుసుమపుంజ మంజుళమ్ములగు నికుంజమ్ముల యథేష్ట విహారమ్ములం దవిలి

యుండెను అట్టియెడ- మహర్షి శాపమ్ముచేతఁ ద్రివిష్టప భ్రష్టుఁడై పుడమిం గ్రుమ్మరుచున్న బృహస్పతి. పాపక్షయ మ్మునకై యయ్యనంత సరోవర తీరమ్మునఁ దపమ్ము సల్పు చున్నవాఁడు- తాపస శాప విపర్యస్త మతి యగుటంజేసి, యయ్యిందిరాకాంతు నొక ప్రాకృత రాజపుత్రునిఁగాఁ దలంచి వ్యాఘ్రాద్యుగ్ర మృగమ్ములు గ్రుమ్మరు భీషణమ్మగు నీ ఘోరారణ్యమ్మున నీ లేమతో విహరించుట యనర్థ దాయకమ్ము కావున, వేగమ్మ యివ్వని వెడలిపోవుట లెస్స యని హితమ్ము పలుకుచుండఁ గర్మ క్షయ మ్మప్పటికిని గాక పోవుటంజేసి, యవ్వరదుఁడు దేవుండా బృహస్పతికి, నిజ స్వ రూప సాక్షాత్కారం బొసంగి, యనుగ్రహింపకయే, యా త్మ నిలయమ్మగు కుంభి కుంభినీధర శిఖరమ్ము నొందియుండె" అని నుడువఁగా, సుర గురు వంతవానికిని, నట్టి చెట్ట శాప మ్మెట్లు వాటిల్లెను; విరించి జన్మమ్మున నవతరిల్లిన యవ్వర దుం డేకారణమ్ముచే న వ్వాచస్పతికి సాక్షాత్కరింపఁ డయ్యె ను ? అని భృగుమహర్షి విస్మయావిష్ట చిత్తుఁడై-ప్రశ్నింపఁగా జగ దేక బంధువగు నారద మహర్షి వరిష్ఠుండు మరల నిట్లు చెప్పఁ దొడంగెను.

"ఒకానొకప్పుడు, పురందరుండు మునిపురందరులతో నిండు కొల్వు దీర్చి వివిధ పుణ్యకథలు బహుళ ధర్మమ్ములును వినుచుఁ బ్రసంగ వశమ్మున, ధర్మ వివిదిషం దవిలి, సకల వేద పారంగతులగు న మ్మునిచంద్రుని చంద్రములనిట్లు ప్రశ్నిం

చెను- "ఒకానొకండు, నిత్యమ్మును త్రేతాగ్ని పరిచర్య జరుపుచు, భక్తితో నతిథ్య భ్యాగతి పూజలొనర్చుచు, వేద పారాయణ పరాయణుండై వేద వేదాంతార్థ తత్వమ్ము లెఱుంగుచు, ద్విజవరుల నారాధించుచు, నుత్తమ చిత్తమ్మున నచ్యుతు, హత్తించి, యర్చించుచు, న్యాయమార్గమ్మున నర్థమ్ము లార్జించుచు నెప్పుడును ఖలజన సాంగత్యమ్ము నొందక పాపకృత్యములకు భీతిల్లుచు నట్టివి యొనర్పక గృహమేధియై గేహమందే నిచ్చలు నివసించును-

మఱియు నొకండు అగ్నులను, గృహమ్ములను దొఱంగి, వివిధతీర్థయాత్రాపరుండై శారీర సుఖమ్ముల్లక బహువిధ క్లేశమ్ముల కోర్చి యనేకపుణ్యనదులలోఁ గ్రుంకు లిడుచు పెక్కు దివ్యక్షేత్రమ్ముల నవతరిల్లిన వేల్పులకుఁ గై మోడ్పులిడుచు సేవించుచు బావనమ్మగు భవ్యవనమ్మున గురునిష్ఠం దవిలి తీవ్రతప మ్మొనరించుచుండును- ఇట్టి యిరువురిలో నెవ్వండు వరిష్ఠుండనం జెల్లును, ఇయ్యది నిర్ణయించు వక్కాణింప మిక్కిలి వేడుకతో వేఁడుకొను చుంటిని" అని ఇట్లు మహేంద్రుండు ప్రార్థింపఁగా నా మహర్షులు ప్రహర్షులై, బృహస్పతి నామంత్రించి "దివస్పతి కృత ప్రశ్నమ్మునకు, సమాధానమ్మువలుక నీవ, యర్హుండవు, మాకును నెల్ల దేవతలకును, నభ్యర్హితుఁడవు, సకల ధర్మజ్ఞుండవు నీవ" యని సవినయ గౌరవాతిశయమ్ములు దొలకాడం బలికిరి- పిమ్మట దివ్య ధిషణోత్తరుండగు నా ధిషణుండు వారి ప్రార్థన మానిం

చుచు, నా దేవతాగోష్ఠి యందుఁ "తీర్థయాత్రాపరుండే
గరిష్ఠుండని, యుచ్చైర్నినాదమ్ముతో వక్కాణించెను- అంతట,
నాతండు, గురుపద విభాసితుండయ్యు నయ్యది గురుభాషితమ్మె
గురునైనను, నవలిప్తుఁడై, యుక్తాయుక్తము లెఱుంగక దుష్ప
థము నొందియున్నచో వానికి యుక్తదండమ్ముం, దొలిపల్కు
విధించుచున్నది" అను వచనమ్ము స్మరియించి బృహస్పతి
చేసిన నిర్ణయము శాస్త్రవిరుద్ధమగుటయెఱింగి, య మ్ముని
హార్యత్ఙు లా బృహస్పతి వచనమ్ము నిరసించి వానికిం గుపి
తులై శతమఖుని సదస్సున నిట్లు నుడివిరి- "వాచస్పతి
యయ్యును, సంవిదాఢ్యుఁడయ్యును, నియ్యెడ నీ బృహస్పతి
మౌఢ్య బునకు గుఱియై, శ్రుతి స్మృత్యభిహిత మతమ్ము
నకుం బ్రతిఘటించి విపరీతమ్ముగాఁ బల్కినాఁడు- అగ్నిహో
త్రాతిథ్యభ్యాగతి పూజాదులు పరిత్యజించి, తీర్థయాత్రా
పరుం డగుట శ్రేయస్కరమ్మని నిర్ణయించినాఁడు, అక్కటా,
గురుమత మ్మంగీకరించినచో బుధులు, శాస్త్రజ్ఞానము
శాస్త్రవిహిత కర్మానుష్ఠాన ప్రయోజకము, కామింజేసి
యబుధులై తప్పక [3]యఖ్యాతి నంగీకరించు వారగుదురు;
నిందకును, గుఱి, యగుదురు, అవాచ్యమ్ము నకభిలషించు
వారునుం గావలయును- "యజ్ఞో వై పురుషః" అభ్యాగత
స్స్వయంవిష్ణుః యజ్ఞము విష్ణుస్వరూపము. అభ్యాగతుఁడు
సాక్షా ద్విష్ణువు; మున్నగు ప్రమాణ శత సహస్రమ్ములచేత

(3) అఖ్యాతి=అజ్ఞానము-

నవశ్యా నుష్ఠేయమ్ములై యభ్యర్హితమ్ములగు నగ్నిహో
త్రాది సత్కర్మానుష్ఠాన రూప విష్ణ్వారాధనమ్ములీ బృహ
స్పతి సహింప నేఱ కున్నాఁడు. ఇట్టి గర్వోక్తికి మాఁడెంద
మోర్వ కున్నది అని నుడువుచు నీ మహా ద్దర్శ సభయందు
నశాస్త్రీయముగా నర్థ నిర్ణయమ్ము జేయుటచేత నగుమహా
దోషంబునం జేసి యీతఁడు పుడమిలో నొక మహాదరిద్రునికిఁ
బుత్రుఁడై పుట్టి యనశ్వరంబులగు దారిద్ర్యాది ప్రభవ మహా
క్లేశంబు లనుభవించుం గాత" మని సురగురుం గుఱిచి శాపం
బు నిచ్చి యా మహర్షి శార్దూలమ్ములు దిగన్న లేచి సభా
సదు లెల్ల బెగ్గిల యథేచ్ఛం జనిరి.

అంతన వ్వాచస్పతి మహర్షి వరేణ్యా శాప ప్రభావ
మ్మునం జేసి ని స్తేజస్కుడై త్రివిష్ట పభ్రష్టత్వమ్మున నధో
గతిం జెందెను. ప్రజ్ఞాసింధువై నను [4]సురాధిప గురువునకుఁ
బతనమ్ము నూతినమ్ము కాదు; సహజాతమ్మే యగుచున్నది
అక్కటా [5]బృహ త్తతి పతియయ్యు నాతండు మహర్షి

---

(4) సురా=మద్యమును (కల్లును) అధ=అధికముగా,
ప=పానముచేయువారికి (త్రాగువారికి) గురువు=ఉపదేశకుఁడు
(లేక-అట్టివారియందు గొప్పవాఁడు) అనియు, సుర= దేవత
లకు, అధిప -ప్రభువగు నింద్రునకు, గురువు = ఒజ్జ, అనియు
నభేదము- (5) బృహత్ = బృహన్నామక వేదవచనములయొ
క్క, తతి=సమూహమునకు.

శాప వశమ్మునం జేసి పుడమిలో నొక్క [6]మంత్ర జిత్తనం బఱఁగువానికిఁ బుత్రుండయ్యెను; బహుశ్రుతులగు సజ్జనుల యనుగ్రహమ్మునకై నిగ్రహమ్మును ననురూప ఫలమ్మిడక మానునే! బాపురే! పిమ్మట నటు బృహస్పతి పుడమిం బడినంతనే తల్లి దివంబునం బడిరెను.

తదనంతరము దండ్రియు నట్టిఁడే యయ్యెను; [7]అద్భుతావహుండగు సుతుం డుద్భవిల్లఁ దల్లిదండ్రుల [8]ద్యుగతికిఁ దడవగునే! ఇట్లా బృహస్పతి దిక్కుమాలిన శిశువై క్షుత్పిపాసలం బీడితుండై కట్టెఁడి దశం బడి ఎట్లెట్లా అసువులం బూని కొండొక కాలమ్మునకు నచ్చటచ్చటం గ్రుమ్మరుచు సారెసారెకును దైన్యమ్ము గదుర నోరుఁదెఱచి బిచ్చమెత్తుచు నా కుచ్చితపు బిచ్చపుకూటం గడుపు చిచ్చాఱక ఓర్వరాని విషాదాగ్ని శిఖలం గ్రాగి బుగ్గిగా గ్రుగ్గి, అన్నిట వెగ్గలమ్ముగా బెగ్గిల్లుచు భగ్న మనోరథుండై యా జీవుండెట్లో సజీవుం డయ్యెను, మఱియు నింతియేకాక కొంతకాలమ్మున కాతఁడు వెడవిలుకాని నుడువులడఁగ నుడువు మసిబొగ్గువోని

---

(6) మంత్రజిత్ = మంత్రజిత్తను నామముగలవాని యొక్క (మంత్ర = మంత్రములను, జిత్ = జయించువాఁడు, మంత్రద్వేషి = అని ప్రతీయమానార్థము) (7) అద్భుతావహుండు = గొప్పమహిమగలవాఁడు (గొప్ప దురదృష్టము గలవాఁడు-అనియు) (8) ద్యుగతికి = పుణ్యగతికి (మరణము నకు-అనియు)

మేని నిగ్గుతో నేవమ్ములఁ గెల్ల నిల్లగుచుఁ జేతమ్మునకు బీతు గొల్పు బూతమ్ము భాతి నొప్పు నొకానొక నాతిం జేతఁబట్టి క్రమమ్ముగా నాతం డేక [9]నందన యోగమ్ముం జెం దిన పురందరునకు గురువగు తన యందాధిక్యమ్ముం దెలుపుటకుం గావలయు నీ జన్మంబున ననేక [10]నందన యోగంబుం జెం దెను. లెక్కకు మిక్కిలి కూడుగుడ్డలులేక బక్కచిక్కి చుట్టు ముట్టి పిరువీఁకుసేయు దిక్కులేని బిడ్డలు మిక్కిలిఁ బీడింపఁ జనుంగు బొంత వింతమేనిం గొంత గప్పు నాకఁటం బడు నిల్లాలి డిల్లవోయి, మాటిమాటికి దైన్యంపుఁ జూపులం జూచుచు దిక్కుమాలిన కర్కశపు బ్రతుకై యక్కటా మిక్కిలిం గృప ణత్వముతో న ప్పాఱుండు ఘోరంబగుచు సూర్యచంద్రులం గట్టివైచిన యట్టి చిట్టిగుడిసెంబడి గడియ యుగమ్ముగా గడపుచుండె.

ఇట్టియెడ బిచ్చమెత్తుకొన నెచ్చటికిం గదలనీని వర్షా కాలమ్ము మచ్చరమ్ముతో వచ్చి పెచ్చుపెరిగిన వెతల ముంచి యాతని బ్రచ్చి వందఱలాడం జొచ్చెను.

ఒక్కయెడ నోదనమ్ములేక ఖేదవేదన లాడవెట్ట, బీదవడిన బిడ్డలరోదననాదమ్ములు, నొక్కయెడ గడియగడియ

---

(9) ఏక=ఒక, నందనమను ఉద్యానవనము (పుత్రుఁడు-అనియు) (10) అనేక నందన= పెక్కునందన వనములు (పెక్కండ్రు సుతులు-అనియు)

కును గూలిపడు గుడిసెగోడల హాడలు వళావళియు, నొక్కచో నాఁకటి మంటంబడి భీకరమ్ముగా మోఁకఱిల్లు నిల్లాలి గట్టి తిట్లపెట్టు రొదయు మొత్తమె యొత్తి పట్టరాని వెట్టంబెట్టి యిట్టిట్టనరాని పగిది ముట్టడించి అక్కట్టిండి దెస నిప్పచ్చ రపు మానిసిని నవ్వానతఱి పట్టి పల్లార్చెను.

మందు మాఁదులచేఁ జెదర బెదర నక్కఱలేక కదలక తిరమ్ముగా నిరవుకొన మేలి మనికిపట్టని గట్టిగా నమ్మి దిక్కులేని శుద్ధదరిద్రుండగు నప్పేద పాఱుని కుటుంబమ్ము నెల్ల రోగమ్ములన్నియు నొక్కపెట్ట ముదమ్మునం గడిసి పట్టి దట్టమ్ముగా నెట్టుకొని చుట్టుముట్టి నిట్టవాడిచెను.

ఇట్టియెడల, నాఖేట పాటవాటోపమ్మునం దవిలి చటులచమూ పరివేష్టితుండై పుత్రుని తోడం గూడి యరణ్యామ్మున కరుగుదెంచిన యొకానొక యెకిమీఁడు కొండొక నీడదేఱ నాపేదపాఱుని యూరవిడిసెను. అంత నాతేని కొమరుఁడామకొని యొడలెఱుంగని రోఁతచేఁతలకుం బ్రీతిపడి బీఁకులేక యెల్లెడ విచ్చలవిడిం గ్రుమ్మరుచు వచ్చి పిల్లలెల్ల సందడింప, నుల్లసిల్లుచున్న యొక్క కుక్కఱింగని దానిపిల్లలలో నొకదానిని దయదొఱంగి యనయుండై దండంపుపెట్టునం గూల్చె- అంత నా సరమ శిశు వ్యాపాద నాపాదిత మేదురైధిత క్రోధమై యేఁగుదెంచి గ్రక్కున నక్కుంభినీపతి కుమారుని పిక్కఁబట్టి కసి దీఱ గోరంగీఱి రక్తధారలు కండలతోఁ గాఱిపాఱఁ గోఱలం గఱచి, చయ్యనఁ బిల్లలం గూడి

పాఱఁజొచ్చెను. అంతట నదిగని, రాజభటులు చటుల క్రోధులై తఱుకున దానింబట్టి పరిమార్చనెంచి వెంబడిం బర్వఁ దొడఁగిరి.

అట్లు రాజభటులు వెన్నంటి కంట మంట లురల వచ్చుచుండుటఁ గాంచి యక్కుర్కురాంగన సార్భకమ్ముగాఁ బర్వుపర్వున వచ్చి యాదుర్గతుండగు విప్రుని యిల్లు దుర్గమ్ము కన్నను మిన్నయగు ననువుపట్టని యెన్ని దానిం జొచ్చి డాఁగి యుండెను- అప్పుడా పేద బాపఁడెల్లెల్లో లభించిన కూడుఁ గుడుచుచు మృత్యుగ్రస్తవోలెఁ ద్రస్తమైపురస్థితియుతమైన యా శునిం జూచి నిరస్తాన్న పానీయుండై యా భూసురుండు సూనులం గ్రోధమ్ముతో నిట్లు వల్కెను. 'గాసర మాంసమ్ముఁ జూచుచు నేని గుడువఁ జెల్లునుగాని కుక్కం జూచుచుఁ గూడు గుడువం జనదు, కావున జంకు గొంకులు వీడి దీనిని వెలికిం గొట్టి వైవుఁడు' అని గట్టిగాఁ గట్టడి యొనర్చెను.

అంతటఁ దండ్రి యానతిం జేసి, వాని పుత్రులు నా సరమను వెడలఁ గొట్టి కవాటమ్ము గట్టిగా బంధించిరి- దారిద్ర్యమునకుఁ బుట్టినిల్లగు నట్టివాని చేత లిట్టి వౌర [11] సరమ శరణ మొందిన గెంటివైచుఁ బిమ్మట నా శుని సాధ్వ

---

(11) ఇట్టివి=ఇటువంటివి, జౌన్=అగును, రసన్=భూమియందు, రమ=లక్ష్మి, శరణము=గృహమును, ఇట్టివి=ఇటువంటివి, ఔర=ఆశ్చర్యము, సరమ = శుని, శరణమొందిన=శరణుఁజొచ్చఁగా, అనియు-అర్థద్వయము.

సమ్మున, బహి ర్నిర్గతమై వేసటం గాసిలి జన్మాంతర జ్ఞానమ్ము కలిమింజేసి, యిట్లు వాపోవం జొచ్చెను. "తొల్లింటి పుట్టువునందు శరణాగత పరిత్యాగమ్ము నొనర్చుట కారణమ్ముగా నిట్టి పుట్టువు నొంది యిట్టి యిక్కట్టునం బడితిని, అక్కటా, నా కిట్టి చెట్టవుట్టువు పెట్లుంబాపి గట్టెక్కించు నట్టిపట్టు లేదనుకొని ఓ పేదపాఱుఁడా! నాయట్టి చెట్టగతియే నీకుం బట్టఁగట్టడమై యున్నది" అని యిట్లార్తనాదం బొనర్చుచున్న యా శునిం గాంచి య య్యవనీపాల భటులు లగుడ తాడనమ్ములచే దానినిఁ బ్రసభంబుగాఁ గసిమసఁగించి, యుసురులం గొనిరి.

తన్ను శరణాగతిం బొందిన యా సరమ, యట్లు తన చేత నిష్కాసితమై, రాజభటులచేతఁ బరిమార్పఁ బడినదగుటచేత న విప్రుండప్పుడు మిగులం బశ్చాత్తాపమ్ము నొందె- పిమ్మట శరణాగత పరిత్యాగ పాపమ్మునకు శ్రుతి స్మృతి పురాణ వచనంబుల నెందును బ్రాయశ్చిత్తమ్ము లేమి యెఱింగి య య్యుర్వీగీర్వాణుండు నిర్వాణ క్రోధదహనుండై, నిర్విణ్ణత్వమ్ము నొంది, నిరయమ్మునుండి వోలె నిలయమ్ము నుండి రయమ్మున వెల్వడి గత్యంతరము లేక యా ప్రపన్న పరిత్యాగి యాపన్నుఁడై, సమస్త దురిత సందోహమ్ములం బాపి, యేపు గూర్పనోపు భాగీరథీ మహాతరంగిణీ తటిం బొంది యచ్చట మహాబ్రహ్మ తేజమ్ముతో విరాజిల్లుచు సమాధిం దవిలి యున్న భారద్వాజ మహాముని పుంగవుం

గని, నయ వినయమ్ములతో నా ప్రసన్న హృదయుని దరిఁ జేరి ప్రణమిల్లి ప్రపన్న పరిత్రా ణావసన్న హృదయుండగు నా విప్రుండు స్వకృత దుష్కృతికి నిష్కృతి నా నిష్కరింపు మని పాదమ్ములం బడి వేడుకొనియెను.

పిమ్మట న మ్మహాముని వరిష్ఠుండు గరిష్ఠంబగు యోగ దృష్టింజూచి పరికించి, యాతని వృత్తాంత మెల్లఁ గరత లామలకమ్ము గాఁగా, నా విప్రునకు ప్రాయశ్చిత్తంబు నిశ్చ యించి యిట్లు వక్కాణించె. 'ఓయీ, హృ త్తిమిరమ్ము లెల్ల హరించు మాహాత్మ్యమ్ముతో నొప్పు విమల జలంబుల నలరారు గోదావరిం దరించి తృష్ణ లెల్ల నడంచు కృష్ణ ని స్తరించి, యేగి, యేగి, దురిత విరతి దం బగు తుండీర దేశ బు నొంది యవ్వల సత్యవ్రతక్షేత్రమ్మున కరుగుము. అచ్చట హ స్త్యద్రి మూలమున ననంత సరోవరమ్మొండు భాసిల్లు చుండును. అయ్యెడఁ గడుంగడు నిష్ఠఁ బూని తపంబొనరింపు ము. అంత నీకొఱంత లెల్లం దీఱి పరిశుద్ధ స్వాంతుండవగుదువు.

అని యనుగ్రహాతిరేకమ్మున నుడువఁగా నమ్మహర్షి వరేణ్యునకుఁ గేలు మొగిచి మ్రొక్కి, యామహర్షి తల్లజుండు తన హితమ్ముఁ గోరి దారియుం దెలుపఁగా నా భారద్వాజు సనుజ్ఞం గొని య వ్విప్రుండు సత్యవ్రత క్షేత్రమ్మున కరిగి, బద్ధ శ్రద్ధుండై దురిత విరతి యొనర్చుకొనం బూని పున్నెంపు తెన్నులం గాంచుచు వెన్నునిపై, జిత్తమ్ము హత్తించి భక్తిమై ధ్యానించుచుఁ దీవ్రతపంబు సేయు చుండెను.

అంత ద్వాపరంబున సురగురుని యారాధనమ్ము తొల్లింటి నిర్ణయమ్ము చొప్పునం గైకొనం గోరి వాని డెందంబునం బ్రవేశించి పుండరీకాక్షుండు వాని దురితమ్ము లెల్ల గళితమ్ములై ప్రమగ్గ వానిచే నాశ్చర్యంబగు తపశ్చర్యం జేయించుచుండె- అట్టియెడ నాతం డట్లు తీవ్ర తపంబునం దవిలియుండ ననఘులగు నిత్యసూరులచేతం దార్క్ష్య కేతనుండు నర్చింపంబడుచుండ (నచ్చటికివచ్చి) న మ్మధుసూదనునికి సపర్య లొనర్చుచు నాకానాక కరివల్లభుండు కరిణీ సమేతమ్ముగా దమ్మి కొలంకులం దెల్లం గ్రుమ్మరుచు విహరించుచుండెను.

మరియు న మ్మాతంగ పుంగవమ్ము తనకుంగల [12] పద్మియను నామమ్ము నెల్లరకుం బ్రకటింప నెంచియుంబోలె వేనవేలు పద్మమ్ములు గైకొని యా ముకుందు నర్చించుచుం గొండొక కాలమ్మునకు మేరు మహీధర పరిసరమ్ముం జేరి, యొక్కతెఱంగిని పృథుకరలయ్యును, [13]కరేణవయని, చెప్పంబడు సహచరిణులం గూడి గజమ్మయ్యును [14]గజరూపాఢ్యమ్మగు నయ్యేనుంగులఱేఁడు గోదావరిం జెంది పుడమికి డిగి

(12) పద్మ=పద్మములుఁగలది, పద్మి=ఏనుఁగు- (13) కరే=తొండమునందు, అణవః సూక్ష్మమైనవి (సూక్ష్మకరలు) అని- విరో-కరేణవః కరిణులు, అని-పరి- (14) గజమాఢ్య, గజరూపాఢ్యము, గాదు- అని- విరో-అగజ=పర్వతోత్పన్నమైన- అని-పరి-

యున్న సహస్రఘృణి వోలె, మూర్తిభవించిన శాంత్యుత్కర్షమ్మువోలెఁ, జాక్షుష విషయంబగు శాఖానికరంబుచొప్పన, సాకారంబగు సదాచారంబుకైవడి, సప్రతీకంబగు తత్త్వవివేకమ్మువాడ్కి, సంభాషణం బొనర్చుచున్న బ్రహ్మచర్యమ్మువోల్కి, సంచారశీలంబగు శాస్త్రజాలంబుభాతి, రూపుగైకొన్న విషయ విరాగమ్మురీతి, సాక్షాత్కరించిన భగవదనురాగంబునాఁగ, దీవ్రతపం బొనర్చుచున్న మృకండు మహర్షి హర్షోత్కర్షంబు వెల్లివొదువఁ గాంచె.

పిమ్మట దన్నుంజూడఁ దనసన్నిధికి నరుదెంచిన పుండరీకాక్షవిగ్రహారాధకుండగు నవ్వేతండా ఖండలునకు నమ్మృకండు మునిప్రకాండుఁడు వినీతి దనర, వివిధ విశేష విశిష్ట సపర్య లొనర్చి, గరిష్ఠ మోదమ్ముతో నిట్లు పల్కె. 'ఇప్పుడు నా జన్మ సార్థకమయ్యెను. నా తండ్రి యిప్పుడు సత్పుత్రవంతుం డయ్యెను. నిక్కమ్ముగా నక్కమలాక్షుని డెందమ్ము నా యెడం గరుణాతరంగితంబై యుండె. ఇప్పటికి నా మనోరథమ్ము లెల్ల మొల్లంబగు ఫలమ్ముల నుల్లసిల్లుచుండెను. శుభ విభవం బిప్పుడు విభాసిల్లె. భాగవతోత్తముఁడవగు నీ సందర్శన మహానందంబుం బొందితిని.

మఱియు నెవ్వాని గృహమ్ము విష్ణుభక్తుల పాదరజఃకణమ్ములకు వెలియగునో యవ్వాని నైశ్వర్యమ్ము లెల్ల ప్రదూష్యమ్ములు. వాని యజ్ఞమ్ము లెల్ల వ్యర్థమ్ములు. వాని సంధ్యా జపాద్యనుష్ఠానంబు లెల్ల వంధ్యా సమాగమ్ములు

నఫల భ్రష్టమ్ములు వాని తపోవిధానంబు లెల్ల వ్యథా నిదానమ్ములు. వృధాయాసంబులు నగు; సర్వజ్ఞుండవయ్యు నీ వీ నా నుడువు లవధరింవుము. నివు పూర్వజన్మమ్మున మహాశాంతుండను నన్వర్థక నామంబునంబరఁగు మహీదేవోత్తముఁడవు. విష్ణుభక్తాగ్రగణ్యుండవు. మహేంద్రుని మాయాప్రభావమ్మ జేయమ్మగుటం జేసి యక్కటా! నీ విట్లి కర్కరీంద్రుండనై యుంటివి."

అని మృకండు మహర్షి తెలిపెను. అని నుడువ నయ్యది విస్మయమ్ముతో విని భృగుమహర్షి - చిత్తంబు విషయాంతరమ్ముల నత్తమిల్లనీయక మాయ తెరవెల్లఁ గడచి మహాశాంతిం జెంది యన్వర్థక నాముఁడై విష్ణుభక్తి పొత్తుగూడి యున్న య మ్మహీసురోత్తమునకు వారణ జన్మకుం గారణం బేమి? అని నిఖిల వృత్తాంత నిరూపణైకవిశారదుండగు నారదు నడుగఁగా నా సుగుణోదధికి భృగు మహర్షికి పారికాంక్ష్యౌకాంక్ష్య వ్యాహారుండు నారద మహామునీంద్రుం డిట్లు తెలిపెను.

తొల్లిఁ బ్రాఁడదువులకుం గుదురయి నిరుపాధిక విజ్ఞాన మహావధియై నిరంతరానుష్ఠిత వర్ణాశ్రమ నిర్మల కర్మానుష్ఠానుండయి నిరవద్య ధర్మ శీర్షుఁడై, దుర్మానాద్యశేష దోష దూరీభూత చేతః ప్రభూషుఁడై, విపశ్చిదపశ్చిముఁడగు మహాశాంతుండనుతపస్వియొకండుకలఁడు. అతండుకొండొక కాలమ్మునకు జగ దానందకందమ్మగు ముకుంద చరణారవిందమ్ము

నిరంతరమ్ము శరణొంది యా దేవదేవుని డెందమ్మానంద కందళితం బొనర్పఁ గడంగి యన్యంబుల నుండి చిత్తమ్ము మరల్చి యచ్యుతపద సరోరుహమ్ములందు తవిల్చి యర్చించుచుఁ గాలక్రమమ్మునఁ బరమహర్షి మహర్షి ప్రవర క్రియమాణ స్వాధ్యాయ ఘోష ముఖరితమ్మగు త్రికూట శిఖరమ్మునొంది వ్యాసాద్యభినందనీయ మానసుండై తీవ్రమ్మగు తపమ్మున కుపక్రమించెను.

పుడమి నంగుష్ఠాగ్రమ్ము మోపి, నయన ద్వయమ్ము నాసాగ్రమ్మున నిలిపి, చిత్తమ్ము విష్ణు చరణారవిందమ్ముల, హత్తించి - యా ధన్యుండు, వన్యుండై-తీవ్ర తపం బొనర్చుచుండె - మఱియు నీ తపోధన ప్రవరుండు, [15]ప్రాణాయామ ప్రత్యాహార బలంబుల నుల్లసిల్లియును, జిత్రమ్ముగా, [16]నంగ

---

(15) ప్రాణ=సహజసిద్ధమైన సారముయొక్క, ఆయామ = ధైర్యముచేతను, అతిశయముచేతను, ప్రత్యాహార = ప్రతిదినమునందు భుజించు నాహారములయొక్క, బలంబులన్=శక్తులచేతను, ఉల్లసిల్లియును = ఉల్లాసము (మోహవికారము) గలవాఁడయ్యును, ప్రాణాయామము, ప్రత్యాహారము మొదలగు యోగములయొక్క శక్తితో విరాజిల్లువాఁడును- అని వాస్తవార్థము) (16) అంగజాశుగ=మన్మథ బాణములయొక్క అంగజ=శరీరోత్పన్నమ్ములగు, ఆశుగ = వాయువులయొక్క (అనివాస్తవార్థము)

జాశుగ నిరోధ మ్మొనర్చుచుండెను, మఱియును దేవతాంత రంబుల నుండి, చిత్తం బుజ్జగించి, యచ్యుతే నియం దత్తు కొల్ప నెంచియు, నాశ్చర్యంబుగా న [17]య్యష్టాంగ యోగ తత్పరుండయ్యెను - ఆంజనేయునకుంబోలె, నీయనకును, [18]అక్ష నిగ్రహదక్షత్వంబు గలిగియు, విచిత్రంబుగా, [19]నిరం జనత్వంబు భాసిల్లె, నంతియగాక [20]శ్వసనోదయంబు కొదువ పడెను.

ఇట్లు [21]మహాతపస్స్ఫూర్తిచే [22]న త్తేజోనిధి లోకత్ర యమ్ము శోషిల్లం, జేయుచుండఁగాఁ, [23]బయోదవాహుండు,

---

(17) అష్టాంగ = అష్టమూర్తియగు శివునియొక్క, యోగ=సంబంధమందు (యనునియ మాద్యష్టాంగ యోగ మందు- అని వాస్తవము) (18) అక్ష = అక్షుఁడను రాక్ష సునియొక్క, అక్ష = ఇంద్రియములయొక్క - అని-అభేదము (19) నిరంజనత్వమ్ము=అంజనాఖ్య మాతృసంబంధము లేమి- అని యభేదము, (20) శ్వసన=వాయువులవలన, ఉదయము= పుట్టుట, శ్వసన=శారీర వాయువులయొక్క, ఉదయము = బహిర్నిర్గమనము - అని - యభేదము (21) మహత్ = గొప్ప, తపః = తపస్సుయొక్క మహత్ _ గొప్ప, ఆతప= ఎండయొక్క (అనియు-అభేదము-) (22) తేజోనిధి = తేజ శ్శాలియగు మహాశాంతుఁడు, (సూర్యుఁడు - అని - అభే) (23) పయోదవాహుఁడు = ఇంద్రుఁడు.

కుపితుఁడై, త దంతరాయమ్మునకుం బ్రయత్నించె, అట్లాతని తప శ్చరణ వారణేచ్ఛం దవిలిన శతక్రతుండు- [24]కాళికలు వోలె హంస హింసన విశారదత్వమ్ముతోఁ దటి [25]త్ప్రభ న్విభాసిల్లుచున్న నాక లోక గణికలం బురికొల్పెను.

పిమ్మట నమ్మహేంద్రుని యానతిం బురస్కరించుకొని యా చంచరీక చంచలనయనాంచలలు తటిల్లతలువలెఁ దుంగ [26]పయోధరాలంకృతలై, కారలువోలె [27]నిశా తిశయిత చ్ఛాయలై, సువర్ణ ప్రతిమలరీతి, నిర్నిమేసత్వమ్మునొంది, రామబాణ పరంపరలమాడ్కి [28]సుందరమణీ హారిణులై, హారిణులమాడ్కి, సారంగ నేత్రానంగ విభ్రమసంపాదన నిపు

(24) కాళికలు=మేఘపంక్తులు, హంస=మరాళములు (యతి శ్రేష్ఠులు-అర్థాం) (25) తటిత్=మెఱుపులయొక్క, ప్రభన్= కాంతితో (మెఱుపులయొక్కకాంతివంటి కాంతితో-(అర్థా), (26) పయోధర = స్తనములచేత (మేఘములచేత-అర్థా), (27) నిశా=హరిద్రకంటెను (పసుపుకంటెను) అతిశయిత = ఉత్కృష్టమగు (నిశా = రాత్రియందు, అతిశయిత = ఎక్కువగు-అర్థాం), (28) సుందర = అందమగు, మణీ = మణుల చేత (మణిభూషలచేత) హారిణులై = మనోహరలై (సుంద = సుందునియొక్క, రమణీ= భార్యయగు, తాటకను సంహరించి నవై-అర్థాం),

ణాలై కరిణులచాడ్పునఁ, [29]కమల భంగ కర కరలై, పద్మినులు వోలె [30]శంబర భంగ కార్యాశుగ పరికంపితలై, కేతకుల రీతి [31]నేత్రాకర్షణ నిపుణలై, తులసీ లతలు నాఁగ, నుత్త మాశ్రమ [32]భూసుర భీకరణ చతురలై, చంద్ర కళలువోలెఁ

---

(29) కమల = పద్మములయొక్క, భంగ = కాంత్యభిభవమును, కర = చేయునట్టి, కరలై = హస్తములు గలవారై (భంగ = మర్దనమును. కర = చేయునట్టి, కర = తొండములు గలవి-అర్థా). సారంగ = లేళ్ళయొక్క, నేత్ర = నేత్రములచేత, అనంగవిభ్రమ = మన్మథవిలాసలను (సారంగనేత్ర = సారంగనాయకులకు. అనంగవిభ్రమ = మన్మథవికారమును-అని-అర్థాం)(30)శంబర శంబరాసురునకు, భంగకారి = పరాభవమొనర్చినమన్మథునియొక్క, ఆశుగ = బాణములచేత, పరికంపితలై = బాధితలై-(శంబర = ఉదకమునకు, భంగ = తరంగములను, కారి = కలిగించు, అశుగ = వాయువుచేత, పరికంపిత = కదలించబడినవి- అర్థాం, పద్మినులు = తామరలతలు) (31) నేత్ర = కనులయొక్క, (నేత్ర = వస్త్రములయొక్క-అర్థాం, స్యాజ్జటాంశుకయోర్నేత్రం-అని- అమరము), (32) ఉత్తమాశ్రమ = ఉత్తమాశ్రమముగల. భూసుర = బ్రాహ్మణులయొక్క. యతులయొక్క, భీకరణ = భయోత్పాదనమందు (ఉత్తమ = పవిత్రములగు, ఆశ్రమభూ = ఆశ్రమభూమియొక్క, సురభీకరణ = సుగంధీకరణమందు-అర్థా),

[33]జితకామునిచేతను, శిరశ్శ్లాఘితలై, చంద్రశేఖర మూర్తుల పోలిక, [34]భుజగతా విలుచిరాంగదలై, భ్రమరులు వోలె, సముచ్చ [35]కోరకదృష్టులై పిసాళించిరి.

[36]మఱియు నా బృందారక సుందరీబృంద సౌందర్య ప్రతోష చంద్రికలగు నాబలలయ్యును మందము దగమనమ్ములనే మత్త మాతంగములం, (యౌవన గర్విగార్వాల) బావఁ జేయుచుం, బల్లవాలిసుకుమార పాదమ్ములచేఁ [37]బల్లవ హృదయ భేదనమ్మొనర్చుచుం బ్రదివ తరుశాఖాగ్ర లగ్నత్వమ్ము చేసనొవ్వని సమ్ములకు నా పల్లవ తల్లజమ్ములనే [38]యధ

(33) జితకామునిచేతను = కామదహనుడగువాని చేతను మోహశూన్యునిచేతను (శివునిచేతను-అర్థా), (34) భుజ=భుజములను, గత=పొందిన, అంగద=కేయూరములుగల వారు (భుజగతా=సర్పత్వముచేతను, అనఁగా, సర్పరూపము లగు-అర్థాం), (35) సముత్=మోదముతోఁ గూడిన, చకోర పక్షులయొక్క, దృష్టి చూపులవంటి, చూపులుగలవారు (సముచ్చ=గొప్పదియగు, కోరక = మొగ్గలయందు, (36) అబలలయ్యును = బలము లేనివారయ్యును స్త్రీలైనవారును, (37) పల్లవ=విటులయొక్క (చిగుళ్ళయొక్క - అర్థా) హృదయ భేదనము = మోహోద్రేక జననముచే మిక్కిలి భావించుట (తిరస్కరించుట-అర్థాం), (38) అధరమ్ములచే = తక్కువవి యగువానిచే (వాతెఱలచే-అర్థా),

రత్నముల సాధకరించుచుఁ, [39]దనువులయందును నతనుని ననంతవిలాసమ్ముగా విహరింపఁజేయుచుఁ [40]గర్ణసంశ్లేషమ్ము గల్గినదై, శుభ కాము విజయానుకూలమ్ము లగు విలోచనమ్ములచే, సకల జన మానసమ్ములు భ్రాంతలుగావించుచు, దిల స్వస్తి యయ్యును [41]తిల సత్స్థితి యగు కుసుమమ్ముతో స్పర్ధించు నాసికల విభాసిల్లుచుఁ దృష్టికి [42]నవాపికల య్యును వాపికలతో సాటివచ్చు పొక్కిళ్ళం జక్క నొప్పుచు, వాసవ సేవా దృప్తులయ్యు [43]నవాసవ సేవాదృప్తలై, [44]అప్సర స్సంశ్లిష్టలయ్యు సమేధిత తృష్ణలై నవ రతోపభోగ కౌతుక దాయినులయ్యు [45]ననవర తోపభోగ కౌతుక

---

(39) తనువులు = సూక్ష్మములు (శరీరములు - అర్థాం) అతనుని - పెద్దవానిని(మన్మథుని-అర్థా). (40) కర్ణ = చెవుల యొక్క (రాధేయునియొక్క - అర్థాం) కామ = మన్మథుని యొక్క, విజయ = జయమునకు (శుభ కామ = శుభాభిలాషి యగు, విజయ అర్జునునకు - అర్థాం) (41) తిల = తిలవృక్ష మందు, సత్ = యోగ్యమగు, స్థితి = ఉనికిఁగలదియు, అతిలసత్ = మిక్కిలి ప్రకాశించుచున్న, స్థితిగలది - అర్థాం, (42) అవాపికలు = పొందించునవి-అర్థాం- (43)నవ = నూతనమైన, ఆసవ = మద్యముయొక్క, అర్థాం, (44) అప్ = ఉదకములతోఁగూడిన, సరః = సరస్సులు-అర్థాం, (45) అనవరత = ఎల్లప్పుడు, అర్థాం-

దాయినులై, మెఱుఁగారు దుర్వారప్రమదలగు, నాస్వర్గ ప్రమదలు-వేవేగ నా త్రికూటగిరి శిఖరమ్మునొంది, యచ్చట దెస లెల్లం బ్రసరించు, తేజోవిసర మ్మనవిరామమ్ముగా వెలుంగుచుండఁ దీవ్ర తర తపం జొనర్చుచున్న యమ్మహా శాంతు న వ్వేల్పుటింతులు, దవుదవ్వులం గాంచి, సుందర మంద గమనంబుల నొయ్యారంబుగా దరిఁజేరి, వాని మ్రోలఁ బెక్కు టక్కులఁ జక్కనగు, సింగారంపుఁ జేతలకుం గడంగిరి.

ఒక్క కుటిల కుంతల, జిలుగు కంచులి వెలువడి యొకింత గబ్బిగుబ్బల యుబ్బుప్రబ్బఁ, గక్షమూల ద్యుతిఁ, గనువిందొనర్చుచుఁ, గ్రొమ్ముడి చక్కదిద్దందొడంగె - ఒక్క మత్తేందిందిర సుందరాక్షి, పుంద్రేక్షు కోదండు దండిరూపు గన్న ప్రచండాజ్ఞవోలె నల్లసంపు బల్కులొల్క లీలాకమలమ్ముం గొని చెల్మికత్తె నొత్తె - ఒక్క సోయగపుదీని, నితంబపు వలువ యొత్తిలినట్లు గ్రక్కునఁ కల్లగాఁ దల్లడిల్లుచుఁ గేలు గవం బోఁకముడి డిగఁబట్టి, నాభికూపం బొకింత సూపుచుఁ జూపఱ యుల్లంబులు పల్లవింప. సిగ్గున బెగ్గిలి నట్లు, వట్టి ముడిఁవెట్ట సాగె.

దంభోళిధర కుంభి కుంభ సదృ యోర్త్తు - ఒక్కతె!
అఆటల సంకటింబకి ఱక్క చులి చక్కగా రెక్క బ క్షి ప నైతిని, అని కల్లవెక్కుచు, నయ్యది తొలఁగ నూర్చి కేల, బూని, దులిపి దులిపి, గందవొడి వాసనలు గుప్పుగుప్పున నుప్పతిల్ల ఘ్రాణప్రీణనమ్మగు ఘనస్తన యుగ సందర్శనమ్ముచే

లోక విలోకనమ్ము లాఁకగొనుచుఁ గ్రమ్మఱ నెమ్మది నక్కం
చుళీ నొక్కినొక్కి బాధింపం దొడఁగెను.

ఒక్క కులుకులాడి ప్రహర్షమ్మునఁ నొక్క చల్లని
రంభాస్తంభంబు నొక్క కేలం గీలించి, దానిపైని జూచు
కమ్ము నాటమోపి. సాగెసాగెకుం గేరుచు, నందమ్ముగు పొం
దమ్మి మూర్కొనుచు, బెళుకు వళుకు గులుకఁ దిలకింప సాగె.
మఱుదీమమ్ముగు నొక్క టక్కులాడి కొక్కొక్కమ్మునఁ జక్క
గా నొక్కి వక్కాణింపంబడిన పువ్వులిటి పోరు నంటు టీటు
తెల్ల మీఱు గిలిగింతలు, కౌగిలింతలు, ముద్దులవింతలు,
దొంతరలై, వగ్గెక్కి యుచ్చుపడ మెచ్చుగా నొక్క
భూర్జ పత్రమ్మునఁ గన్నులఁ గట్టినట్లు మువ్వపు జవ్వనంపు
టూలు మగల రూపు నేపు కోపు దిద్ది తీర్చి చూపసాగెను.

సౌర వారనారీ ... బేఁటువడిన యొక్క కీరవాణి,
వీనుకోలు కమ్మతేఁపు విందు పొందుపడ సధి చుచుఁ బుల
కలు మొలక లెత్త, మోదులు మొల్లంబగు పల్లవంబులంగూడి
యాడ వేల్పుటేని యానఁబూని వచ్చిన యామునికి నాము
గోముబ్రాము, నిటుగా, గోట, వీణె, మీటుచుఁ గెవ్వనం
గేరిపాటఁ బాడ- నూపురమ్ములు, ఝణ ఝణ క్వణనమ్ముల
నేపుసూప, ఘల్లుఘల్లురని, తళుకు బెళుకు లొలుకు మేలి
మొలనూలి యులివు లొలయ నుబ్బుగుబ్బల నుల్లసిల్లు సరులు
లేని మానికపు సరులు ద్రెళ్ళి, జలదల నురల మత్తుగొన్న

తెఱఁగంటి బిత్తరులు మొత్తమ్ముగాఁ బొత్తుగూడి యాడ సాగిరి.

ఇప్పగిది నా వేల్పుటాటబోటులు పొల్పుగా నొనర్చు పెక్కు భంగుల సింగారంపుఁ బనుల నొకింతయుఁ జలింపని డెందంబుతో నిష్ఠాగరిష్ఠుండై తపంబునం దవిలియున్న యమ్మహాశాంతునిఁ గాంచుచు, నమ్మించుఁబోఁడు లొకళ్ళొకళ్ళం గూర్చి కులుకులాలుకు బెళుకుపలుకుల కలికిదనమ్మున నాతని చిత్తమ్ము తుంటవింటి బంటు ములుకులకు గుఱియై యలుకుతో నులుకఁజేయ నెంచి, యిట్లు చాటూక్తుల పాటవంబు మెఱయ సాగిరి-

అందొక్క యెలనాఁగ, యొక్క భోగవ్యామోహ మోహనాంగితో, "నో మవ్వంపు జవ్వనంపుఁ గులుకులాఁడీ! నీ క్రొమ్ముడి కేలం గీలించి నీ యుబ్బుగబ్బి గుబ్బలు వట్టి గట్టిగాఁ గౌఁగిటం జేర్చి, యిటు నటు క్రేవలం ద్రిప్పు నీముద్దు మోము దద్దయు ముద్దులాడి, యమృత మాధుర్య ధుర్యంబగు నీ బింబాధరంబుఁ జుంబించి, యొయ్యనొయ్య నెయ్యంబునఁ దియ్యందనమ్ముఁ గ్రోలి క్రోలి హాళిఁదేలి, పెక్కుజన్మమ్ముల మిక్కుటమ్ముగా నొనర్చిన మేలు తపమ్ముల కలిమిబలిమి ధన్యుండగు పుణ్యుండు నీ నీవిరవి నూడ్చి శయ్యాకుం దార్చి యఖండ మోక్ష సామ్రాజ్యలక్ష్మిం గైఁబట్టి నిస్తులానందమ్మునం గూడిమాడును" అనియు.

మఱియు నొక్క పువ్వుఁబోఁడి, వేఱొక్క జవ్వనితో "బాపురే; నీ నయన మ్మనయమ్ము నాళీకంబుఁ గబళించు చున్నది. నీ నాస వంశభ్రంశమ్ముఁ జేయుచున్నది. నీ వాక్కు మోచారసమ్మునకు మత్తుహత్తుకొల్పి వ్యథ బెట్టుచున్నది. నీ యాస్యమ్ము నిండుచందురు దాస్యంబునకుం గొల్పి హాస్యాస్పదం బొనర్చుచున్నది. నీ యానమ్ము హంసాళిని హింసించు చున్నది. ఓ యన్నులమిన్నా! ఏ జవ్వనంపు నీటుకాఁడు నీ కూటమికిం బాటువడ కుండును?" అనియు.

మఱి యొక్క బింబాధరితో నింకొక్క రంభోరువు "చెల్లీ! ఇదియేమి వింత! [16]మధురసమ్ము ఫుల్లపల్లవమ్ము నాశ్రయించి యున్నది. [17]చంద్రబింబమ్ముమీఁదఁ దిమిరంబు, లంబమానంబగు చున్నది. దానిపైని సూర్యుఁడొకట, జంద్రుఁ డొకట విరాజిల్లుచున్నారు. [48]చంపకమ్ము పొంత మధుకరీ యుగ్మమ్ము గన్పట్టు చున్నయవి. ఓ యాకాశ నీకాశ ప్రకాశోదరీ! నీ యంగములయందల్ల నద్భుతరసమ్ము పొంగి నింగి ముట్టుచున్నయది". అనియు,

---

(46) విషయనిగరణమ్ముచే, మధురసమ్మనగా, అధర రసమని-వాస్తవార్థము - (47) చంద్రబింబము = ముఖము, తిమిరము = అలకములు, సూర్యుఁడు, చంద్రుఁడు=ఆభరణ విశేషములు- (48) చంపకమ్ము = ముక్కు, మధుకరీ = నేత్రములయొక్క-

మఱియొక్క కోకిలాలాప. యింకొక్క నాకలోక వేశ్యా కోక స్తనితో "ఎంతవింతయో ! ఓ, యింతుల మేలు బంతీ! చుట్టువారి పొత్తుగుండిన హారతారావళితో నెమ్మికాఁడు గూర్చిన [49] నెలవంక పోఁకమ్ముగా నెట్టయెదుటం గ్రాలుచుండ నీ నీ యురోజ కోక మిథునమ్ము నెమ్మి మీఱ గాంఢొండ గాటమ్ముగాఁ గౌఁగిలించి యొప్పుచుండెను" అనియు,

విలసచ్చలత్కుండల భాను మండలమ్ము తేజరిల్లుచుండఁగనే నీ నేత్రోత్పలమ్ములు విచ్చి హెచ్చి మెచ్చుగా సామోదమ్మున సాటిలేని తేటు గొందె. అందుచేత నీవు విస్మయమ్మున కాస్పదమ్మయి యుంటివంటిని అనియు.

మఱియు నొక్కతె, "ఓ సారసార, వారనారీ శిరోమణీ ! నీ కుటిల కుంతల దేశమ్మునం ద్రిమ్మరితిమ్మరి నీ కఠిన స్తన మహాశైలమ్ము లెక్కియెక్కి, మోహమ్ముతో ముహుర్ముహు ర్విహరణమ్మున నలసి యలసి, పొక్కిటి కేళా కూళిం దాన మాడియాడి, నేద దేరఁ గాంచీ దేశమ్ము గాంచి యువక జన చిత్తమ్మునికె హత్తుకొని బయలు వెడలదు." అనియు.

ఇట్లు మార సార నారాచమ్ముల వోని సౌర వారాంగన లోనర్చు పెక్కులగు శృంగార భంగులకుఁ జిక్కువడి భంగపాటు నొందక మిక్కుటపు తపోనిష్ఠఁ జెక్కుచెదరని

(49) నెలవంక = చంద్రఖండము, నఖక్షతము = వా స్తవా.

యెక్కువ డెందమ్ముతో న మ్మహాశాంతుండు గండు మిగిలి కన్ను విప్పకుండె. అదియట్టిద. చండ మారుతమ్మేని రత్న ప్రదీపమ్ము నార్ప నోపునే. ఇట్లమ్ముని మండలా ఖండలుఁడు పుండరీకాక్షు చరణ యుగళ శరణ వరణాదరమ్మునం దవిలి నిర్వికారగుర్వంతఃకరణుండై దండి పూన్కితోఁ దపమొనర్చుచుండ రంభ వృధారంభ యయ్యెను, మేనక గతి కానక మానక మ్లానకాంతి యయ్యెను. విశ్వాచి వంధ్యరోచి యయ్యెను. ఊర్వశి దుర్వార గర్వ శీలమ్ము పర్వెను. పూర్వచిత్తి నిశ్శక్తి యయ్యె. అన్యలగు సహజన్యాది కన్యాగ్రగణ్యలెల్ల దైన్యమ్ములో మునింగి పొనుంగువడి యుండిరి.

పిమ్మట న మ్మగువ ల య్యుగ్రరుచిహృత మితాశను నుజ్జగించి, హత మాన మదాశలై లజ్జతోఁ గ్రమ్మఱ భువి వీడి, దివి కేగిరి. అంత నా శచీకాంతుఁ డది యంతయు నెఱింగి, పంతమ్మున నెట్టులేని య మ్మహాశాంతుని తపమ్మున కంతరాయమ్ము గలిగింపం జింతసేసి మంతుగాఁ దనంత దానే బలవంతమ్మగు మాయ వంతుకెక్కుఁ గలంత వెట్ట నొక దంతి కాంతు రూపు నద్భుతమ్ముగా ధరియించి, పొంతల బంతులై యింతులు దంతికాంతలై కంతు మంతనంపుఁ జేతల సంతసమ్ము గొల్పుచుండఁ బొల్పుగాఁ గ్రీడ సల్పుచు, న మ్ముని దంతి చెంత కేఁగి వింతవింతగా, నెట్టయెదుట నెంతయుం బ్రొద్దు హద్దు మీఱి తద్దయుఁ గ్రుమ్మరం దొడంగెను.

ఇట్ల మ్మహేంద్రుం డ మ్మహాశాంతునికి దుర్నివారం బగు మారవికారమ్ము వాటిల్లంజేయ మోటుదనమ్మున గోటువడి మాయా పాటవమ్మున గరీంద్రుండై కరేణుకలం గూడి క్రీడించుచుండఁ గొంత కాలమ్మునకు దైవ వశమ్మునం జేసి య మ్మునిదంతి యెంతయును నిర్మలస్వాంతుండయ్యును గరేణుకలం గూడి విహరించు న మ్మాయావారణ ధోరణిం దవిలి చిత్తమ్ము మెత్తపడి కలంత నొంది, తాను నట్లు స్తంబేరమత్వం బవలంబించి కరేణుకలంగూడి విహరింప మిక్కుటమ్మగు మోహమ్ముతో నీహం జెందఁగాఁ దత్క్షణం బ స్తంబేరమేంద్రుం డయ్యెను.

అట్ల మ్మహాశాంతుండు దంతిసార్వభౌముండై, పువ్వువిల్తుని బారింబడి మానమ్ము వీడి, మహిమం గోల్పోయి వివేక మ్ముజ్జగించి తపమ్ముం బరిత్యజించి కరేణుకలంగూడి, యరణ్యమ్మునఁ జిర మ్మహరహమ్ము విహరించుచు నొక్క నాఁడు సాలగ్రామశిఖరి పరిసరమ్మున కరిగి, యచ్చటి చక్రి సరోవరమ్మున మజ్జనంబాడి జాతిస్మరత్వంబు నొందె; అట్లు శక్రి మాయాశక్తి ప్రభావంబునఁ గుంభి రూపమ్ము నొంది జాతస్మరుండైన మహాశాంతుండు చక్ర సరి దాప్లవ మహామహిమచేత జాతిస్మరుండై పూర్వజన్మ చరిత్రమ్ము పుండరీకాక్షు పూజా కరణాదికమ్ము గ్రమ్మఱ ననుస్మరించి య గ్గజరూపమ్ముతోన పుణ్యశాఖి రమ్య కుసుమ పుంజమ్ముల న మ్ముకుందుఁ బూజించుచు న ట్లచ్చటచ్చటఁ బుణ్యస్థలంబుల,

సహస్రపత్రాదులచేతఁ గమలాకళత్రు నాశతపత్ర నేత్రు నెంత యారాధించినను తనివి సనక కాలక్రమమ్మున గోదావరీ తీరమ్మున నున్న మృకండు మున్యాశ్రమమ్ము నొంది, యాతనిచేతఁ బూజితుండై, ముదితుఁడై యుండె.

అట్లుండఁగాఁ బెక్కేండ్లు కడచుచుండఁ గొండొకప్పుడ మ్మదావళేంద్రుండు, 'పుడమిలోఁ బుణ్యనగమ్ములెవ్వి? పవిత్ర నగరమ్ము లెయ్యవి?' అని యడుగఁగా, విష్ణుకథా కథన నిస్తంద్రుఁడగు నమ్ముని చంద్రుండ గ్గజేంద్రునకు మేదురమ్మైన యాదరమ్ముతో నిట్లు నుడివె. 'అయోధ్య బుధారాధ్య. మధుర సాదృశ్య విధుర; మాయ ధుతాపాయ. కాశి, నిర్ణికాశ ప్రకాశ; అవంతి గొనముల బవంతి. కాంచి సంచిత పుణ్య విభవో దంచిత. ద్వారవతి అగణ్య పుణ్య భాగ్య భారవతి; ఈ యేడు నగరులు నీక్షోణిలో మోక్షప్రదమ్ము లని సంఖ్యావ దాఖ్యాతమ్ములై విభాసిల్లుచుండెను. మఱియును మందరమ్ము, రైవతము, సింహము, మహేంద్రము, గంధమాదనము, హిమవంతము, హస్తిశైలము, నను నీయేడునగమ్ములునట్టివ. యని ప్రఖ్యాతమ్ములై యుండె. అశ్వమేధ మహాధ్వరంబొనర్చి తన్నారాధించిన విరించికి వెన్నుండు సాక్షాత్కరించిన తావులగుటంజేసి, నగరులలోఁ గాంచి మించు; నగములలో హస్తిగిరి ప్రశస్తికెక్కె.

ద్విర దోర్ద్వధరమ్మున స్ఫుర ద్దీప్తి గరిముఁడు వరదుండు శిఖరమ్మున విరాజిల్లుచున్నవాఁడు. అచ్చటి మహిమ

మ్మనిర్వచనీయమ్ము. ఆ స్వర్ణాంబరుండు కరుణార్ణవుండు. ఆ పదమ్మున, ముదమ్మున న మ్ముకుంద చరణారవిందమ్ము లర్చించుచు నాతని దివ్యరూప సందర్శన మహానందంబు నొందుచు నిచ్చలు నిచ్చలంబగు ప్రాన్కి నారాధించుచు, నుచ్చగతిం, బొంద నిచ్చయేని, చెచ్చెరం జనుము."

అని మెచ్చుగా హెచ్చి, యానతిచ్చె. అంత న మ్మునీంద్రు వచనమ్ము లాకర్ణించి, తూర్ణమ్ముగా న గ్గజేంద్రుండు "నగ్గలంబగు భక్తిప్రకర్షంబుతో న క్కరటిగిరి, మకుటీ తటిం బొంది, పరమానంద కందళిత హృదయార విందుండై కుముద కల్హార కువలయ రాజీవాది దివ్య కుసుమ మ్ములచేతఁ బుణ్యకోటి లభ్యుండైన య వ్వరదరాజ దేవ కుంజరు, సర్వార్తి భంజనుం బూజించుచుఁ బ్రతిదినమ్ముం జతుర్దశ సహస్ర సంఖ్యగల కమలమ్ముల న య్యతిపతి దివ్య భవ్య గతిప్రదుఁడైన, వరదదేవుం బూజింతు నట్లు పూజింప నేరనేని యుపవసింతుం గాని యేదియుం గుడవ" నని యతు లమ్మైన, ప్రతిన వట్టెను.

ఇ ట్లుగ్రమ్మైన వ్రతమ్మూని యా హస్తివల్లభ తల్ల జుండు ప్రతినమ్ముం జతుర్దశ సహస్రాంభోరుహమ్ముల న జ్జల రుహాక్షుం దప్పక, యర్చించు చుండఁగాఁ గొండొక కాలమ్ము నకు, బుడమిలో ననావృష్టి దోషమ్ము దైవవశమ్మునం జేసి వాటిల్లఁగా సరోవరమ్ములెల్ల నశరోదరమ్ములయ్యె. బావులు దీవులయ్యె; ఆపగ లపాపగలయ్యె. కూపమ్ములు మృద్రూప

మ్ములయ్యె; రస నీరసమై శుష్యత్పృథ్వీరుహమై యశోభావహ యయ్యె. అరుణుండు వహ్నిజ్వాలాకర తీక్ష్ణకరుండయ్యె; దేశమ్ము లెల్లఁ బ్రతాపితా శమ్ము లయ్యె; జగమ్ములెల్ల నుపతాపితమ్ములయ్యె; అత్తఱిఁ గొలఁకుల నిరుకి పుండరీకమ్ము లెల్ల నెండి రూపఱె.

అంత నా దంతీంద్రుండు, పంకజ నాభ కైంకర్యమ్మున కరవిందమ్ములు కఱవై, కుందుచు నందందుఁ బొందమ్ము లొందు నిచ్చ గ్రుమ్మరి క్రుమ్మరి, యెచ్చటను, గాంచక వెచ్చనూర్పుచుఁ బొల్పు దఱిగి తిరిగి తిరిగి, త్రికూట గిరి పరిసరమ్మున కరుగఁగా నగ్గిరిగహ్వరము నుండి పొందమ్మి పరిమళమ్ములం జమ్ము గంధవహమ్ము వీతెంచె. అంత నా దంతితల్లజుం డది గ్రహించి యా పొంత తమ్మి కొలని యునికి యూహించి ఆ గంధవహమ్ము వీతెంచుచున్న త్రోవంబట్టి యరిగి యరిగి, దండిగా మేఘమ్ములు వర్షించు, నమృతాసారమ్ము నిండి, గండు మిగిలిన మెండు పుండరీకమ్ములతోఁ గన్నులపండువై యున్న యా కాసారమ్ము గాంచి మించి, చిత్తమ్మున నత్తమిల్లిన యుత్తలపాటు వోవఁ గాంచనాంబరు నర్చనమ్మునకు సముంచితమ్ము లగుచు మరంద ధారలు గాఱుచున్న యరవిందమ్ములు కరమ్మునం, బరిగ్రహింప నురవడిం బర్వె.

అట్లు పర్వి, సరస్సులోనికి డిగుచుండఁగా దాని పొంతఁ బొంచి, నిరంతరమ్ము ననంతజంతు సంతానమ్ము గ్రసింప

వంతుపడిన క్రూరాహివోని యొక్క యుగ్రగ్రాహమ్ము నోటం బట్టు వడి, యద్దంతి యిట్టట్టు గదలసేరక గుట్టుచెడి బిట్టడలి డస్సి కొయ్యవాఱె. పిమ్మట నక్కరటి యొక్కింత దిట్టతనమ్ము నూని యెట్టకేని, యచ్చట్టుమొసలి నెట్టి, గట్టు వెట్ట నుంకింపఁ బట్టక, గట్టిపట్టు బట్టి, దురుపక్రమమ్మగు నవ్వక్రనక్రంబు క్రకచమ్ములు వోని కోఱలం గీలించి, స్థానబలమ్మున మేటియై నటి కీడ్చె. పదంపడి యా వనాట నీరాట జంతువులు రెండును నీ ద్దండిగోలను కలగుండు వడి నొండొండ బట్టి పెనఁగుచు ఘోరమ్ముగాఁ బోరన బోరాడు చుండ జలబలమ్మున నలవు మీఱె, స్వాహార లాభ లోభమ్మునం బెచ్చు పెఱిగినయుత్సాహమ్ముతో మచ్చరించు కుచ్చితంపు గ్రాహమ్ము నోటఁజిక్కి నిరపరాధుండగు నగ్గజనాథుండు మిక్కిలి డస్సి యనన్యశరణ్యుండై నారాయణ చరణమ్ములే శరణమ్మని బృహన్నాదంబుతో నిట్లు గుయివెట్టఁ దొడంగె.

'ఓ త్రిజగత్సంరక్షణ విశారదా; వరదా! నీ పాదమ్ముల శరణొందితిని. దీనాపన్నివహ నివారణ, దివ్యౌషధమ్ము ఖల జన నిర్మథన మహాయుధమ్మునగు, నీ చరణమ్ము కన్న నన్యంబు నాకెన్నఁడును శరణమ్ము లేదు. ఇట్లు దిక్కుమాలి చిక్కువడి యున్నను, బంగారు రంగారు, పొందమ్ములచే, నీ యడుగుం దమ్ములు పూజింప నాడెందమ్ము పొంగారు చుండెను. మహా వ్యసన గ్రసన ప్రభీతుండ నగు నేను

ప్రాతః పుండరీక కాండంబరా పనోదమ్ములు, శ్రితజన ఘన క్రీడంబులు, సమస్త పాప ప్రణోదమ్ములు, మహా యతి ప్రతతి వినోదమ్ములు, నగు నీ పాదమ్ములలో సర్వజగ దధీశా! గుర్వనుమోదంబునం బర్వి శరణొందితిని.

'ఓ నందక ధరా! త్రిజగ ద్రక్షణ శ్రద్ధ, బద్ధాసి వగు నీవు గాక విపదమ్ము నపనయింప నెవ్వరు ప్రాపెవ్వండు గలండు? పరికింపంగా. నానాటికి స్వకృత సుకృత దుష్కృతమ్ములచేఁ బ్రతిజంతువునకును సుఖదుఃఖమ్ములు జాగరూకమ్ములై యయి యున్నవి. అవుగాక! అనుపాధిక కరుణామృత ధారాధర నిరీక్షణ క్షపిత ప్రణత జన దురితుండవగు నీ యొద్దఁ జేరిన నిరపరాధు, ననాధు నన్నుం, ద్రోసిపుత్తువే' అని యిట్లు వేతండవిభుండు మిక్కిలి దీనమ్ముగా, ననన్యగతియై ప్రపత్తి నొందన గ్గజేంద్ర గళో ద్గదితార్తనాదంబు ప్రకటిత భయోద్రేకమ్ములో, నాకర్ణించి, సంభ్రమించిన యక్కరటిగిరి తటీధాముండు, నాపన్న కృపాళుండు నగు, నవ్వరదరాజ దేవ దేవుని వేగిరపాటు గిరమ్ములకుం జెప్ప నలవి మీఱి యుండె.

భక్తపాళీ ముక్తిప్రతోళీ సుదర్శనుండగు సుదర్శన ధరుండు తన పయనమ్ము యథేష్ట క్రీడా ముదిత వదనయై యొప్పుచున్న యబ్జసదనకుం జెప్పఁడయ్యె. ఎట్టయెదుట, గట్టిగా, జయజయ శబ్దంబులు వలుకుచు హెచ్చరించు, వంది బృందమ్ము బరాబరులవలోకింపఁడయ్యెను, 'దేవ దేవుదాసుండను,

నన్నుంబనుపవే' యని, కేలుమోడ్చుచున్న సేనాని నాదరింపఁ డయ్యెను. డిగ్గన లేచి, డగ్గఱి యున్న, య గ్గరుడు నధిష్ఠించి, దంతావళేంద్రమ్ము నుగ్ర గ్రాహమ్ము పట్టిన, కొలని తావు క్రేవకు, నతి వేగంపు రేవతోఁ బయనమ్మగోవు న వ్వరదు దవ్వుదవ్వుల నిర్వర్ణించి నివ్వెఱవడి కిన్నరాదులు మన్ననలతోఁ జెన్నుమీఱి యద్దయార్ణవు నిర్నిద్ర భక్తిం గర్ణాసేచనకంబుగా నిట్లు వర్ణింప దొరకొనిరి.

'ఓ సురవరపరవరదా! కేవలమ్ము నక్ర [50]ప్రక్రమ దూషితమ్మగు నాగరాజమ్మే [51]ఆక్రోశ యుతమ్ము గాదు- ఏత ద్వ్యసన మ్మపనయింపఁ బ్రభావించు దీనబంధువగు నీ వరదదేవనాథు బహుయోజనాయతమ్మగు [52]వక్రప్రక్రమ దూషితమార్గమ్మును, [53]నాక్రోశ యుతమ్మ యగుచుండెను- మఱియుఁ గరివిపత్తు నపనోదింపఁ గుతుక సత్వరుండు జిత్వరుండు నగు, శ్రీహరి, కంధర బంధురమ్మగు నభమ్మున, నవేగమ్మగు సపక్షబాణమ్మువోలె, బాణమ్ముగాఁ, బోవు చున్న [54]ఛాందస శకుంతమ్ము మెచ్చఁదయ్యె. ఇంద్రాది

(50) ప్రక్రమ=ఆక్రమణము, (51) ఆక్రోశ=కుయి, మొఱ్ఱపెట్టుట, (52) వక్ర=కుటిలమైన, వంకరలుగల, ప్రక్రమ = రీతిచేత, (లేక, పాదన్యాసములచేత) 53-ఆ = అట్టి, క్రోశ = క్రోసుపరిమితి (రెండుమైళ్ళకొలత) తో-అనియు, ఆ క్రోశ=ఆక్రోశముతో-అనియు - అభేదము (54) ఛాందసశకుంతమ్ము=గరుత్మంతుఁడు-

నిలింప బృందమ్మునర్చు నవనవ నవనమ్ములు వినఁడయ్యే. ఈతండు [55]పురాణ పురుషుఁడని యెల్లవారు నెఱింగిన విషయమే. ఈ వాహమ్ము నిక్కమ్ముగా [56]వయోఽధికమ్మె యయి యున్నది- అట్లయ్యును దంతిరాజరక్షణమ్మునం బంత మూనిన యీ ప్రశాంత స్వాంతనిగమన వేగంబు జూడ నెల్లరకు వింత యెంతయుం గల్గుచున్నది.'

అని ప్రస్తుతులు నిస్తులమ్ములై యొప్పుచుండఁగాఁ, బిమ్మట నా త్రివిక్రమునిచే నక్రప్రతిమమ్మగు చక్రమ్మును, నయ్యుగ్ర గ్రాహమ్ముచే న గ్గజవర్యమ్మును, బ్రసభంబుగా నసురులును. న క్కుంజరేంద్రమ్ముచే దుర్భర వ్యసనమ్మును, దాని కనుఁగవచే నానందబాష్పమ్ములు, నొక్కుమ్మడిగా విడువంబడియె-

అనంతర మ్మ ద్దంతిరాజు నిరంతర కృపాచ్ఛాదితమ్మైన కమల సంతానమ్ము రమాకాంతుండగు న య్యనంతుని చరణ యుగళమ్మునకు గురిసెను; మహేంద్రాది దేవబృందం బ ద్దంతిపతి శిరోఽంతరమ్మున మారంద నిష్యంద తుందిలేం దిందిర మందార పుష్పవృష్టిఁ బ్రహృష్టి గురిసెను: వేయేల! కుంజ రార్తనాద మ్మాదరమ్మున విని, మేదుర గమనమ్మున నేఁగి ప్రచండ క్రమమ్మగు చక్రమ్ముం బంచి యుత్తమేభమ్ము

(55) ముసలివాఁడు, అనాదియగుపరమాత్మ-అని-అర్థే

(56) వయస్సుచేత, పెద్దది, ముసలిది - పక్షులలో గొప్పది- అని-అర్థము,

గీడ్పఱచుచున్న దర్పక్రమ్ము జక్కాడి, యయ్యభో త్తము
గృతార్థజన్ముని జేసి, పరమ పదమ్ము నొసంగి వెస బిసరు
హోత్థుం డసమాన విభవంబగు నిభాద్రి శిఖ రాక్షుద్ర భద్ర
నిర్ణిద్ర ప్రాసాద మధిష్ఠించె.

ఇది చతుర్థవిలాసము.

# పంచమవిలాసము

“కొంతొక కాలమ్మునకుఁ ద్రేత యతిక్రమించెను. ద్వాపర మ్మేతెంచెను. అయ్యెడఁ గరిగిరి పరివృఢమ్మున గురుండు హరిం బూజించె” నని భవ తాప నీరదుఁడగు నారదుఁడు వచియింపఁగా ‘నా బృహస్పతికిఁ గరిగిరి మందిర మధుసూదనా రాధన మహాభాగ్యం బెట్లు ఘటిల్లె’ నని భృగుం డాదరాయత్త చిత్తంబుతో నడుగ, న య్యుదంత మెల్ల నుల్లస త్ఫణితి, న ల్లసన్మతి నిఖిల వృత్తాంత ప్రతిపాదన విశారదుండు, నారదుండు మహానందమ్ముతో నిట్లు వక్కాణించెను.

‘త్రేత వీతమై ద్వాపర మ్మావిర్భవింప జిష్ణు పురమ్మున సురేంద్రాసురేంద్రులకు నొకానొక కారణమ్మునం జేసి ఘోరసంగ్రామమ్మయ్యె. అయ్యాయోధనమ్మున నిషు ప్రతతి విధుతమ్మయ్యె. కృపాణీ శతమ్ము ప్రకుతమ్మయ్యె. గదా నివహమ్ము వృథావహమ్మై వ్యథాకర మ్మయ్యె. కుంతాయుతమ్ము క్షయ యుతమ్మయ్యె. అంత నొక్కయెడ భుజాభుజియు, నొక్కదిక్కునఁ గచాకచియు. నొక్కప్రక్క నఖానఖియు, నొక్కచక్కిం దలాతలియునై, యా సురాసుర వీరులకు విచిత్ర విక్రమమ్మగు ద్వంద్వ యుద్ధ మ్ముద్భూతమ్మై యద్భుతావహమ్మయ్యె. అంత గాలవశమ్మున గృతాంతుండు నితాంత క్లాంతుండయ్యె. ప్రచేతసుండు ధృతి యుతుండయ్యు భృశ ప్రకంపిత మతియయ్యె. మార్తాండుండు ప్రసభా ర్త

మూర్తి యయ్యె. కృష్ణవర్త్మ కృశాత్మ యయ్యె. మారుతుండు భీరుతుండయ్యె. జంభహంతపరిత్యక్తాహంతుఁడయ్యె; దృప్తదానవోద్దీప్తి యరి విజయ జయాగర్జా విస్ఫూర్జితంబై దుర్జయంబై మితివర్జితంబై యూర్జితంబయ్యె.

ఇట్లు దేవప్రవరు లసుర ప్రాప్త పరిభవోద్విగ్నులై రాజీవ భవుని దరి కేఁగి సవినయమ్ముగా 'నో మహాత్మా! సుర జ్యేష్ఠుండవైన నీవు మా కండవై యుండఁగా, మాకిట్టి యరి భవ పరిభ వానుభవ నిమిత్త మేమి?' అని యడుగఁగా, నా వాణీవిభుండు వారల కిట్లు వక్కాణించె. 'తాపసేంద్రుల శాపమ్ముచేత నగ్గురుండు దుర్గతి స్వర్గ నిర్గతుండయ్యె. ఆతని ప్రాపు రూపఱుటం జేసి వేల్పు లల్పులై పొల్పుదఱిగి పొనుంగువడి యుండిరి. నీతి వేత్త లిట్లు వాక్రుత్తురు. 'అరాజకమ్మగు పురమ్ము, నవిద్యుండగు ద్విజుండు, నదైవతంబగు గృహంబు, నపండిత మండితమ్మగు నోలగమ్ము చ్యుత ధర్మమ్మగు శ్రుతమ్ము, నవిష్ణు సదనంబగు వదనమ్ము నపురోహితమ్మగు సర్వరాజ్యమ్ము, విపన్నమ్ము లగును కావు, నఁ బుడమిని వేదండ గిరి శిఖరమ్మున విజయముచేసి యున్న వరదదేవు నారాధింపఁ దూర్ణమ్ముగాఁ జిత్రాపౌర్ణమాసి నాఁడేఁగ నున్న నాతోడంగూడి మీరెల్లరు సత్యవ్రత క్షేత్రమ్మునకు రండు. తత్రత్యుఁడగు నద్దైత్యారిపుఁ బ్రణిపత్తి స్తుత్యాదులఁ బ్రసన్నుం జేసి తాపస శాప శరణాగత ప్రహాణ

జ దోషమ్ములనుండి వాచస్పతి విడిపించి మరల దేవ పౌరో
హిత్య కృత్యమ్మునం బ్రవర్తిల్లఁ జేయవలయును' అని తెల్పఁ
గాఁ న య్యరవిందభవుని భవ్యవాణి నాకర్ణించి సుధాశను
లాశువుగా నాతనితోడం గా చీపురమ్మున కేఁగి యా శౌరికిం
బ్రణిపత్తి యొనర్చి గురుశాప మోక్షమ్ము యాచింప, విబుధ
సార్ధ ప్రార్థనా సార్థీకరణ సాదరణా క్రీకృతాం తఃకరణ
వరదరాజ కరిగిరి శిఖర వరాభరణ కరుణా కటాక్షవీక్షణ
సుధాధారా నిరంతర ప్రసరణ సంక్షాళి తాశేష దోష నిష
ద్వరుండగు దివిష ద్వరాచార్యుం డుజ్ఝిత మానుషకళేబ
రుండై, సముపాత్త దివ్యమూర్తియై, యార్తిం దొలంగి
స్వాస్తియై, శస్త ప్రస్తర ప్రస్త ప్రశస్త ప్రత్న రత్న విస్తృత
ద్యుతి స్తోమానుషక్త హస్తిగిరి మస్త నిత్య వాస్తవ్య విన్య
స్తాంఘ్రి రజోధ్వస్త భక్త మనః ప్రసక్తా ధతిమస స్వస్తి
భుక్తి ముక్తి కృచ్చక్రహస్త సాన్నిధ్యంబు నొంది యిట్లు
విన్నపంబొనర్చెను.

'శాపమ్మును బాపెను. బాపమ్ముల నెల్ల రూపుమాపి
ను. తాపమ్ము దవ్వుదవ్వులం జోపెను. చాపలమ్ము నాపి
వైచెను. మోహమ్ము మేచురమ్ముగా దాపెను. మిక్కిలి
యేపు సూపెను. ఓ ముకుందా! నీ సందర్శనం బెట్టి మేలు
గూర్పెను? ఎట్టి మనోఽభీష్టము దీర్పెను? మఱియు నీ వద
నారవిందమ్ము డెందమ్మున నమందా నందమ్ముఁ జిలుకుచున్న
ది. కన్నుదోయి వికాసమ్ము గొల్పుచున్నది. మేనం బులకలు

సాంద్రమ్ముగా నిల్పుచున్నది. పొల్పుం దెల్పుచున్నది. గెల్పుం జల్పుచున్నది. వెలపుం దుల్పుచున్నది. సొలవుం బలపుచున్నది. తెల్వుం జెన్పుచున్నది. పలుకుల మెలపు నునుపుచున్నది. ననుపుచున్నది. తనుపుచున్నది. పెనుపుచున్నది. మనుపుచున్నది. నీ యాచార్యమ్ము నివ్వెఱ మున్చుచున్నది' 'ఓ దయా మహోదధీ! మహా మహిమావధీ! నాయభ్యర్థన మాలకించి కరుణించి పాలింపుము. అంభోరుహ సంభవుని పూజయుం గుంభి కుంభారి పూజయును గైకొని నట్లు నా పూజయుం జేకొని నిత్యమ్ము నను మనుపుము' అని ప్రార్థింపఁగా నా బృహస్పతి కంతయుం బ్రసన్నుండై వెన్నుం డిట్లు మన్నించి పలికెను.

'ఓ వాచస్పతీ! [1]ద్వాపరమ్ము వీడి ద్వాపరమ్మున నా కలియుగమ్ముదాఁక సుర గురు వరుండవగు నీవు కరిగిరి శిఖరమ్మునం దిరమ్ముగా నన్నుం బూజింపుము' అని పిమ్మట నవ్వరద దేవదేవుని వదనారవిందమ్మునుండి నిర్గళితంబైన యా వచోమరందమ్ముఁ గ్రోలి తనిసి పరమేష్ఠి ప్రభృతులు సంతుష్టులై ప్రహృష్టులై దేవదేవునకు వంగిలి మ్రొక్కి యానతి యానతి నూని తమతమ నెలవుపట్టులకుం జనిరి. ఇట్లు హారికటాక్ష వీక్షమ్మున [2]నణువయ్యు నజ్జీవుండు గురుత్వ

(1) ద్వాపరమ్ము=సందేహము, (2) అణువు=ముని శాపముచేఁ గృశుండు, (అతిసూక్ష్ముఁడు) జీవుండు = బృహస్పతి (జీవాత్మ) గురుత్వమ్ము=దేవపూజ్యత్వము (స్థూలత్వము)

మ్మొంచెను. ఇదిచిత్రము. అ గ్గిరుండా కలికాలో పాగమ పర్యంతమ్ము గుసుమ ప్రచయమ్ముల న య్యచ్యుతుని పాదార విందమ్ము లర్చించెను. ఇది యుక్తమ్ము. పిమ్మట న మ్మహాస్వి యగు బృహస్పతి ప్రకృతి సిద్ధమ్మైన శ్రద్ధతో న ట్లచ్చట నిచ్చలు విచ్చలవిడి సొచ్చి యచ్యుతు నర్చించుచుండఁగా మేదిని మోదిని యయ్యెను. త్రివిష్టప నివిష్ట పతగధ్వజ ధ్యాన నిష్ఠిత స్వాంతుండై శచీకాంతుండు తిరస్కృత శత్రు ప్రతతియై తేజరిల్లెను.

అంత నిబిడజాడ్య మరీచి బిడౌజో దృఢ పరాక్రమా క్రాంతి నితాంత ప్రశాంతులై దైత్యవరు లెల్లనడఁగి మడఁగి ముణిఁగి యుండిరి. ఖరాసుర వరేణ్యులు పన్నగా జన్నంబులు నున్నతం బన్నుచుండిరి. జనులెల్లరు నమిత ధనాన్వితత్వ మ్మునం బ్రబలులై విహిత సత్ప్రతతి కృతి ప్రీతి మహితులై విద్యోతిల్లిరి. నవమ్ముగా నాకలోక మ్మదానవాలోకమ్మయి ప్రదీప్తి గాంచె. ప్రముదిత నయావతి దైవతమ్ములతోఁ బా కారి, ప్రాకారియై వీఁక నుండెను. అట్టియెడ ధరణీరమణ గ్రామణియై యయోధ్య నేలుచున్న దైత్యారికుల జయధ్వ జండగు కుశధ్వజుండను జేఁడాత్మజవిషయ కామనం దవిలి

(3) ఆ=అంతటను, కలికా=మొగ్గలయొక్కయున్ను, లోప = అభావముయొక్క (అదర్శనముయొక్క) ఆ=ప్రసిద్ధ మైన, కలికాల = కలియుగముయొక్క, ఉపాగమ=సమీపిం

యెన్నియేని సంతుజన్నమ్ము మున్నగు పున్నెంపు చెన్నులం బన్నించుచున్నను బట్టి పుట్టక వెట్టవడి సంప్రాప్త చింతా సంతానుండై యెట్టకేలకు సత్యవ్రత క్షేత్రమ్ము నొంది, తత్రత్య దైత్యారిపు భక్తి ప్రపత్తి శక్తి నపత్యమ్ము వడయుమని సత్యవత్యాత్మజునిచేఁ బ్రబోధితుండై, తత్క్షణమ్ము తత్క్షేత్రమ్మునొంది హస్తిగిరి శిఖరమ్మునం దేజరిల్లు చున్న కంసహింసనుం గని సాష్టాంగ దండ ప్రణామమ్మునరించి మెచ్చుపుట్ట నర్చించుచుండె.

అంత నా దంతి ధరాధర రమాకాంతుండు సంతుష్టుండై సంతు గల్గం బ్రసాదించె. అట్లు కుశధ్వజ మహీపురందరునకుఁ బాలసంద్రమ్మునకుఁ జంద్రుండుం బోలె విశ్వజిత్తను నందనుండు పొడమెను. పిమ్మట నా 'విశ్వజిత్తు కృత దేవరాజ ప్రతుష్టియై యుచ్చయశో మలతా శోభితత్వముతో

---

చుట, వచ్చుట-అని, అర్థ- (4) విశ్వజిత్తు = విశ్వజిత్తను, రాజు (విశ్వజిద్యాగము- అర్థాం) దేవరాజు = వరదదేవుని యొక్క (ఇంద్రునియొక్క) ఉచ్చ=గొప్ప, యశః = కీర్తి యొక్క, అమలతా=స్వచ్ఛత్వముచేత (ఉచ్చయ=అభివృద్ధి తోఁగూడిన, సోమలతా=సోమలతచేత-శసలక భేదము-అర్థాం) శుభాంగ=మంచి, కరచరణాదులతో ప్రశస్తయజ్ఞాంగమ్ములతో-అర్థాం) హరికథా = విష్ణుకథలయొక్క (ఇంద్రగాథలయొక్క-అర్థాం) సఫలశ్రవణ=కృతార్థశ్రోత్రములుగలవాఁడు

శుభాంగమ్ములం దనరి హరికథాకలనమ్మున సఫలశ్రవణత్వమ్ము గలిగి యద్భుత శీలత్వమ్మున నొప్పెను. మఱియును న య్యరణ్యాని నిజామిత దురితాళి ఖండించి యుదంచిత సమంచిత సకల సంపద్విరాజితమగు కాంచీనగరి నిర్మించి, యనూన ఘనారామ ప్రద్యోతమానమ్ములు, సకల సస్య బహుళఫల సంపత్తి ప్రద్యుతి యుతమ్ములు, నయుతమ్ములు నగు భవ్యగ్రామమ్ములు హస్తిగిరి యుక్తునకు మధుజిత్తున కా విశ్వజిత్తు స్వాత్మమ్ములతో వినతితో సమర్పించెను.

తొల్లి హరి గజశుమాధరమ్మున హయమేధారాధితుండయ్యె ఇత్తఱి వలభిద్గురు పూజనాశ్రయమ్మున [5]విశ్వజిత్యాజితుండు నయ్యె. అది యుక్తమ్ము. పిమ్మట నా విశ్వజిన్మహీపతి పుత్రపౌత్రాదులు సత్యసంధులు ముచుకుంద సంతాపన సహస్రాశ్వ మరీచి ధనుర్వజ్ర, సత్యజిత్సుజన ప్రభృతులగు ధరాపసాలెల్ల న వ్వరద దేవ రాజ చరణ రాజీవ న్యస్తభారులై నిష్పేషిత నిశ్శేషిత దుష్కిల్బిషులై, నిష్పన్న నవనవోన్మిష త్సకల సంప త్ప్రశస్తులై, న్యక్కృత పురందర మహావిభవులై, మహాశక్తియుక్తులై హరిభక్తి సక్తులై, స్వదేశమ్ము నిస్తులమ్ముగా ద్వాపరాంతమ్ము వరకుం బరిపా

---

(సఫలశ్రోత్రములు గలది-అర్థాం) (౫) విశ్వజిత్ = విశ్వజిత్తను రాజుచేత (విశ్వజిన్నామక మహాయజ్ఞము చేత)

లించిరి. పిమ్మటఁ దమోమూలమ్మగు [6]తిష్య మ్మవతరిల్లఁగా, సురజ్యేష్ఠ మఖ సముద్భవుండగు శ్రీహరి కారుణ్యార్ద్రి, చిత్తుండై త్రిదశ భరణీయాంఘ్రికమలుండగుచుఁ బ్రణత బుధ నిష్పాదిత భారుఁడగుచు విచిత్రార్థమ్మగు వాక్యమ్ము శ్రవణసుఖమ్ముగా స్వహస్తాంచ చ్చక్రుం డా త్రివిక్రముఁ డా బృహస్పతి కాన తిచ్చెను.

‘ఓ సురవరగురూ! పుడమిలో నీ పూజనాతిశయమ్మునంజేసి నా డెందమ్ము మహానంద తుందిలంబయ్యెను. ఇఁక, గ్రచ్చఱ హెచ్చు మెచ్చుతోఁ జొచ్చి, నాక మ్మవేద నాకమ్ము, నిర్జర స్వాంతమ్ము లవ్యసనాక్రాంతమ్ములు నక్లాంతమ్ములు. సుపక్రాంత విక్రాంత ప్రశాంతమ్ములునుగా నౌన ర్పుము. [7]శుభమతి కలి కాలస్య ప్రదమ్మగు కలికా లోపక్రమ మ్మయ్యెను. ఇఁక నీ నాగ స్థిరాధరమ్మున నాగ పురందరుండు న న్నర్చించుఁ గాక’ అని యానతిసేయఁగా రవితేజస్కుండగు నా పవి ధరగురుం డట్టి కుందాంచిత స్వభావ

---

(6) తిష్యమ్ము = కలియుగము- (ఈవాక్యమున, ముద్రాలంకారరీతిచేఁ గొన్ని నక్షత్రనామములు కూర్పఁబడినవి) (7) శుభమతియును, కోరకమునకు మాంద్యమును గలిగించునట్టి.

రదుండగు నా వరదుని నిగదిత మ్మాకర్ణించి వినత శ్రేయః ప్రణేత యగు నా త్రిలోకీ నేతకుం బ్రణతుండై, య య్యాయత నయుండు, గురుండు స్వాయతనమ్ము నొందె. అనంతర మా చిరంతన పురుషు దంతావళ మహీధరమ్మున నిరంతర మ్మనంతర మ్మనంతుం డనన్యాక్రాంత స్వాంతుండై యత్యంత భక్తిసక్తితో ననేకానోకహ ప్రసూనమ్ములచే శ్రద్ధా వినయోపపన్నుండై ప్రపన్నుండై చిర మ్మారాధించె. శ్రిత సంతానమ్మగు నా ద్విరదాద్రి పతి ననంతు డర్చించు చుండ నెల్లదేశమ్ము కలితోపచయ లలితమ్మయ్యెను. ధర్మమ్ము కలిపాప చయ గిలితమ్ము గాదయ్యెను. మఱియుం గాంచీనగరిం గాంచనాంబరు నా శేష కాకోదరాధీశ్వరుం డర్చించుచుండ గలియుగమ్మునను నిరుపమ యోగక్షేమ విశేష ప్రదీప్తి యశేష ప్రజకుం గల్గెను. సకాలమ్మున నికామ వృష్టి యయ్యెను. సస్యమ్ముల కతి వికాసకృత్ప్రకామ తుష్టి యయ్యెను. భూసుర ప్రతతికి వితత ప్రక్రాంత వితాన కృత ప్రహృష్టియయ్యెను. పుడమితేనికిఁ గల్యాణపథ నయానుశాస్తి కారుణ్య పూర్తి కీర్తి స్ఫూర్తి యయ్యెను.

ఎవ్వార లివ్వారణ ధరాధర వరాభరణు పుణ్యకథ నాకర్ణింతురో, పఠింతురో, యిమ్మదావళ గిరివర మహిమమ్ము దృఢతరా శంసం బ్రశంసింతురో, యట్టి యదోషాత్ముల

చిత్తంబున నత్తఱిం [8]బుత్తడి చేలదాల్పు హత్తి యులరును. గీమున వాని యాలు కేలిం దేలి యాడుచుండును. మోమున వాని పొక్కిటి దమ్మి బిడ్డ యిల్లాలు, నుల్లాసమ్ముతో నోల గించును. దెసల వాని గీముగోముమించు లెంచు మేల్మి యస మ్మోసక మొసఁగును' అని యిట్లు సమధిక మతి సంప త్ప్రాంద మ్మగు వారణాద్రి మహిమమ్ము హార్దమ్మున నారద దుండు వర్ణింపఁగా, నాకర్ణించి, భృగువు సముపగత ప్రహర్షుండై 'యెవ్వండు సాధుసంగమ్మున నుత్తుంగ శ్రోత్ర సౌఖ్యంబు నొందకుండును? మఱియు నట్టి సాధుసంగమ్ము నొందిన వానికి సర్వాభీష్టసిద్ధి గలిగి కృతార్థజన్మత్వము ఘటి ల్లును. అందువలననే 'సాధుసంగమ్ము సర్వార్థసాధకమ్ము' అను నభియుక్తోక్తి వెలయుచున్నది'' అని తలంచి మఱియుం బ్రణమిల్లి ప్రస్తుతించి, నారదు నడుగఁగా నా పరమేష్ఠితన యుండు ప్రతుష్టుండై, విస్పష్టమ్ముగా, న ష్టాంగ యోగ మ్ములు నుపదేశింపఁగా సావధాన హృదయమ్మున గ్రహి యించి విశిష్టాచ్ఛతరాశయుండై భృగుమహర్షి ప్రమోద మ్మున నుల్లసిల్లు చుండెను.

ఇట్లు క్షుద్ర తిముఁడనగు నావలన నాంధ్రమ్మున సము త్థితమై దోష గ్రస్తమ్మయ్యు నీ గ్రంథమ్ము శౌరి పదాంబు జార్పణమ్మునం జేసి ప్రశంసియుఁ బ్రరుచియు నయి పండిత

(8) పుత్తడిచేలదాల్పు—కనకాంబరధరుఁడు.

ప్రవర పరిగ్రహమ్మున కర్హత్వమ్ము నొందకుందునే! నిసర్గ మలినమ్ములైన భ్రమరముల సంభిన్నమ్మై జంబాలసంభూత మ్మయ్యు హరిపాద చుంబియగు నంభోజమ్ము దంభోళి ధరు నౌదల నలంకరింపదే. వరదరాజ దేవదేవు వదనోల్లాసమ్ముఁ గూర్ప వాంచగలిగెనేని, వివిధపద సందర్భ పదవి మెఱుంగు లెఱుంగఁ గోర్కి పొడమునేని, సహృదయ సభారంజన ధుర నుద్వహింప నీహ యావిర్భవిల్లునేని, పటుచటు గిర మ్మీ కవి బంధమ్ము గ్రాహ్యమ్ము. వరదుండు నాయెడ దయాళుండై శరచ్ఛతమ్ము స్వగుణజాలమ్ముం జాటు గ్రంధమ్ములే నాచేఁ బన్నంజేయుంగాత! స్వపదాంబుజైక దాస్యంబే నాకుం బ్రసాదించుఁగాత! మహాత్ములకు నాయెడ ననుగ్రహమ్ము వర్ధిల్లం జేయుఁగాత. సమస్తప్రశస్తసమ్మంగళంబు లెల్లరకుం బ్రవర్తిల్లం జేయుఁగాత.

శ్రీ శ్రీ శ్రీ

ఇది-పంచమోల్లాసము సర్వమ్ము సమాప్తమ్ము.

భాస్ప్రెస్ : రాజమండ్రి.

# తప్పొప్పుల పట్టిక.

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 19 | 1 | విద్వ | విద్వ |
| 31 | 2 | ము | ము |
| 31 | 10 | తేని | తేనిభక్తి |
| 34 | 6 | కరింప | కరింప |
| 45 | 12 | కర్వ | గోరలేక |
| 56 | 1 | ండితో | ండితో |
| 61 | 9 | సువారు<br>మోఢ | సుచారు<br>మొంఢ |
| 68 | 1 | స్రుతి | ప్రస్తుతి |
| 80 | 7 | [illegible] | నేటు |
| 87 | 4 | విడి | విడి |
| 88 | 14 | [illegible] | వాని |
| 93 | 2 | [illegible] | విడోగ |
| 101 | 7 | క్షె కంరర్య | క్షె ంకర్య |
| 107 | 8 | డీడే | డిడు |
| 108 | 22 | యునిచం దుసి | ముసి |
| 135 | 18 | ప్రతినమ్ము | ప్రతిదినమ్ము |
| 137 | 7 | నీళ | నీళ |
| 137 | 8 | [illegible] | |
| 140 | 16 | మరందు | మరంత |
| 143 | 14 | కావు, | కావు |
| 149 | 6 | తికాన | తికిట్లాన |

# అప్పకవీయ వివరణము

(ప్రథమాశ్వాసము)

దీనిని యతిప్రాస భాష్య మనవచ్చును.

కర్త : ద్వివేది రామశాస్త్రిగారు.

**వెల 5-0-0**

లభించు చోటు :

**రాజయోగ సాధనాశ్రమము**

ఆలమూరు